Vol. XII
No. 3

28th November, 1970.
(Saturday)
7th Agrahayan 1892 S. E.

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | ... 123 |
| Written Answers to Questions. | ... 159 |
| Adjournment Motion : | |
| *re* : Alleged beating of certain persons who were arrested in connection with the demonstration by the Students Federation (Disallowed.) | ... 168 |
| Business of the House. | ... 177 |
| Papers laid on the Table : | |
| Twelth Annual Report of the A.P. State Ware Housing Corporation for 1969-70. | ... 179 |
| Government Bills : | |
| The A.P. Intermediate Education Bill, 1970. (Introduced.) | ... 179 |
| The Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967. (Passed.) | ... 180 |
| The Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1970. (Passed.) | ... 200 |

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hydrabad at M/s The Nellore Printers' Association, Nellore.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Third day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PREDESH LEGISLATIVE ASSEMBLY.

Saturday, the 28th November, 1970.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### SINGARENI COLLIERIES

41—

*270 (1561) Q.—Sri R. Mahananda (Darsi) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government appointed a Committee to go into the affairs of the Singareni Collieries; and

(b) if so, the names of the members and the terms of reference?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—

(a) Yes Sir.

(b) The names of the Members and terms of reference of the Committee are given below:

| | | |
|---|---|---|
| (1) | Sri M. P. Pai, I.C.S. (Retd.) | Chairman. |
| (2) | Sri N. K. Guruswamy, I.A.S. (Retd.) | Member. |
| (3) | Sri S. Rami Reddy, Labour Leader Kothagudem | Member. |
| (4) | Sri R. Ganapathy, Director (Finance Indian), Petro-Chemicals Corporation, Baroda | Member. |
| (5) | Sri A. N. Banerjee, Area General Manager, Karanpura Region, National Coal Development Corporation Ranchi. | Member. |
| (6) | Dr. Raj Bahadur Gour, President Singareni Collieries Workers Union. | Member. |

TERMS OF REFERENCE

(a) To undertake a comprehensive study of the set up and working of the Singareni Colleries Company Ltd. and make recommendations thereon.

(b) To identify and assess the impact of internal and external factors which have contributed to the continuing adverse results of the Singareni Collieries Company Ltd. and to recommend corrective measures for the same.

HIGH POWER COMMITTEE FOR SINGARENI COLLIERIES

42—

*957 (2836-H) Q.—Sri A. Madhava Rao (Nellore) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government have appointed a High Power Committee headed by Sri M. P. Pai, former Chief Secretary to review and to undertake a comprehensive study of the working of the Singareni Collieries Company ;

(b) if so, whether the Committee has submitted its report ; and

(c) whether a summary of the report will be placed on the Table of the House?

Sri K. Brahmananda Reddy :—

(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :— ఈ కంపెనీ ధాదాపు 1965, 1966 నుంచి నష్టంలో నడుస్తున్నది. అక్కడనుంచి తీసే బొగ్గును రైల్వేలు ఉపయోగించక పోవడంవల్ల నష్టం వస్తున్నట్లు కనిపిస్తున్నది. ఆ విషయమై ప్రభుత్వం చర్య తీసుకున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— రైల్వేవారు ఉపయోగిస్తున్నారు. కొంత మద్రాసు వారు కూడా ఉపయోగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచించడానికే ఈ కమిటీని వేయవలసిన అవసరం ఏర్పడింది.

Sri C. V. K. Rao (Kakinada) :— In the terms of reference it is said that one of the terms is to identify and assess the impact of internal and external factors. Will the Chief Minister explain how such a reference has emanated?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎక్స్టర్నల్ అంటే ఫారన్ రిలేషన్స్ అనికాదు. ఇన్సైడ్‌గా working of the company and other external factors చూడాలని.

Sri C. V. K. Rao :— What are they?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇన్సైడ్ ది కంపెని అన్నప్పుడు వర్కింగ్ విషయంలోను, ఏఫిషియన్సీ విషయంలోను, ప్రొడక్షను విషయంలోను వస్తుంది. ఎక్స్టర్నల్ అంటే మార్కెటింగ్ వగైరాలు వస్తాయి.

శ్రీ సి. వి. కె. రావు :— మార్కెటింగ్ బాగా దెబ్బ తగిలిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ;— కోల్ లిఫ్టింగ్ అనుకున్నంత కావడం లేదని తెలిసిందే కదా.

శ్రీ టి. యస్. మూర్తి (వరంగల్) :— రైల్వేలు సింగరేణి బొగ్గును సరిగా ఉపయోగించడంలేదని తెలుస్తున్నది. వారు బీహారునుంచి తెప్పించుకుంటున్నారు కాని సింగరేణి బొగ్గులు వాడకపోవడంవల్ల నష్టపడుతున్నారని తెలుస్తున్నది, ఎక్కువ ఖర్చుచేసి బీహారునుంచి ఎందుకు తెప్పించుకుంటున్నారో చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అదికూడా ఉంది. ఇదివరకుకూడా రిప్రెజెంట్ చేయడం జరిగింది. మామూలు బొగ్గుకు బీహారునుంచి తెప్పించుకోవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరావు :— ఎక్స్పాన్షన్ స్కీము ఒకటి. వేగన్స్ డిఫిసిట్ ఒకటి. ఈ రెంటింటివల్ల అక్కడ నష్టంవస్తున్నట్లు ప్రభుత్వానికి తెలుసునా? ఎక్స్పాన్షనుకు డబ్బు లేకపోతే నష్టంతోనే రన్ అవుతుందని సింగరేణి కాలరీస్ వారు నివేదిక పంపారా, లేదా? ఈ కమిటీని ఎప్పుడు అపాయింట్ చేశారు? ఎప్పుడు రికమెండేషను వస్తుంది? ఆరు సంవత్సరాలుగా కలోసర్ వేస్ట్-

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఏమి వేస్ట్?

శ్రీ ఎ. మాధవరావు :— నేను పోయి వచ్చాను కాబట్టి చెబుతున్నాను.

Sri K. Brahmananda Reddy :— The Committee was appointed on 6-6-70 and they had many sittings. The Committee had 8 sittings and almost completed obtaining oral evidence from senior officers of the company. From the management also information has been received and three Officers of the Company were made available to them for assisting in their work, and the report is expected as early as possible.

Sri A. Madhavarao :— I want to know about expansion.

Sri K Brahamananda Reddy :— Apart from expansion Marketing is one of the major problems......

Sri A. Madhava Rao :— I want to have elucidation. మార్కెటింగ్ లేకపోవడానికి కారణం ఏమిటంటే మార్కెటులో కావలసిన ప్రొడక్షన్ లేకపోవడమే. అందుకు ఎక్స్పాన్షన్ కావాలని వ్రాసారు. As P. A. C. Member I went there. దాని విషయం ఆలోచించారా?

Dr. T. V. S. Chalapathi Rao (Vizayawada-East) :— I want to know the *prima facie* reasons or factors that prompted the Government to appoint this Committee.

Sri K. Brahmananda Reddy :— As has been already mentioned, for some years large stocks were lying idle there and the Company was incurring losses. Therefore, in consultation with the Government of India it was thought necessary to appoint a Committee to go into the working of the entire Company. Also some questions have been put on the floor of this House and Government were asked to go into the matter.

Sri N. Ramachandra Reddy (Dornakal) :— When the Government of India are having 41% of the shares and the State Government 59%, why is the Company having difficulty to find suitable market? I would also like to know whether market survey has been conducted or whether suitable markets have been found by the Company with the assistance of the Government.

Sri K. Brahmananda Reddy :— It is true that the Government of India have got 41% and our Government 59% shares. ఇది ఇదివరకు చాలాసార్లు తెలియచేసిన విషయమే. ఇండియా గవర్నమెంటువారిని ఇన్వెస్ట్ చేయాలంటే వారు కంట్రోలు కావాలనడం, మనం ఇవ్వకపోవడం, ఇందులో పెట్టవలసినది లోన్‌గా కాకుండా షేరుగా ఇవ్వడం, వారు డబ్బు కొంత ఇవ్వడం తెలిసినదే These are all known factors.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— మన ప్రభుత్వానికి ఇండియా గవర్నమెంటుకు ఇందులోని షేర్సు ఉన్నాయి. ఇక్కడ వచ్చే బొగ్గును కంస్యూమ్ చేయవలసింది రైల్వేలు - 50 పర్సంటు వరకు రైల్వేలు, 25 పర్సంటు థర్మల్ ఎలక్ట్రిసిటీ స్టేషన్సు. కోల్ ప్రొడక్షను పబ్లిక్‌సంస్థ చేతులలో ఉంది. కోల్ కంస్యూమ్ చేయవలసిన రైల్వేలు, థర్మల్ స్టేషన్లు పబ్లిక్ సెక్టరులో ఉన్నవే. ఇందులో ఎందుకు ఇబ్బందులు. కష్టాలు వస్తున్నాయో తెలుసుకుని కోఆర్డినేట్ చేసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కూర్చుని ఎందుకు పరిష్కారం చేయరు? ఈ విషయంలో చర్య తీసుకుంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— రైల్వేకు తీసుకొంటున్నారు. జనరల్‌గా రిషెషన్ ఇన్ ది కంట్రీ వచ్చినపుడు కొంత తగ్గినదనుకొండి. అది వేరు విషయము. పవర్ స్టేషనుకు వాడుతున్నాము. మద్రాసులోని కొన్ని పవరుస్టేషన్సుకు యిస్తున్నారని అనుకొంటాను. బీహారునుంచి కోల్ తీసుకొనవలసిన అవసరములేదు. ఇక్కడనుంచి తీసుకొని వెడితే సరిపోతుందనే విషయము గట్టిగా చెబుతున్నాను. అన్నిపబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్స్ అని చెప్పడానికి వీలులేదు. మద్రాసులో కన్‌స్యూమ్ అయ్యేదానికి ఫిగర్స్‌లేవు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— 75, 80 పెర్సంటు పబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్స్ కన్‌స్యూమ్ చెస్తున్నవి.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, కోల్ క్వాలిటీ పడిపోయిందని సింగరేణి కోల్‌ని వాడుతూ వున్నవారుకూడ యితర రాష్ట్రాలకు వెడుతున్నారు. ఈ కోల్‌ని వంట చరుకుగా మార్పుచేస్తే అది మార్కెటు కావడానికి అవకాశము వుంటుందని ప్రతిపాదన వున్నది. ఆ ప్రతిపాదన ఏ దశలో వుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ ప్రగడ కోటయ్య :— మార్కెటింగ్‌కి సంబంధించి ఏ ప్రాసెస్‌లో వుంది? ఎంతవరకు వచ్చినది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— అధ్యక్షా, పొగ లేకుండా వుంటే వంట చెరకుక్రింద ఉపయోగిస్తుందంటున్నారు? దాని విషయము ఏమి చేశారనే ముఖ్యమైన విషయము అధ్యక్షా. కార్బనైజేషను ప్లాంటు అనుకొంటే దానిని వదలివేశారు. మార్కెటింగ్ విషయము ప్రధాన లోపము వుంది. అందువల్ల రీఆర్గనైజ్ చేస్తారా? ఈ కోల్ కావలసినవారు లేకకాదు. టైముకు అందించకపోవడమువల్ల విసుగు పుట్టి వదలివేశారు. మన స్టేటులో సగము అయినా వాడుకొనవచ్చును. మద్రాసు స్టేటు ఒప్పుకొన్నది అంటున్నారు. నైవేలీలోవున్న ఎగ్జిబిట్‌నే వారు వాడుకొంటున్నారు. అందువల్ల మార్కెటింగ్ సౌకర్యాలు కలుగచేయడము గురించి ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ కంపెని వర్కింగ్‌లో లోపములేదు. చిన్న మార్పులు చేసుకోవాలంటే చేసుకొనవచ్చును. మేజరుగా కంపెనీ వర్కింగ్‌లో మార్పు తీసుకొని రావలసిన అవసరములేదు అని మనవిచేస్తున్నాను.

Sri N. Ramachandra Reddy ;— To avoid recurring losses is there any proposal before the Government to convert this loan into shares?—either the Central Government to avoid interest.

Sri K. Brahmananda Reddy :— That is under examination.

Mr. Deputy Speaker :— Next question.
(Several Members from the Opposition benches raised and demanded half an hour discussion).

Dr. T. V. S. Chalapathi Rao :— Half an hour discussion may be allowed on this subject because it is an important one.

Mr. Deputy Speaker :— Please write to me I will consider.

Sri G. Sivaiah :— I just suggest to have an half an hour discussion.

Mr. Deputy Speaker :— Please write to me. I will consider.

## INDUSTRIES IN SRIKAKULAM DISTRICT

43—

*287 (1684) Q.—Sri K. Krishna Murthy (Harichandra Puram) : Will hon. the Ghief Minister be pleased to state :

(a) whether there are ane proposals with the Government to start any industries in Srikakulam District this year in Public Sector : and

(b) if so, the places selected for starting the industries and the amount proposed to be invested by the Government?

Sri K. Brahmananda Reddy :—

(a) There is no proposal to start any industry in Public Sector in Srikakulam District.

(b) Does not arise.

ఎ. ప్రస్తుతము పబ్లిక్ సెక్టారులో శ్రీకాకుళం జిల్లాలో ఒక ఇండస్ట్రీ స్టార్ట్‌చేసే ప్రతిపాదనలేదు.

బి. ఉత్పన్నముకాదు.

కాని ఒక జూట్‌మిల్ శ్రీకాకుళములో పెట్టాలనే ఆలోచన వుంది. లైసెన్సుకు గవర్నమెంటు సిఫార్సు చేయడము జరిగింది.

శ్రీ కె. కృష్ణమూర్తి :— సోడా కమ్ యాష్ ప్లాంటు ఎట్ నౌపాడా ఇన్వెస్టిగేషన్ జరిగిందని అది ప్రభుత్వ దృష్టిలో వుందని ముఖ్యమంత్రిగారు పర్యటన సందర్భములో చెప్పి వున్నారు. దానిని ఎప్పుడు స్థాపించదలచుకొన్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వేరే ప్రశ్న వేస్తే దాన్నిగురించి సమాధానము తెప్పించి చెబతాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— అధ్యక్షా, శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతములో కొపేరు చాల ఎక్కువగా వుంది. 100 గజాలు నులక వేసితే 100 పైసలు యిస్తున్నారు. అక్కడ ఒక అట్టల ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఉద్యోగులు కూడ శలవిచ్చినట్లుగా తెలుస్తున్నది. ఆ ప్రాంతములోవున్న గిరిజనులకు ఉపయోగము వుంటుంది. అటువంటి పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆ ఇన్ఫర్మేషను తీసుకొంటాను.

శ్రీ యస్. జగన్నాధం :— అధ్యక్షా, జూట్‌మిల్లును పెట్టడానికి శ్రీకాకుళం జిల్లాలో స్థల నిర్ణయము చేశారా? ఎస్టిమేటెడ్ కాస్ట్ చెబుతారా?

Sri K. Brahmananda Keddy :— Sir, Messrs. Andhra Jute Mills, Limited, Hyderabad as applied for licence under Industries Act 1951 to set up a new Jute Mill at Srikakulam for the manufacture of jute bags with a net production capacity of 5,000 tons. This application has heen recommended to the Government of India.

శ్రీ యస్. జగన్నాధం (నరసన్నపేట) :— స్థల నిర్ణయము చేశారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— శ్రీకాకుళంవద్ద.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :— అధ్యక్షా, శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా అని తెలుసు. ఈ జూట్ చీపురుపల్లి, పాలకొండ ప్రాంతములో ఎక్కువగా పండుతోంది. ఈ సంవత్సరం పంటపోయినది అనుకోండి, అక్కడ ఎక్కువ పంట వున్న దృష్ట్యా చీపురుపల్లి పాలకొండ బార్డర్‌లో ఈ జూట్‌మిల్లు పెట్టడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— శ్రీకాకుళం మిల్లు రానివ్వండి, అది వచ్చిన తరువాత వీలుంటే ఇంకొకటి పెట్టడానికి ప్రయత్నము చెయవచ్చును. విజయనగరంలో వున్న మిల్లు ఎక్స్‌పెన్షన్‌కి ప్రొపోజలు వుంది.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, పబ్లిక్ సెక్టారులో ఏ ఇండస్ట్రీ పెట్టడానికి తలపెట్టడములేదని శలవిచ్చారు. పబ్లిక్ సెక్టారు అంటే నమ్మకము పోయినదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— పబ్లిక్ సెక్టారులో సి. వి. కె. రావుగారి కంటే ప్రభుత్వానికి గట్టి నమ్మకమే వుంది.

శ్రీ డా॥ టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా, జూట్‌మిల్ పెట్టాలని ఆలోచిస్తున్నాము అన్నారు. ఇంకా దానికి తుది, మొదలు ఏమీలేదు. మినరల్ బేస్డ్ ఇండస్ట్రీ పెట్టాలనే ఆలోచన ఎందుకు రాలేదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Point ఏమంటే అక్కడ Jute growing Areas కొన్ని ఉన్నాయి. శ్రీకాకుళములో పెట్టాలని కొన్ని రోజులనుండి ప్రతిపాదన వుంది. దానిని encourage చేసి application పెట్టించాము. అది వస్తుంది. Jute Factory లో ఉన్నటువంటి మంచి advantage ఏమంటే మన Raw-Materials ను వాడుకోవడమే కాకుండా, 1.5 croris investment జరిగితే you get Employment for more than 2·500 People.

శ్రీ యన్. రాములు :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లోని, శ్రీకాకుళం జిల్లాలోని పలాసలోను, గుంటూరు జిల్లాలోని వేటపాలెంలోను క్యాజునట్స్ ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉన్నాయి. క్యాజునట్స్ సెల్‌నుండి సింథెటిక్ రబ్బరును, Oil ను extract చేయడానికి అవకాశం వుందని తెలుస్తుంది. Private రంగములో మన వర్తకులు పెట్టే అవకాశంలేదు, ప్రభుత్వమైనా Oil ను Synthetic rubber ను తయారు చేయడానికి ఏదైనా Factory ని పెట్టాలని ఆలోచన చేస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి Oil ను తయారు చేయడానికి Cooperative Sector లో ప్రయత్నం చేస్తున్నాము.

## GOVERNMENT SHARES IN VAZIR SULTAN CIGARETTES COMPANY, HYDERABAD.

44—

*262 (1547) Q.—Sri R. Mahananda :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the State Government have any shares or deposits in the Vazir Sultan Cigarettes Company, Hyderabad ;

(b) if so how much ; and

(c) whether there is any restriction for employment on Regional basis of Telangana and Andhra?

Sri K. Brahmananda Reddy :—

Clause (a) above :— Yes Sir,

Clause (b) above :— 1,76,636 Ordinary shares of Rs. 10/- each and 2;000 preference shares of Rs. 100/- each.

Clause (c) above :— No Sir.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఈ కంపెని లాభముతో నడుస్తుందా? నష్టముతో నడుస్తుందా? రెండవది ఈ సిగిరెటు పరిశ్రమలో, Indian Leaf Tobacco వారికి I. L. T. D. వారికి పెద్ద తగాదాలు వచ్చి గందరగోళం జరుగుతుంది. మరి యీ కంపెని ఎక్కడనుండి యిదంతా Secure చేస్తుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ కంపెనీకి నష్టము ఏమిలేదు, చాలా మంచి, లాభములో వుంది. మనకు వున్నటువంటి Shares కు 67 లో రెండు లక్షల 27 వేల 640 పై చిల్లర లాభము వచ్చింది. 68 లో మూడు లక్షల Dividend వచ్చింది 68 లో మూడు లక్షల 20 వేల పై చిల్లర వచ్చింది. 69 లో రెండు లక్షల 32 వేల పై చిల్లర వచ్చింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— State కు వీనిలో కొంత భాగము వుంద న్నారు. బాగానే వుంది. మొత్తం Nationalise చేస్తున్నారా? Foreign Monopoly చేతిలోకి పోయి, మొత్తము రాష్ట్రములో, దేశములో ఉన్నటువంటి Investments అన్ని దెబ్బ తినడానికి, పొగాకు పెత్తందారులు తీసుకున్నారు, దేశములోకూడా ఆందో ళన జరుగుతుంది. దానిమీద ప్రభుత్వం ఏమి చేస్తుంది? Monopoly ని ప్రభుత్వము ఒప్పుకుంటుందా? లేక Break చేస్తాదా? వారికి License యిచ్చారు additional గా దీనికి ప్రభుత్వము recommend చేస్తుందా? Reject చేస్తుందా?

Sri K. Brahmananda Reddy :— Expansion of this Unit has been recommended to the Government of India. In addition another Company. Golden Tobacco, has also been recommended for setting up a Cigaratte Factory at Guntur.

Ssi G. Sivaiah :— What are the total number of shares in this Factory? What is the percentage we held?

Sri K. Brahmananda Reddy :— Our percentage is 8.83 on the total paid up capital.

శ్రీ కె. రామనాధం (ముదినేపల్లి) :— ఈ వజీర్ సుల్తాన్ టుబాకో కంపె నీలో, ప్రభుత్వానికి Managementతో సంబంధంవుందా? దీనిలో ఒకDirector తో గాని Managing Agency తో గాని మీకు సంబంధం వుందా?

Sri K. Brahmananda Reddy :— The Government had nominated Sri D. R. Sundaram, I.A.S., Special Secretary in place of Sri Guruswamy, I.A.S. retired. The Government are only entitled to dividends on shares, and the Company is regularly paying the dividends.

## INFRUCTIOUS EXPENDITURE BY NIZAM SUGAR FACTORY, LTD

45—

*438 (2739) Q.—Sri A. Madhava Rao ;— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that Nizam Sugar Factory Ltd., had incurred infructious expenditure of Rs. 84,448 towards payment of commitment charges (Rs. 67,757) legal charges (Rs. 16.691) on the loan of Life Insurance Corporation that was not availed of during 1967-68 ;

(b) whether that amount has been recovered from the Life Insurance Corporation ; if not, the reasons therefor ; and

(c) whether any action has been taken to recover that amount?

Sri K. Brahmananda Reddy :—

(a) Yes Sir.

(b) & (c). The Company is in correspondence with the Chairman, L.I.C., Bombay for recovery of the amount.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, ఎంత కాలముగా యీ మొత్తం రావలసి వుంది? correspondence చేస్తుంటే, యిప్పుడు ఏ పరిస్థితిలో వుంది? ఒకప్పుడు ప్రభుత్వము దీనిని వదులు కుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదండి - 75 లక్షల Loan కావాలని, అప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో వారు L. I. C. వారిని అడగడం, దానిపైన Series of discussions, chairman గారితో, Managing Director గారితో జరుపడం, Commitment charges, Title Deed వగైరా విషయములో మార్టిగేజ్‌కు పంపించారు. ఆ సందర్భములో కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అప్పటికి మన Nizam Sugar Factory Financial Position బాగా అయింది. అప్పుడు State Bank of Hyderabad వారు. యీ Loan, 45 లక్షలు, వారికి ఉన్నటువంటి దీనిలో, clearance cash credit, accomodate చేశారు, తరువాత Public నుండి Deposits call చేస్తే, కొద్దికాలములోనే 35 లక్షలు వచ్చాయి; 40% Free Market అయిన తరువాత యిప్పుడు Huge Profits రావడానికి అవకాశం వుంది, అయిదారు నెలలలోగా జరిగిన సంభాషణలతో, enter అయినటువంటి Deeds వగైరాలో కొంత ఖర్చు పెట్టుకోవలసి వచ్చింది. అది మేము పెట్టుకొనడానికి అవసరం లేదని నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు అంటున్నారు, అది మీరే పెట్టుకొని తీరవలసిందని వీరు అంటున్నారు. ఈ మాదిరిగా వుంది.

శ్రీ ఎ. మాధవరావు :— అదికాదు. L. I. C. వారు, మేము యివ్వడంలేదు యీ డబ్బు అని మీకేమైనా వ్రాతమూలకంగా తెలియపరిచారా ? తెలియపరిస్తే ఏ పరిస్థితులలో వుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కరస్పాండెన్స్ జరుగుతున్నది.

At the instance of the Chairman, the matter further discussed by the Legal Adviser of the Company with the Officers concerned of the L.I.C. at Bombay. It has been given to understand that the universal practice of the L.I.C. was to charge the commitment charges commencing from two months after the minimum of terms and conditions extended by the borrowing companies and it should be difficulty for the L.I.C. to relax in any single case on their normal terms and conditions. The matter has again been taken up with the Chairman of the L.I.C. for the settlement of the dispute.

శ్రీ ఎ. మాధవరావు :— L. I. C. వారు యివ్వడం లేదనిచెప్పి, మీకు వ్రాశారా ? లేదా ? Ctiminal Lawyer చెప్పినట్లు చెబితే ఏమి లాభము ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ;— Criminal Lawyer లో ఏముంది. ఉన్న విషయం మనవి చేశాను. వారు Civil Lawyer ను ఏమి చెబుతారో చెప్పమనండి.

Mr. Deputy Speaker:— your Answer is in the same tone as the Hon'ble Member has put his question.

శ్రీ ఎ. మాధవరావు :— L. I. C. వారు ఏమన్నారో చెప్పలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నేను చదివింది మీరు వినలేదు. L. I. C వారు ఏమన్నారంటే All India లో normal గా universal Pracrice ఒకటి వుంధి. Agreementకు వచ్చిన తరువాత 2 months నుండి మేము charge చేసే మామూలు వుంది. ఆ మామూలును మేము give up చేయలేమంటున్నారు. వీరేమో 'No' అంటున్నారు. ఆమాదిరిగా జరుగుతుంది.

శ్రీ జి. శివ్వయ్య (షట్టూరు) :— మాధవరావుగారు క్రిమినల్ లాయర్ అన్నదానికి వారేమి సమాధానం చెప్పలేదు.

Mr. Deputy Speaker:— Not to be answered.

శ్రీ ఫి. సుబ్బయ్య (ఎర్రగొండిపాళెం) Infructous Expenditure అంటే 'Yes Sir' అన్నారు, Infructous Expenditure అన్నప్పుడే యీ కరెస్పాండెన్స్ ఎప్పటినుండి జరుగుతున్నది? దీనిని Fructous చేయడానికీ ఏమి చర్యలు తీసుకొన్నారనేది Point.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Fructous కాదు. ఈ కంపెనీకి కొంత డబ్బు కావలసిన అవసరం ఏర్పడింది. 75 లక్షల అప్పు యివ్వమని వారు కోరినారు. దానిపైన కరెస్పాండెన్స్ జరిగింధి. తీసుకోడానికి ఒప్పుకున్నారు, Deeds వగైరాలు enter కావలసివచ్చింది. ఆ సందర్భములో యీ Expenditure జరిగింది. దాని తరువాత వారికి తీసుకోవలసినటువంటి అవసరం ఏర్పడలేదు. ఎందుకంటే State Hyderabad వారు 45 లక్షలు యిచ్చారు. పబ్లిక్‌నుండి 45 లక్షలు వచ్చాయి. తరువాత Sugar Position better అయిపోయింది. 40% Free Market Seleవచ్చింది దానివల్ల యింకా ఎక్కువ లాభము వచ్చింది. కాబట్టి డబ్బు తీసుకోవలసిన అవసరం ఏర్పడలేదు. ఈ Martigage deed, యీ Title deed సందర్భంలో అయిన Expenditure ఎవరు పెట్టుకోవాలనేది ప్రశ్న.

శ్రీ పి. సుబ్బయ్య :— ఎవరు పెట్టుకోవాలనేది వచ్చినప్పుడు మనము ఎందరు పెట్టుకోవాలి?

శ్రీ కె. రామనాధం ;— అధ్యక్షా! ఈ 80 వేలు recover చేయడానికి అయిన ఖర్చు- Legal Adxisor కు కానీయండి, Legal Expenses కానీయండి- ఎంతో చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ;— నేను చెప్పలేను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— సివిలో, క్రిమినలో అట్లావుంచండి. షుగర్ ఫ్యాక్టరీ వారు అసలు Legal Advise తీసుకొన్నారా? వారి లీగల్ అడ్వైజర్ దగ్గర నుంచిగానీ, లేక మన లీగల్ అడ్వయిజర్ దగ్గరనుంచిగానీ తీసుకొంటె ఆ లీగల్ అడ్వయిజ్ ఏమని వచ్చింది. ఎంతసేపూ Negotiation మంచిదే. Suppose the negotiations were also to become infructuous, will the factory sue the L.I.C. to that extent ? If so, what is the legal advice ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లీగల్ అడ్వయిజ్ తీసుకొన్నారో లేదో నేను చెప్పలేను.

I have not got the information. But if you want I can get it.

డాక్టర్ టి. వి. ఎస్ చలపతిరావు :— ఇప్పుడు అయినా తీసుకోమనండి.

Sri K. Brahmananda Reddy :— In respect of the above, the Company has to pay an amount of Rs. 16,000 and odd towards legal charges besides commitment charges of Rs. 67,000 in connection with the examination of title deeds etc. to the Solicitor of LIC in terms of the contract. The matter regarding recovery of commitment charges from the LIC has come up for discussion in the meetings of the Public Accounts Committee held in April, 1970 on the objection raised by the Accountant General. The Public Accounts Committee desired that the Company may take steps to recover the amount. దానిపైన వచ్చింది, కాని company's Legal Adviser ఏమి సలహా యిచ్చాడో అన్నది I do not have that information, Sir, probably they would have consulted their Legal Advisor.

Dr. T. V. S. Chalapathi Rao :— How can the Company take steps to recover it as per the direction of the Accountant General without taking the legal opinion ? Legal opinion is a Sine quo non కదండి,

Sri K. Brahmananda Reddy :— Might be. I cannot say.

శ్రీ పూల సుబ్బయ్య :— లీగల్ చార్జెస్ ఎవరు పెట్టుకోవాలనేది వచ్చినపుడు రు 67,757/- ఇవ్వకుండా పోవడములో అర్థము ఏమి వున్నది. అంత డబ్బును మనము పోగొట్టుకోవలసిందేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇది ఇప్పుడు వారితో డిస్కషన్ జరుగుతున్నది ఆ డిస్కషన్ ఫైనల్‌గా దావా వేయాలా లేదా అనేది లీజల్ అడ్వయిజర్ ఆలోచించి వారు వేస్తారు.

## VACANT HOUSES IN RAMAVARAM VILLAGE, KOTHAGUDEM COLLIERY

46—

*317 (1868) Q.—Sri P. Pitchaiah (Palwancha) :— Will hon. the Chief Minister be pleased to state :

a) whether it is a fact that nearly four thousand quarters (Pucca Houses) which are vacant in Ramavaram Viilage, Kothagudem Colliery are being pulled down by the Company ; and

b) whether there is any objection for the Government to take over the said houses and utilise the same for locating offices and for the residence of staff?

Sri K. Brahmananda Reddy :—

a) No, Sir.

b) Does not arise.

శ్రీ పి. పిచ్చయ్య:— అధ్యక్షా 400 ఇండ్లుకాదండి. 4000 ఇండ్లు పడగొట్టారు. అవి ఇంగ్లీషువారి యాజమాన్యములో కట్టినటువంటి క్వార్టర్స్. ఇవి లక్షలాది రూపాయలు విలువచేసేటువంటి ఇండ్లు. వీటిని గురించి న్యాయాధికారిని పెట్టి పరిశీలన చేయిస్తారా? అట్లా ఆ ఇండ్లు పడగొట్టకుండా అమ్మివేస్తే బాగుండేది.

Sri K. Brahmananda Reddy :— Sir, there are actually 1889 quarters at Ramavaram Village and not 4000. It is not correct to say that the quarters are being pulled down by the Company. On closure of the mines near Ramavaram, the workers were rehabilitated in other mines to which they were transferred. Quarters totalling 433 have fallen vacant. It was noticed that there was pilferage in the fittings of these quarters. Some doors, windows, iron rods, ACC sheets etc., were stolen. To avoid further pilferage, the Company removed the material in some vacant quarters to the extent possible. The remaining 1456 quarters are under occupation of the staff and works of the Company and other Government employees.

శ్రీ పి. పిచ్చయ్య :— తెలుగులో చెబితే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 4000 కాదు. 1,889 క్వార్టర్స్ ఉన్నాయి. రామవరము వద్దనున్న గనులు మూసివేయబడినది. అక్కడ వున్న వర్కర్స్‌ను వేరే గనులకు మార్చడము జరిగినది. అందువల్ల కొన్ని యిండ్లు ఖాళీ అయినవి. వాకిళ్లు కిటికీలు, ఎ. సి. సి. షీట్సు దొంగిలించబడినాయి. కొంతవరకూ సేవ్‌చేయాలని కొన్ని Vacat Quarters నుండి దొంగిలించడానికి వీలున్న మెటీరియల్ వేరేతీసి జాగ్రత్త పరుచుకొన్నారు. 1456 క్వార్టర్స్ ఇప్పుడు worker occupationలో వున్నాయి. ఇవి అన్నీ Vacent అయినటువంటి కొత్త tenments. అవి ఆఫీసులు వగైరాలు పెట్టుకోవడానికి అనుకూలమైన బిల్డింగ్స్‌కావు. ఏదైనా మనము ఉపయోగించుకొన, డానికి ప్రయత్నముచేస్తే class IV Employees కి ఉపయోగ పడతాయి.

శ్రీ పి. పిచ్చయ్య:— మీరు ఇచ్చిన information తప్పును సర్దుకోడానికే తప్ప వాస్తవముకాదు. కిటికీలు, దర్వాజాలు తీసివేస్తే దొంగతనమునుండి ఎవరు రక్షణ చేసుకోగలరు. కాబట్టి ఒక న్యాయాధికారిని వేసి పరిశీలన చేయిస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ Information తప్పు అనడానికి వీలులేదు తమరు జనరల్‌గా ఎవరైనా చెప్పినదాన్నిబట్టి ఒక అభిప్రాయము ఏర్పరచుకొని ఉండవచ్చు. కాని ఉన్న వాస్తవము ఇది. పరిశీలన చేయిస్తామండి.

## ABOLITION OF ZAMINDARI ESTATES IN KRISHNA DISTRICT.

47—

*965 (2836-U) Q.—Dr. T. V. S. Chalapathi Rao :— Will the hon. Minister for Revenue be pleased to state :

a) whether it is not a fact that Government have abolished Zamindari Estates in the State under Land Reforms Policy of Government.

b) if so, how many such estates were abolished in Krishna District.

c) how many villages were involved in this abolition in Krishna District ;

d) in how many villages so involved, Survey and Settlement was effected ; and

e) what was the land permitted to be owned by Erstwhile Zamindars in that district after abolition of their estates ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :

a) The Government have abolished the tenure of Zamindari Estates in Andhra area of Andhra Pradesh under the provisions of the Estates Abolition Act 1948 so as to bring the Zamindari tenure on par with the ryotwari tracts and also to provide for permanent occupancy rights to the ryots under the Land Reforms Policy of the Government.

b) 143 Zamin Estates were abolished in Krishna District under the provisions of the E.A. Act.

c) 375 villages

d) Survey and Settlement have been completed in all the above Zamin villages comprising in the above said 143 Zamin Estates.

e) An extent of Ac. 34,028-54 was granted on patta under the Abolition Act to erstwhile Zamindars in Krishna District after abolition of their Estates.

Dr. T V. S. Chalapathirao:— What is the compensation paid to the Zamindars of the 143 estates in the Krishna district? How much is yet to be paid?

శ్రీ తిమ్మారెడ్డి :— ఆ వివరాలు నాదగ్గరలేవు. దీనిలో ఒక చిన్న ఉప ప్రశ్న వేసివుంటే బాగుండేది.

డాక్టర్ టి. వి.ఎ స్. చలపతిరావు:— అది Suplementary గదా! Imagine చేసి అయినా compensation అడుగుతారని చెప్పవలసిందే కదండీ. ఏ Basisమీద ఇచ్చారు. Self cultivation వుందని Satisfy అయ్యే ఇచ్చారా?

శ్రీ తిమ్మారెడ్డి :— చట్టరీత్యా ఇచ్చినారండీ. వాళ్ళ వాళ్ళ occupation లో వున్న భూమిని న్యాయముగా ఇవ్వవలసింది ఇచ్చారు.

శ్రీ ఆర్, మహానంద :— చట్టరీత్యా ఇచ్చామన్నారు. సెటల్‌మెంటు డిపార్టు మెంటువారు వేలకువేలు ఎకరాలు, మనుష్యులు ఉన్నా లేనిపోయినా ఇచ్చినట్లు రికార్డు కనిపిస్తున్నది. వీటివల్ల చాలా అన్యాయము జరిగాయి Section 11. 11,a Provision క్రింద ఇచ్చినటువంటి క్లైమ్ అయిపోయింది. ఇంకా వందలాది కేసులు పున్నాయి. ఇలాంటి వాటిని గురించి వారు చెప్పుకోడానికి గడువు పొడిగింపు ప్రభుత్వమునకు ఇచ్చే ఆలోచనలో ఉన్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇది కొంచము టెక్నికల్‌గా ఉన్నదండి. ఇది కోర్టులకుకూడా పోవడము జరిగింది. క్లైమ్ బారు కేసులను మరల ఆడ్మిట్ చేసుకోవాలని తీర్పు ఇచ్చినట్లు వింటున్నాను. దీనికి సంబంధించి వచ్చే నెలలో 14, 15, 16 తేదీలలో సెటిల్‌మెంటు ఆఫీస్ వాళ్ళను పిలిపించి ఏమి చెయ్యాలో ఒక నిర్ణయము తీసుకొంటాము.

శ్రీ ఆర్. మహానంద :— పోయినసారి ఒక సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని జిల్లాలనుంచి వచ్చి రైతులు చెప్పుకొన్నారు. కాని ప్రభుత్వం నిర్ణయం తీసుకొలేదు. వందల వేలు కేసులు ఉన్నవి. ఇవి త్వరగా కన్సిడర్ చేయాలని నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— గౌ, సభ్యులు చెప్పినమాట నిజమే. డిసెంబరులో నిర్ణయం తీసుకొంటాము.

శ్రీ కె. గోవిందరావు, (అనకాపల్లి) :— 34 వేల ఎకరాల వరకు విడిచిపెట్టామని చెప్పారు, ఆ బ్రేక్ అప్ ఫిగర్స్ యివ్వగలరా ?

Sri P. Thimma Reddy :— I do not have all these details immediately with me. I will pass it on to you.

Sri C. V. K. Rao :— It arises out of this question. It cannot be permitted in this way, Sir.

శ్రీ బి. నరసింహారెడ్డి. (కొల్లాపూర్) :— 34 వేల ఎకరాల వరకు దాదాపు జమీందార్లకు పట్టాయిస్తే అందులో రైతులకు చెందిన భూమి ఎంతో చెప్పగలరా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అవి పెద్ద వివరాలు, ఇక్కడ లేవు.

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఎస్టేట్సు ఎబాలిషన్‌వల్ల రైతులకు భూమి ఎంత యిచ్చారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ వివరాల కొరకు ప్రయత్నం చేశాను. It may take some time to collcct all those ffgures. I do not mind answering these details in ɹhe next Session.

శ్రీ కె. రామనాధం :— అధ్యక్షా, ఈ ఎస్టేట్సు భూముల సర్వే సెటిల్‌మెంటులో ఒకరిపేర ఉన్న భూమికి ఒకరిపేర పట్టా యివ్వడం, ఒకరిపేర ఉన్న భూమిని యింకొకరిపేర నమోదుచేయడం, అంతకు పూర్వం పట్టాలు ఉన్న భూముల విషయంలోకూడ అవకతవకలు చేశారు. దానిని గురించి చర్య తీసుకొంటామని చెప్పారు. దాని విషయం చెబుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నిజమే. ఆ సిబ్బందికి మామూలుగా లాండ్ సర్వే ట్రైనింగ్ యిప్పించి పంపించినటువంటివారు, వారు ఆ పని సక్రమంగా చేయలేక పోయారు. వారు సర్వేకుపోయినప్పుడు అయిదు, పది మందిని ఒక గ్రూపుచేసి ఎవరిపేరులోనో పట్టా వ్రాశారు. రైతులకు తమహక్కు తెలియకుండా పోయింది. సెటిల్మెంటు, డిప్యూటీ తాసిల్దార్లు గ్రామాలకుపోయి వారి నోటీసుకు వచ్చిన కేసులు చేశారు. ఇప్పుడు ఎస్సెస్‌మెంట్ పొజిషన్ వచ్చేటప్పటికి దానితో వారి చేతకాని తనం, దుర్మార్గం బయటపడింది. ప్రభుత్వం తగుచర్య తీసుకొంటుంది.

శ్రీ సి. జంగారెడ్డి, (పర్కాల) :— ఎక్కువ భూమికి సీలింగ్ ఆక్టు వర్తించదా ? పట్టా ఎలా యిచ్చారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— సీలింగ్ ఆక్టు ఉంది. వారు యీపాటికి ఎవరికో అమ్మకొనికూడా ఉంటారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :— సాగుచేసుకొంటూ స్వాధీనంలో వున్న భూమికి కూడా వేరే వారిపేర పట్టాలు వ్రాశారని తిమ్మారెడ్డిగారే వప్పుకొంటున్నారు, కాని దానికి ప్రభుత్వం ఏమి చర్యలు దీసుకొంటున్నారు ? ఈ 34 వేల ఏకరాలూ ఎంత మంది చేతుల్లో ఉన్నది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— 34 వేల ఎకరాలు 143 మంది జమీందార్ల క్రింద ఉన్నది. 2) యీ పొరపాట్ల గురించి లీగల్‌గా స్మాల్ డిఫికల్టీస్ ఉన్నవి. చట్టరీత్యా యిన్ని రోజులలో అప్పీల్ చేయాలని ఉన్నది. లేనిచో పైవరకు పోవాలి. ఇన్ని రోజులలో అప్పీల్ చేయకపోతే హక్కు పోతుందని చట్టం ఉన్నది. చట్టం ప్రకారం డిఫికల్టీస్ ఉన్నవి. వాటిని ఓవర్ కమ్ చేయడానికి మా ఎక్స్‌పర్ట్సు అనేక రకాల సలహాలు యిస్తున్నారు. అటూ యిటూ రెండు పక్షాల చూడవలసిన విషయం ఎలా చేయాలో చూస్తున్నారు.

శ్రీ వై. వెంకటరావు, (వేమూరు) :— రైతులకు సహాయం చేయాలని ఏవరి స్వాధీనంలోవున్న భూమి వారికి యిప్పించాలని చూస్తున్నామన్నారు. భూమి మీదకు పోకుండా ఒకరి స్వాధీనంలో ఉన్న భూమికి మరొకరికి పట్టాలు యివ్వడం అటువంటివి మంత్రిగారి దృష్టికి తెచ్చారు. అవి రెక్టిఫై చేయడానికి ఏమి చర్యయి తీసుకొంటున్నారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— పొరపాట్లుకూడ చట్టబద్ధంగా జరిగాయి.

శ్రీ సి. వి. కె. రావు :— పొరపాట్లు చట్టబద్ధంగా జరిగాయనడం, What ia that answer Sir ? Kindly let him clarify that position.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అవును, చట్టబద్ధంగా జరిగాయంటున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య :— మంత్రిగారు చెప్పింది వారి pious wish గానే కాకుండా యీ చట్టాన్ని యమెండ్‌చేస్తే రైతాంగానికి ఉపయోగంగా ఉంటుంది. క్రింద కోర్టు సెటిల్‌మెంట్ ఆఫీసరు ఎస్టేట్సుగా డిక్లేరు చేస్తున్నారు; ట్రిబ్యూనల్ కాదంటోంది. రైతాంగానికి తెలియదు. ఎస్టేటు హోల్డర్సు తెలివిగలవారు కాబట్టి హై

కోర్టుకుపోయి తెచ్చుకొంటారు. ఈ లోపల, రైతాంగానికి తెలియదు కాబట్టి time lag చాలా ఉన్నది. చాలా estates. taken over కాలేదు. కనుక తమ అభిప్రాయానికి రూపకల్పనచేసి చర్య తీసుకొంటారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇది చాల complicated question ఎన్నో చిక్కులున్నవి. ఈ సమావేశం అయ్యేలోపల తమను ఆహ్వానిస్తాను. మరొకతూరిగా సభ్యులు సలహాయిస్తే బాగుంటుంది. ఇదివరలో రెండుసార్లు సమావేశమై చూశాము.

Sri A. Madhava Rao :— This is purely a technical matter. As a matter of fact, many persons are suffering.

Mr. Deputy Speaker :— I know you are having so many technical things.

Sri A. Madhava Rao :— This is a purely technical matter out of which many persons are suffering.

శ్రీ బి. నరసింహారెడ్డి :— 143 మంది చేతుల్లో 34 వేల ఎకరాల భూమిని ఉంచితే అది ఏ సోషలిస్టు సిద్ధాంతం ప్రకారం వున్నదో చెప్పగలరా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఎన్నో దృక్పథాలు ఉన్నవి. కొంతమంది చెబుతూ, పేదవారు మామూలుగా సాగుచేసుకొంటున్న భూమి ప్రభుత్వం తీసుకొని ఎవరిపేరనో వ్రాశారంటున్నారు. ఇంకొందరు యిది ఏ సోషలిజం అంటున్నారు. ఒక సభ్యుడు చెప్పాడు, వారంతా తెలివిగలవారు: హైకోర్టుకు పోయి తెచ్చుకొంటున్నారన్నారు. వారు నీ చేతికి నా చేతికీ దొరకరు.

శ్రీ జి. వెంకటరెడ్డి, (పరచూరు) :— ఇది టెక్నికల్ మేటరు. శాసన సభ్యులను పిలిచి సంప్రదించి ఎట్లా పరిష్కారం చేయాలో అట్లా చేయుటకు అభ్యంతరం లేదు. కాని ప్రభుత్వం లా డిపార్టుమెంట్‌కు రెఫర్‌చేసి వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకొని వ్యతిరేకంగా వుంచే అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తెలుసుకొన్నారా ? లేనిచో తెలుసుకొనకుండుటకు కారణాలేమిటి ? ఇప్పుడైన తెలుసుకొంటారా ?

Sri P. Thimma Reddy :— The Hon'ble Member says that it is a technical matter. Technically these mistakes have been committed and now it is up to the Government to correct these things. I have taken the legal opinion ; I have taken the departmental opinion and I have taken other colleagues' opinion. The opinions are differing. I am trying to take some decision whereby everybody will be happy.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— 375 గ్రామాలకు 143 గ్రామాలలో సర్వే సెటిల్‌మెంట్ అయిందన్నారు. మిగతా గ్రామాల్లో ఎప్పుడు అవుతుంది ?

Sri P. Thimma Reddy :— The only problem is about some of these difficulties, lapses or errors. దాదాపు అంతా అయిపోయింది.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— మొత్తం 375 గ్రామాలలో 143 గ్రామాలలో సర్వే అయితే మిగతా గ్రామాలలో కాలేదన్నమాటేగదా ?

Sri P. Thimma Reddy :— It is a matter of understanding. These are 143 Zamindari Estates consisting of 375 villages.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా. నా ప్రశ్నకు జవాబురాలేదు.

Shri P. Thimma Reddy :— Please see (d). Survey and Settlement have been completed in all the above zamin villages, comprising in the above said 143 Zamin Estates.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— 375 అని తమరు చెప్పారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— 143 జమీన్ ఎస్టేట్స్, వాటికి ఎన్ని గ్రామాలు ఉన్నవి అంటే, An estate may consist of one village or more villages. They consist of 375 villages.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— 375 విలేజెస్ ఉన్నవి. అందులో డి, చూడండి.

(d) in how many villages so involved, Survey and Settlement was effected; అని అన్నప్పుడు తమరు 143 విలేజెస్ అని చెప్పినట్లుగా నేను నోట్ చేసుకొన్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మీరు పొరపాటుగా నోట్ చేసుకొన్నారు.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు :— 375 విలేజెస్ సర్వే అండ్ సెటిల్‌మెంట్ అయిపోయిందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అయిపోయింది.

శ్రీ కె. మునుస్వామి, (సత్యవేడు) :— అధ్యక్షా, ఈ జమీందారి విలేజెస్‌లో ఉన్నటువంటి ప్రాబ్లమ్ సాల్వ్ కాలేదు. అక్కడి రైతులు చాలా బాధపడుతున్నారు. ఇట్లాంటివాటికి సెటిల్‌మెంట్ కొరకు Settlement Court is standing a bar. 1952 లో అపీల్ చేసినటువంటి అపీల్స్ ఇంకా పెండింగ్‌లో ఉన్నవి. అక్కడ పెద్ద కొట్లాటలు జరిగే పరిస్థితి ఉంది, ఆ కేసులు తొందరగా తీసుకొని సాల్వ్ చేయండి అని అంటే, మాకు ఒక పాలసీ ఉంది, సీరియల్ లిస్టుగా తీసుకొంటున్నాము అంటున్నారు. దానికి ఒక ప్రాతిపదిక ఆలోచించి తొందరగా సెటిల్‌మెంట్ కోర్టులో ఉన్నటువంటి కేసులన్నీ డెస్‌పోజల్ అయ్యేటట్లు మంత్రిగారు సహాయం చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా. ఇది టెక్నికల్ మేటర్. ఇటీవల తిమ్మారెడ్డిగారు పదేపదే కాన్ఫరెన్స్‌లు పెట్టటం, ఆ కాన్ఫరెన్స్‌లలో తాను అమెండ్‌మెంట్ తెస్తానని చెప్పటం జరుగుతున్నది. 11-ఎ, సెక్షన్‌లో, ఒకటి జూలై 45 కు పూర్వం ఎవరో సాగుబడి చేస్తున్నవారికి ఇవ్వాలనేది ఎపుడో అభాసీకాలంలో వ్రాసిన దానికి ఇంకా అట్లానే బూజుపట్టి వుంది. దున్నుకొనేవారందరు తమను తొలగించరు అని అనుకొంటుంటే, కలెక్టర్ అసైన్‌మెంట్ పాలసీ క్రింద వారిని తొలగిస్తున్నారు. వారు త్రిశంకుస్వర్గంలో వున్నారు. మంత్రిగారు తెచ్చే 11-ఎ కు, 15 కు అమెండ్‌మెంట్ ఎందుకు తొందరగా తీసుకురారు ? దానికి మీకు వున్న సాధకబాధకాలు

ఏమిటి ? దానికి మీ ప్రభుత్వ అధికారులు ఎందువల్ల అడ్డుపడుతున్నారు ? యాక్టులో లిమిటేషన్ ఉంది. ఆ లిమిటేషన్ ఎందుకు తీయరు ?

శ్రీ ఎ. మాధవరావు :— దానిలో వున్న బాధ ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇది గవర్నమెంట్. ఇది అనుకొన్నంత తొందరగా జరగదు.

Sri C. V. K. Rao :— I am taking serious objection to the Minister's answer. What are we here for ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మనం అంతా చేసే ప్రయత్నం అదే. ఇవి చాలా చిక్కులతో ఉంటాయి. లా డిపార్టుమెంట్ ఒకటి చెబుతుంది. అడ్వొకేట్ జనరల్ ఒకటి చెబుతారు. ప్రెసిడెంట్స్ ఒకటి చెబుతాయి. మిగతా స్టేట్స్ ఇంకో రకంగా చేస్తాయి. వీటన్నింటిని అనుసరించి ఒక పద్ధతికి తీసుకురావాలంటే కొంత టైమ్ పడుతుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— 5 నెలలలోనో, 6 నెలలలోనో, అని చెప్పండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఈ బరువు మీతో పంచుకొంటాను. కొన్ని రోజులలో మిమ్మల్ని ఆహ్వానిస్తాను. మీ అందరి సలహా ప్రకారం చేస్తాను.

శ్రీ ఆర్. మహానంద :— 7 మాసాల క్రితం మా రిప్రజెంటేషన్ విన్నారు. అక్కడ ఇబ్బంది పడుతున్న రైతులను పిల్చారు; ఆఫీసర్స్‌ను పిలిచారు. వారంతా చెప్పింది విన్నారు. మంత్రిగారు త్వరగా పరిష్కారం చేయాలి. లేకపోతే వారు కోర్టుకుపోయి నాశనం అవుతారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, (అమలాపురం) :— తిమ్మారెడ్డిగారు వేదికలపై పదేపదే రైతులు, రైతుల ఇబ్బందులు అని చెబుతూ ఉంటారు. కాని అసెంబ్లీలో చూస్తే ఆ తిమ్మారెడ్డిగారు వీరేనా. అని మాకు అనుమానం వస్తుంది. వారు చెబుతున్న స్పీచెస్‌కు, వారి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌కు ఎక్కడా కోఆర్డినేషన్ కనబడటం లేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నా ఆఫీసర్స్ అంతా రైతులే అయినట్లయితే నాకు ఇబ్బంది తక్కువగా ఉంటుంది. వీరిలో రైతుల పరిస్థితి అర్థం చేసుకోవాలంటే, ఆ అఫీసర్స్‌కూడ క్రొత్తగా చదువుకోటానికి కొంత కాలం పడుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :— మంత్రిగారు ఆఫీసర్స్‌ను తీసివేసి రైతులనే వేసుకోకూడదా ?

Smt. J. Iswari Bai, (Yellareddy) :— How many such estates were abolished in Telangana districts ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇది మరొక ప్రశ్నవేస్తే బాగుంటుంది.

ESTATES NOT YET TAKEN OVER

48—

*386 (2356) Q.—Sri R. Satyanarayana Raju (Narasapur) :— Will the hon. Minister for Revenue be pleased to state :

a) whether there are any estates not yet taken over by the Government for want of payment of compensation upto 28—2—70 under Estates Abolition Act in the State ; and

b) if so, the number of such villages and the amount of compensation to be paid?

a) whether there are any estates not yet taken over by the Government for want of payment of compensation upto 28-2-70 under Estates Abolition Act in the State ; and

b) if so, the number of such villages and the amount of compensation to be paid?

Sri P. Thimma Reddy :—

a) Sir,

The answer is in the negative.

b) Does not arise.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అబాలిషన్ యాక్టు ప్రకారం ఇంతవరకు స్వాధీనం కాబడనటువంటి గ్రామాలు ఏవైనా ఉన్నవా ? ఉంటే చెప్పండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఉన్నాయి. As on 30-6-1970 there are 81 estates yet to be notified and to be taken over by the Government. Out of the 81 estates to be notified, 35 estates are covered by appeals in the Civil Courts. The tenure of the remaining estates is pending examination with the Board of Revenue and Settlement Officers. Most of these cases relate to Cuddapah and Anantapur Districts which are Hista Srotriams. These Hista Srotriams were originally held to be in estates. All these cases have been reopened for tenure examination. The matter has been examined and the file has been sent to the Law Department separately. Besides the above 81 estates, thare are 14 estates already notified but not taken over by the Government due to the appeals preferred by the landholders against their notification. I will give here the breakup :—

Pending with the Board of Revenue ... 37 cases
They comprise of Anantapur, Cuddapah, Visakhapatnam and Srikakulam Districts.

Pending with the Settlement Officers ... 8 cases
comprising of Srikakulam, Guntur, Cuddapah and Ananthapur Districts.

Pending with the Estates Abolition Tribunals ... 14 cases
comprising of Srikakulam District.

Pending with tde High Court ... 15 cases
comprising of Srikakulam, Visakhapatnam, Kurnool and West Godavari Districts.

| | | |
|---|---|---|
| Pending with the Supreme Court | ... | 1 case |
| Pending with the Government Pleader comprising of Visakhapatnam & Guntur Districts. | ... | 5 cases |

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— ఇపుడు సుప్రీమ్‌కోర్టు, హైకోర్టులలో ఉన్నవి సరే. కాని రెవిన్యూబోర్డులో, సెటిల్‌మెంటు ఆఫీసులో అనేక సంవత్స రాలనుండి పెండింగులో ఉన్నవి సత్వరముగా పరిష్కారం చేయటానికి ఎందుకు పూనుకోరు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఎంత కాలంనుంచి ఉన్నదో నాకు తెలియదు. తెలుసు కొని, తొందరగా అయ్యే ప్రయత్నం చేస్తాను.

TAXES DUE FROM PORT TRUST, VISAKHAPATNAM

49—

*814 (2975) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

a) whether the Visakhapatnam Municipality has levied taxes on the Port Trust area ;

b) the amount of arrears pending collection now ; and

c) the action taken for collecting the arrears?

The Minister for Municipal Administration (Sri N. Chechu-rama Naidu) :—

a) Yes, Sir.

b) An amount of Rs. 35,58,192.08 towards arrears of Property tax is pending collection from the Port Trust, Visakhapatnam.

c) The matter has been taken up with the Government of India.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఈ బకాయిలు ఎప్పటినుండి ఉన్నవి ? ఇన్నాళ్ళనుండి వసూళ్లు కాకుండా పోవటానికి కారణం ఏమిటి ? వసూలు కావటానికి సత్వరమైన చర్యలు ప్రభుత్వం ఏమి తీసుకొంటున్నది ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— ఎరియర్స్ నాలుగు సంవత్సరాలకు సం బంధించినవి. ఇండియా గవర్నమెంట్‌వారు యీ టాక్సు వేయకూడదు అని ప్రొటెస్ట్ చేస్తున్నారు. పోర్ట్ ట్రస్ట్ చైర్‌మన్‌కూడ "మాకు ఎమినిటీస్ ప్రొవైడ్ చేయటంలేదు కాబట్టి మాపైన టాక్సు వేయటానికి వీలులేదు" అని ప్రొటెస్టు చేస్తు న్నారు. ఈ చట్టం ప్రకారం వారిపైన కూడ టాక్సు వేయవలసినదే. వారితో కరస్పాండెన్స్ జరుగుతున్నది. చీఫ్ మినిస్టర్‌గారు ప్రధాన మంత్రిగారికి లెటర్ వ్రాసినారు. అది కరస్పాండెన్స్‌లో ఉంది. వారి ఆర్డర్‌కోసం వెయిట్ చేస్తు న్నాము.

శ్రీ మాలే వెంకటనారాయణ :— ఈ విధంగా లక్షల రుపాయలు రావలసిన బకాయిలు ప్రతి మునిసిపాలిటీలోను ఉంది. ఆర్థికమాంద్యంతో అప్పులపాలైనవి 83 మునిసిపాలిటీలు ఉన్నవి. దానికోసం ఒక ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుచేసి ఆ బకాయిలు రాబట్టే పరిస్థితి చైర్‌మన్‌కుగాని, కౌన్సిల్‌కుగాని కలుగజేస్తారా ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— అన్ని మునిసిపాలిటీలలో లేదు. ఇది ప్రత్యేకంగా విశాఖ మునిసిపాలిటీలో ఉంది. ఇతరచోట్ల అటువంటి టాక్సు ఎరియర్స్ లేవు.

Dr. T. V. S. Chalapathi Rao :— Arears are over due from the Railway and from the State Government also Rs. 5.0 lakhs is overdue in Vijayawada.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— అటువంటిది స్టేటు గవర్నమెంటుకు పే చేయాలి.

## LOCATION OF THE OFFICE OF THE CHIEF INSPECTOR OF FACTORIES

54.—

*79 (2237) Q.—Sri Badri Vishal Pitti (Maharajgurj) :— Will the hon. Minister for Labour be pleased to state :

a) the name of the owner of the building in which the office of the Chief Inspector of Factories is located and

b) the date since which the said building was taken on rent and the amount of rent per month ?

The Minister for Information and Public Relations deputised the Minister for labour and answered the question (Sri A. Vasudewa Rao :—

a) Smt. Kanthana Ramanamma.

b) 2-1-1963—Rent at Rs. 1200/- p.m.

श्री बद्री विशाल पित्ती :- उन का और कोई मकान है क्या ?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇది తప్పితే ఇంకా ఏమీ ఇల్లు లేదు. ఇదే ఇంట్లో ఆఫీసులన్నీ ఉన్నాయి.

श्री बद्री विशाल पित्ती :- इस के अलावा उन का और कोई मकान है क्या।

శ్రీ ఎ. వాసుదేవరావు :— వారు ప్రశ్న అలా వేయలేదు.

श्री बद्री विशाल पित्ती :- वह सप्लिमेंटरी पूछ सकते हैं।

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇక్కడ మాకు ఏమీ ఇన్‌ఫర్మేషన్‌లేదు. ఆ ఇంటి ఓనర్ పేరు ఏమిటిని అడిగారు. రమణమ్మ, అని చెప్పాను. అద్దె ఎంత ఇస్తున్నారు, అన్నారు. 1200 రు.లు ఇస్తున్నారని చెప్పాను.

श्री बदरी विशाल पित्ती :- लेकिन यह सपलिमेंटरी तो पूछा जा सकता है।

శ్రీ ఎ. వాసుదేవరావు :— అటువంటి సప్లిమెంటరీలు ఎక్కడా అడగలేదు.

శ్రీ కె. గోవిందరావు :— విశాఖపట్నంలో బంజరులకు సంబంధించినటువంటి వారేనా యీ రమణమ్మగారు? ఇంకొకరా?

శ్రీ ఎ. వాసుదేవరావు ;— అదికూడ తెలియదు.

श्री बदरी विशाल पित्ती :- यह बिलडिंग कौन सी है कहाँ है।

श्री वासुदेव राव :- यह राक डील नाम की बिलडिंग है।

श्री बदरी विशाल पित्ती :- यह कहाँ है।

శ్రీ ఎ. వాసుదేవరావు :— అది సరిగా ఎక్కడ ఉన్నదో, ఇక్కడ వ్రాసిలేదు.

శ్రీ బి. నిరంజనరావు :— ఆమె అడ్రస్ చెప్పండి.

(జవాబులేదు).

REPORT OF THE BACKWARD CLASSES COMMISSION

55—

*677 (1999) Q. Sri C. V. K. Rao ;— Will the hon. Minister for Social Welfare be pleased to state :

Whether the report of the Backward Classes Commission was received by the Government and whether a copy of the same will be placed on the Table of the House ?

The Minister for Social welfare (Sri D. Perumallu) :—

Yes Sir,

Copies of the report have been despatched to all Members of the Legislature individually by post on 16-7-1970. Copies of the report are also placed in the Legislature Library for reference by the Members.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ ప్రశ్న నేను గత శాసనసభ సమావేశము ముందు వేశాను. క్రిందటి సమావేశములో బాక్‌వర్డు క్లాసెస్ కమీషన్ రిపోర్టు అందజేశారు. దానిపైన డిస్కషన్ చేశారు. మేము ఎపుడో ప్రశ్నలు

పంపిస్తే. ఇవుడు యీ విధంగా ప్రశ్నలు వస్తుంటే మేము ఏవిధంగా నిర్వహించ గలము ?

Should not the department apply its mind, Sir whether any question has got any relevance or not.

Mr. Deputy Speaker :— The question has not been answered in the previous session.

Sri C. V. K. Rao :— Already the Commissions' Report has been placed on the table of the House and discussed, and everything is over, The department should consider when the question should be answered in the proper way and at the proper time.

Mr. Deputy Speaker :— That is what you wanted to bring to my notice and I allowed it.

Answers to all other questions will be laid on the Table of the House.

(At this stage, many Members rose in their seats and demanded that Question No. 52 should be taken up).

Mr. Deputy Speaker :— Then, almost all questions will have to be covered.

Sri N. Ramachandra Reddi :— When the Members are so keen, it may be allowed.

Mr. Deputy Speaker :— The Members do not want to cover all the questions. If any Member wants a particular question to be covered, I have been allowing that question.

Sri N. Ramachandra Reddi :— If you do not allow it now, we have to raise it again in the zero hour. It does not solve the problem.

Mr. Deputy Speaker :— You solve my problem. When any Member asks me to take up a purticular question, I am taking it up. Now, it is not a matter of one question.

Sri N. Ramachandra Reddi :— What is the procedure and what is the discretion being exercised by the Speaker. The hon. Member also appoached you in your chambers and requested you to take up this question.

Mr. Deputy Speaker :— Then. let us take up all questions.

Sri N. Ramachandhra Reddi :— It is for you to adjust within the time. Otherwise, the last questions will always remain unanswered.

Mr. Deputy Speaker :— Let us agree not to put supplementaries.

Sri N. Ramachandra Reddi :— It is for the Chair to say.

Mr. Deputy Speaker :— The answers will be laid on the Table of the House. The Member wants the answer to be read. What difference does it make ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఒక సబ్మిషన్, సభ్యులు అడిగే ప్రతి ప్రశ్నకు, లేక ప్రసంగము మధ్యవచ్చే ప్రతి విషయానికీ ఒక రూలు, ఒక కన్వెన్షన్ అనేది వుండదనేది నేను ప్రత్యేకంగా మనవిజేయనక్కరలేదు. ప్రతిదానికీ ఒక కన్వెన్షన్ రూలు వుండదు. ఒకానొక విషయాన్నిబట్టి. సందర్భాన్నిబట్టి, సమస్య ప్రాముఖ్యతను బట్టి, అధ్యక్షులవారు ఒక్కొక్కసారి సభ్యులయొక్క అభిప్రాయాన్ని గమనించి, నాలుగు, అయిదు, పది నిముషాలు సమయం యిచ్చిన ఘటనలు వున్నవి. అలాంటి వందర్భాలలో యిది ఒకటి, ఈ కరెన్సీనోట్సు విషయం తమదృష్టికి వచ్చినప్పుడు, సభ్యులు యింతగా అడుగుతున్నప్పుడు, తమరు సభ్యుల అభిప్రాయాన్ని గమనించి ఆ అవకాశాన్ని తప్పకుండా తమరు యిస్తారని నేను ఆశిస్తున్నాను.

Mr. Deputy Speaker :— Then there will be discrimination. For instance, Sri C. Satyanarayana wants qn. No. 53 to be taken np.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ప్రతిదానికీ మీరు రూలు, డిస్క్రిషన్ అంటే లాభంలేదు, కాన్సెన్సస్ చూసి, సభ్యుల అభిప్రాయాన్ని గమనించి తమరు టైము యిస్తే బాగుంటుంది. దయచేసి యీ ప్రశ్నను ఎలవ్ చేయండి, ఉప ప్రశ్నలు వేయడానికి అవకాశం యివ్వండి.

Dr. T. V. S. Chalapathi Rao :— As you know, Sir, every rule has got an exception and every convention has got an exception. Kindly respect the concensus of the Opposition.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇటువంటి ముఖ్యమైన ప్రశ్నలు వచ్చినప్పుడు తమరు సభ్యుల అభిప్రాయాన్ని గమనించి అవకాశంయిస్తే యిందులో డిస్క్రిమినేషన్ జరిగిందని సభ్యులూ అనుకోనక్కరలేదు, తమరూ అనుకోనక్కరలేదు. ఈ కరెన్సీనోట్సు విషయం ప్రపంచానికంతటికీ సంబంధించిన విషయం.

Mr. Deputy Speaker :— But the hon. Member Sri R. Mahananda want supplementaries also to be asked.

Dr. T V. S. Chalapathi Rao :— The supplementaries may be restricted to one for every Member who wants to put a supplementary.

Sri M. Manick Rao :— This is a racket going on especially in our State and in other States also ; it has become an international subject now. We want to know who are the people behind this.

Mr. Deputy Speaker :— Let us not waste time on this. Now, the Home Minister will answer Question No. 52.

## SEIZING OF CURRENCY NOTES AT NEHRU NAGAR

52—

*5(1756) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Home be pleased to state :

(a) whether it is a fact that the Guntur Police have seized some trunk loads of currency at Nehru Nagar on 17-9-1969 ;

b) if so the total value of the seized notes and what are their denominations ;

c) whether the persons have been arrested ; and

d) if so, who are they and are they wanted in any other such forgery notes cases and other criminal offences ?

The Minister for Home (Sri J. Vengala Rao :—

a] The staff of Crime Branch C.I.D. Hyderabad with the assistance of local police seized two suit cases containing biscuit ticket bundles resembling five rupee notes on 21-9-1969 near Guntur Railway Station from [1] KakuS undararamaiah alias Sundararamireddi and [2] Dasari Kaladar.

b] The bundles seized have no value as they were only advertisement slips. They were sent to the Court.

c & d] The persons mentioned in clause [a] above are not wanted in any other counterfeit currency cases. They were arrested in connection with a murder case in Cr. No. X-467/69 Under Section 147, 148, 346, 418, 420 302, 307, 364, 344, 343, I.P.C. read with 120-B I.P.C. of Arundalpet Police Station of Guntur. All the accused in this case were acquitted by the Principal Sessions Judge, Guntur on 3-10-1970.

వీరిపైన కేసు పెట్టబడింది. గుంటూరు ప్రిన్సిపల్ జడ్జి యీ కేసులో వారందరిని ఎక్విట్ చేశారు. ఇప్పుడు హైకోర్టుకు అపీల్ చేయడానికి ఎగ్జామిన్ చేస్తున్నారు.

శ్రీ ఆర్. మహానంద:— ఈకాకు సుందరరామిరెడ్డి స్వగ్రామం ఏది?

శ్రీ జె. వెంగళరావు:— ఆయన స్వగ్రామం, పూర్వం మహానందగారు వున్న నెల్లూరుజిల్లాలోనే.

శ్రీ టి. వురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— ఊరి పేరు చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :— ఊరూ పేరూ నాకు నాకు తెలియదుగాని, నెల్లూరు జిల్లాలో ఆయనకు ఒక ఇల్లు వున్నదని ఇన్‌ఫర్‌మేషన్.

శ్రీ ఆర్. మహానంద :— 'పూర్వం మహానంద వున్న నెల్లూరుజిల్లా' అని అంటున్నారు. అసలు వీరు గవర్నమెంటు పార్టీకి చెందినవారు అంటున్నారు. మహానంద ఎప్పుడూ గవర్నమెంటు పార్టీకి వ్యతిరేకమే. వీరు గవర్నమెంటు పార్టీకి చెందినవారు అంటారు, దానిని మంత్రిగారు ఒప్పుకుంటారా?

శ్రీ జె. వెంగళరావు :— ఆ ఇన్‌ఫర్‌మేషన్ నావద్ద లేదు. ఏమైనా చెబితే చూస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— క్రిమినల్ కేసుకుపోయినదనుకోండి— ఇప్పుడు ఆ నోట్లకు సంబంధించిన కేసు అట్లాగే వుండాలి. ఇతర కేసెస్ . . . ఎక్విట్ చేశాము అన్నారు; అందువలన, యీ కేసు ఏమైనది; తరువాత కేసు పెట్టారా? మాని వేశారా? ఈ పట్టుకున్నవారంతా ఏమైనారు—యీ మనుషులు ఏమైనారు? నోట్లు ఏమైనవి? వాటి వాల్యూ ఎంత? ఆ నోట్లు ఎమైనవి? గవర్నమెంటు చేతిలో వున్ననా; కేసు పెట్టారా, మానుకున్నారా?

శ్రీ జె. వెంగళరావు :— నేను అన్సర్ చదివాను, వారు సరిగా వినలేదనుకుంటా. నోట్లు కావు అవి. దీనిలో ఒక చిన్న విషయం చెబుతాను, వారందరికి వున్న అనుమానం పోతుంది. ఈ నెల్లూరుజిల్లా దగ్గరనుంచి కృష్ణాజిల్లాదాకా యిలాంటి కొన్ని గాంగ్స్—ముఖ్యంగా కొంతమంది అమాయకులను చీట్ చేయడానికి కొన్ని గాంగ్స్ పనిచేస్తున్నవి యిప్పుడు. ఈ మధ్యనే, యిలాంటి సందర్భంలో ఒకదానిలో ట్రాప్‌చేసి, గుంటూరుజిల్లాలో రెండు ఎంబాసిడర్ కార్లు, కొంతమందిని పట్టుకున్నారు; ఆ కేసు కూడా యిన్వెస్టిగేషన్‌లో వున్నది. ఈ రకంగా తెలంగాణా జిల్లాలలో రాయలసీమ జిల్లాలనుంచి చాలామంది ఆమాయకులను తీసుకొచ్చి బెజవాడ, గుంటూరు, నెల్లూరులలో—యీ సుందరరామిరెడ్డి అనేటటువంటివాడు, వీరంతా—మోసం చేస్తున్నారు. దీనికొరకు, స్పెషల్‌గా సి. ఐ. డి—డిపార్టుమెంటు నుంచి దీనిని ఎంక్వయిరీ చేయమని నేను ఆర్డరు చేశాను. ఒక కేసు యిప్పుడు నడుస్తున్నది. ఈ మర్డర్ కేసు . . . . ఒక మనిషిని కూడా చంపేశారు దీనిలో . . . అందువల్ల థరోఎంక్వయిరీ జరుగుతున్నది. దీనిలో నోట్లుగాని మరే వ్యవహారమేమీలేదు. వేరేవిధంగా వారు మోసం చేయడానికి చూస్తున్నారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) :— ఈ దొంగనోట్లకు సంబంధించి ఎక్కడనో విజయవాడలోనో. నెల్లూరుజిల్లాలలోనూ జరగడమేకాదు, కర్నూలుజిల్లాలో నంద్యాల, ఆళ్లగడ్డ, కోయిలకుంట్ల తాలూకాలలో అక్కడి రైతులనే, అక్కడ వుండేవారే కొంతమంది, పోలీసు ఆఫీసర్సు కొంతమంది కలిసి, వారి దగ్గరనుండి డబ్బు తీసుకు రమ్మనడం, మళ్ళా వారే పట్టుకోవడం, చేయడం . . . యీ విధంగా మోసాలు జరుగుతున్నవి. దీనిపైన మినిస్టర్‌గారు విచారించి, కఠినమైన చర్యలు తీసుకోవడానికి వూనుకుంటారా?

శ్రీ జె. వెంగళరా :— తిమ్మారెడ్డిగారు నాకు అటువంటి ఇన్‌ఫర్మేషన్ పంపిస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

డాక్టర్ టి. వి; యస్. చలపతిరావు :— జిల్లా జడ్జిగారు ఆ కేసు ఎక్విట్ చేశారు అన్నారు. అంటే ప్రాసిక్యూషన్ తమ కేసును నిరూపించుకోలేకపోయినారా; విటినెస్ మారిపోయినారా; ఎందువలన కేసు ఫెయిల్ అయిందో మినిస్టర్‌గారు చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు :— చలపతిరావుగారు చాలా అనుభవంగలిగినవారు; ప్రాసిక్యూటర్ ఎంతబాగా వాదించినప్పటికి, జడ్జిగారు వారి అభిప్రాయం ప్రకారంగా చేస్తూ వుంటారు. దానిపైన ఆప్పీల్‌చేస్తే రైట్ గవర్నమెంట్‌కు వున్నది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— సాక్షులు ఎవరైనా తిరిగిపోయినారా? అని.

శ్రీ జె. వెంగళరావు :— నా వద్ద డిటెయిల్డ్‌గా ఆ సాక్షుల వ్యవహారం లేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— మొన్న సిద్దిపేట బై ఎలక్షన్‌లో రెండు రూపాయిల దొంగనోట్లు వాడినట్లుగా ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ జె. వెంగళరావు :— ఏమో, ఆయన కూడా అక్కడకు వచ్చారు. వారి దృష్టికి ఏమైనా వచ్చిందేమో, నా దృష్టికి రాలేదు.

శ్రీ వై. వెంకట్రావు :— మంత్రిగారికి వివరంగా యీ చీటింగ్ విషయం బాగా తెలిసినట్లుగా వున్నది, పదిరోజులక్రిందటనే—తెనాలిలో ఒక వాషర్‌మన్‌ను చీట్‌చేసి రు 2,500 లు తీసికెళ్లారు, చావలి గ్రామకాపురస్తుడు. చీటింగ్ చాలా ఎక్కువగా జరుగుతున్నది—హోల్‌సేలుగా. ఇది రెగ్యులర్ ఫీచర్‌గా వున్నట్లుగాకూడా కనబడుతున్నది. దీనిపైన తగు బందోబస్తుచేసి, చీటింగ్‌ను అరికట్టడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— వెంకట్రావుగారు చెప్పింది నిజమే. అది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దానికొరకు స్పెషల్ స్క్వాడ్స్ వేయడం జరిగింది. ఈ మధ్యనే గుంటూరులో ఒక హోటల్ యజమానిని చీట్ చేయడానికి ప్రయత్నిస్తే. ఆయన పోలీసులకు ఇన్‌ఫర్‌మేషన్ యిస్తే దానిని ట్రాప్‌చేశారు. రెండు ఎంబాసిడర్‌కార్స్ దొరికాయి. యీ గాంగ్ దొరికినది, దానిపైన ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ఇంకా మిగతావారినికూడా పట్టుకుంటున్నారు.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :— మంత్రిగారి సమాధానాన్నిబట్టి ఇది కేవలం నోట్ల ముద్రణ చేయిడంకాదు. చీటింగ్ అనేది అనుకోవచ్చునా? చీటింగ్ అయితే, దానిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి వీలు వున్నదా?

శ్రీ జె. వెంగళరావు :— దీనిలో రెండు బాపతులు వున్నవి. ఇది చీటింగ్ గాంగ్, రెండవ బాపతు ముద్రలువేసి సర్క్యులేట్ చేసే బాపతు. అలాంటివారు కూడా దొరికారు. కావలిలో దొరికారు. వారిపైన కన్‌విక్షన్ కూడా జరిగింది. కేసు పెట్టారు. ఇది ఒక బాపతు గాంగ్.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ దొంగనోట్లు ముద్రలువేసే గాంగ్స్ విచ్చలవిడిగా ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతున్నాయన్నారు. ఇందులో ఎంతమందని పట్టుకున్నారు? ఇంకా ఎంతమందిని పట్టుకోవలసివున్నదో చెప్పగలరా?

శ్రీ జె. వెంగళరావు :— నేను మనవి జేసాను. ఇదివరకు కావలిలో కూడా ఒక కేసు జరిగింది. దానిలో వారికి కన్విక్షన్ దొరికింది. ఇప్పుడు ఇటువంటి గాంగ్స్, యీ కాకి సుందరరామిరెడ్డి వంటివి . . . కొన్ని గుంటూరులో కూడా పట్టుకున్నారు. ఇంకా, సి. వి. కె. రావు గారు ఏమైనా ఇన్ఫర్మేషన్ యిస్తే పట్టుకుంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఈ జాలీ నోట్ల విషయం ప్రతిదినం పేపర్సులో వస్తూవున్నవి. దీనినిగూర్చి ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి ? రెండు రూపాయలు, అయిదు రూపాయల నోట్లు విచ్చలవిడిగా సర్క్యులేట్ అవుతున్నట్లుగా వస్తున్నది. దీనినిగూర్చి ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? మంత్రిగారే చెప్పారు గాంగ్స్ వున్నవని, నెల్లూరు టు విజయవాడ వరకు అని . . . ఇందులో ఎన్ని గాంగ్స్ వున్నవి ? ఎన్ని గాంగ్స్‌ను పట్టుకున్నారు ? వారికి ఏమి పనిష్మెంట్ యిచ్చారు ; ఆ విషయం ఏ దశలో వున్నదో చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :— నేను చెప్పాను. పనిష్మెంట్ యిచ్చేది ప్రభుత్వం చేతిలో లేదు. పనిష్మెంట్ కోర్టుస యిస్తాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఎంతమందికి పనిష్మెంట్ యిచ్చారు ?

శ్రీ జె. వెంగళరావు :— కావలిలో ఒక గాంగ్‌కి కన్విక్షన్ జరిగింది, అయిదారుగురికి, ఇంకా ఒకటి రెండు కేసెస్ నడుస్తున్నవి. ఇప్పుడు యీ గాంగ్ ఎక్విట్ కావడం జరిగింది. ఇప్పుడు హైకోర్టుకు వెడుతున్నారు. ఇంకా ఒకటి రెండు కేసెస్ నడుస్తున్నవి.

శ్రీ వై. వెంకట్రావు :— ఈ కేసెస్‌ను విచారించడానికి స్పెషల్‌గా ఒక ప్రాసిక్యూటర్‌ను వేస్తే బాగుంటుంది. మామూలు ప్రాసిక్యూటర్స్ అయితే కేసెస్ పోతున్నవి. స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను వేసే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— స్పెషల్ ప్రాసిక్యూటర్ ఎందుకు ; వున్న ప్రాసిక్యూటర్స్ చాలు, వారు బాగా చేస్తే.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, (భోనగిరి) :— మంత్రిగారు సమాధానం యిస్తూ చెప్పారు, తెలంగాణా, రాయలసీమ వారిని తీసికెళ్ళి ఆ గుంటూరు, కృష్ణా జిల్లాలలో చీటింగ్ ఎక్కువగా చేస్తున్నారు, అన్నారు. అయితే, గుంటూరు, కృష్ణా జిల్లాలకు ఆ ప్రాముఖ్యత వున్నదా ? చీటింగ్‌కు, అనేది ఒక పాయింట్. భారత దేశంలో కూడా చీటింగ్‌లో ఆ ప్రాంతమే ప్రముఖపాత్ర వహిస్తున్నదని రికార్డు వున్నట్లుగా వున్నది, హోం మినిస్టర్‌గారు చెబుతారా ?

Dr. T. V. S. Chalapathi Rao :— I raise a very strong objection to say that cheating is more prominent in those Districts. Let the member withdraw : what he has said is highly objectionable. I am insisting on my request that it is not open to him

to attribute cheating to those two districts. If it is there, it is everywhere; if it is not there, it is nowhere. I once again request you to ask the member to withdraw what he has said. Let this not create commotion in the House. With due respect to the Chair, I beg to request you to call upon the member to withdraw or if he refuses to withdraw get it expunged.

శ్రీ కె. రామనాథం :— కొండా లక్ష్మణ్‌గారిని కానీ వారి జిల్లాను గురించి గానీ అభ్యంతరకరంగా మాట్లాడడం మా ఉద్దేశం కాదు. కాని వారిప్పుడు మాట్లాడినది మాత్రం చాలా అబ్జక్షనబుల్. వారు వెంటనే విత్‌డ్రా చేసుకోవడం మర్యాదగా వుంటుంది. అది జరగకపోతే మీరు వారు చెప్పినదానిని ఎక్స్‌పంజ్ చేయాలి. కాని యీ సభలో ఒక జిల్లాను గురించి కాని, ఒక వ్యక్తిని గురించి కాని అపాదన చేసి మాట్లాడడం హైలీ అబ్జక్షనబుల్ అవుతుంది. ఈ పరిస్థితినినుంచి మీరు ప్రొటెక్ట్ చేయాలి.

Sri C. V. K. Rao :— I want to know from which District Mr. Lakshman Bapujee hails ?

Dr. T. V. S. Chalapathi Rao :— It has a deep implication. It must be withdrawn or you must be pleased to get it expunged.

శ్రీ టి. ఎస్. మూర్తి, (వరంగల్) :— ఇది కొండా లక్ష్మణ్‌గారు వారంతట వారు చెప్పినది కాదు. మంత్రిగారిచ్చిన జవాబుమీద వారడిగిన ప్రశ్న కాబట్టి . . .

శ్రీ సి. వి. కె. రావు :— మూర్తిగారు కూడా కొండా లక్ష్మణ్ బాపుజీ గారితో ఏకమవుతున్నారు. దీనికి మేము అంగీకరించదలచుకోలేదు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపుజీ :— నేను నా ప్రశ్నలో ఉపయోగించిన శబ్దాలనే మంత్రిగారు వారి సమాధానంలో ఉపయోగించారు. మంత్రిగారు చెప్పిన జవాబు ఆ రికార్డు తీసి చూడండి, వారు ఆ శబ్దాలను వాడకపోతే నేను విత్‌డ్రా చేసుకుంటాను. కాని అదే శబ్దాలను మంత్రిగారు వాడినప్పుడు లేని రోషం, నేను అనే శబ్దాలను వాడినప్పుడు యీ సభ్యులకు రోషం వచ్చిందా ?

డాక్టర్ టి, వి. ఎస్. చలపతిరావు :— శబ్దాలు అవే అయినా మంత్రిగారు వాడినతీరు వేరు. ఇప్పుడు కొండా లక్ష్మణ్ బాపుజీగారు వాడిన తీరువేరు. మంత్రిగారు యీ పదాలను యిట్లా వాడితే నేను చెప్పేది వారికి కూడా వర్తిస్తుంది. మాకు వారిద్దరి మధ్యన డిస్క్రిమినేషన్ లేదు.

Offence is an offence whether it is from the Minister or any hon. Member.

శ్రీ కె. రామనాథం :— అది మంత్రిగారన్నా మాజీ మంత్రిగారన్నా అబ్జక్షనబులే కాబట్టి ఎక్స్‌పంజ్ చేయవలసి వుంటుంది.

శ్రీ కె. బుచ్చిరాయుడు, (కొవ్వూరు) :— కొండా లక్ష్మణ్ బాపుజీగారు చాలా ఎక్స్‌పీరియన్సు వున్న సభ్యులు. పెద్దవారు. ఒకవేళ మంత్రిగారు అన్నా వారు అనుభవజ్ఞులైవుండి అదే మాటలు ఎందుకు రిపీట్ చేయాలి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారు చెబితే అది మహామంత్రం కాదు, పాత మంత్రిగారు చెబితే మంచి మంత్రం కాకుండా పోదు. అసలు ఆ మాటలు చెప్పడములోనే పొరపాటు ఉన్నది. వారు గుంటూరులో యిక్కడనుంచి తీసుకు వచ్చి. చీట్ చేశారని చెప్పారు. అందులో కొంత యిన్ఫరెన్సు వున్నా ఎక్స్పంజ్ కాలేదు. కానీ లక్ష్మణ్ బాపుజీగారు చెప్పినప్పుడు దానిని కొంచెం ఎక్స్టెండ్ చేసి చెప్పేటప్పటికి ఆ చీటింగ్ ప్రభావం కనిపించింది. బహుశః ఒక జిల్లాను. ఒక వ్యక్తిని- పర్టిక్యులరైజ్ చేసి ఆ జిల్లాను, ఆ ప్రాంతాన్ని గురించి- వారు దొంగలు అనేమాట అనడం వారి ఉద్దేశం కాదని నేననుకుంటాను. అందువల్ల వారు విత్డ్రా చేసుకోవాలనీ, మంత్రిగారు కూడా ఆ ఉద్దేశంతో చెప్పినట్లయితే వారు విత్డ్రా . . . నేను వారు చెప్పినదీ వీరు చెప్పినదీ, యిద్దరు చెప్పినదీ కూడా విన్నాను. అక్కడ వారినీ, యిక్కడి వారినీ తీసుకువచ్చి చీట్ చేస్తున్నారన్నారు. తిమ్మారెడ్డిగారిపేరు కూడా చెప్పారు. అక్కడనుంచీ యిక్కడనుంచీ తెచ్చినవారితో మా ఊళ్ళలో కూడా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. అదంతా చేర్చి కాన్సెంట్రేట్ చేసి కొండా లక్ష్మణ్‌గారు చెప్పేటప్పటికి, మాకు కూడా బాధగానే వుంటుంది. కాబట్టి అది వారి ఉద్దేశం కాదనీ, కాబట్టి విత్డ్రా చేయడం లేక ఎక్స్పంజ్ చేయడంకాని చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :— Mr. Lakshman Bapujee, please respect the wishes of the members, if you do not mean any aspersion.

Sri Konda Laxman Bapujee :— I have not passed any remark against any person or persons in general. I will be the last person to withdraw, when there is nothing wrong in what I have said. All that I wanted is only information from the hon. Minister. Please refer to the words or language that the Minister has used and also refer to what I have said.

శ్రీ కె. మునుస్వామి :— అక్కడ వ్యాపారరీత్యా, ధనమున్నదని అమాయకులైన ఆంధ్రులను యితర ప్రాంతాలనుంచి వచ్చినవారు దొంగ వస్తువులను తెచ్చి చీట్ చేస్తున్నారు. గుంటూరుజిల్లా. కృష్ణాజిల్లాలు వ్యాపారస్థలాలు, అది డబ్బు వున్న ప్రాంతం కాబట్టి యితరచోట్ల నుంచి వచ్చి అక్కడ చీట్ చేస్తున్నారు కానీ అక్కడివారు చేయడం కాదిది. ఇది అందరూ గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య, (చీరాల) :— లక్ష్మణ్ బాపుజీగారు మొదటిలో మాట్లాడినది ఒకటి, వారు మంత్రిగారు చెప్పినది సరిగా అర్థం చేసుకొని మాట్లాడ లేదు. ఎక్కడనుంచో నెల్లూరునుంచి ఎవరో వచ్చి విజయవాడ ప్రాంతములోనూ, గుంటూరు ప్రాంతములోనూ చీట్ చేశారని చెప్పినదానిని, అట్లా చెప్పినంత మాత్రం చేత ఆ ప్రాంతవాసులందరూ అటువంటివారని కాదు. కానీ వీరు చెప్పడంలో ఆ ప్రాంతాన్ని అన్నప్పుడు ఆ ప్రాంతం అంటే అక్కడ మనుషులుంటారు, ఆ ప్రాంత మంటె మట్టికాదు, అది ప్రాంతానికి వర్తిస్తుంది తప్ప మనుషులకు వర్తించదన్నచే ఆ

ప్రాంతంలో మట్టికి వర్తిస్తుందా ? ఆ ప్రాంతంలోని మనుషులకే వర్తిస్తుందా ? ఆ ప్రాంతములో చీటింగు వున్నదంటే అది న్యాయం కాదనీ, వారందరికీ అపాదించడం అవుతుందనీ, లక్ష్మణ్ బాపుజీగారు తిరిగి ఎక్స్ప్లయిన్ చేయడంలో అదే పునరుద్ఘాటన చేశానంటున్నారు తప్ప, వారు కొంత అదనంగా కూడా చెప్పారనిపిస్తున్నది. వారు అ ప్రాంతాన్ని గురించి చెప్పాను తప్ప మనుషులను గురించి కాదు అంటే పట్టి మట్టిలో అది జరగదు, అది మనుషులకు సంబంధించినదే. దొంగలనేవారూ, దోపిడీదారులు. హత్యలు చేసేవారూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ వున్నారు. అంత మాత్రం చేత ప్రతి జిల్లాలోవున్న ప్రజలందరూ చెడ్డవారని కాని, చీటింగుకు అది ప్రత్యేక ప్రాంతమని కాని అపాదించడం న్యాయం కాదు. లక్ష్మణ్ బాపుజీగారు కూడా మొత్తం రాష్ట్రంలో ఒక భాగం, అందువల్ల వారి జిల్లాలకు అది వర్తించదని, యీ జిల్లాలకే వర్తిస్తుందనే భావంగా చెప్పడం మంచిది కాదు. కాబట్టి వారు దానిని విత్డ్రా చేసుకోవడం చాలా సముచితంగా వుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామనాధం :— ఆ ప్రాంతాలవారు మోసపోవడమే కాకుండా ఆ ప్రాంతానికి చీటింగు పేరు అపాదించడం అసభ్యంగా వున్నది. మోసాలకు గురైన వారే వారు.

శ్రీ సి. జంగారెడ్డి :— వారు చెప్పినదానికి మంత్రిగారి సమాధానం విన్న తరువాత ఎవరైనా ఏమైనా మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— చీటింగు జరగడం, చాలా మంది అమాయకులు మోసపోవడమనే విషయాలు వచ్చాయి. అమాయకులను తెచ్చి కొంతమంది చీట్స్ యీ పని చేస్తున్నారని మంత్రిగారి సమాధానంలో వచ్చింది. మంత్రిగారు సమాధానం చెబుతూ నెల్లూరు, కృష్ణా, గుంటూరు ప్రాంతాలలో చీట్ చేసేవారు అమాయకులైన తెలంగాణా, రాయలసీమవారని అనడంవల్ల దానిని కొండా లక్ష్మణ్ బాపుజీగారు విశదీకరించి వివరణ చెప్పడంలో యిదంతా వచ్చింది. మంత్రిగారి సమాధానంలో కూడా యీ ప్రాంతం వారు చీట్, ఆ ప్రాంతం అమాయకులనే పద్ధతి, లక్ష్మణ్ బాపుజీగారి వివరణ. యీ రెంటినీ కూడా ఎక్స్పంజ్ చేయడం మంచిది.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ (ఏలూరు) :— చాలా అభ్యంతరకరమైనది ఏమిటంటే అఖిలభారత స్థాయిలోకూడా ఆ ప్రాంతంవారు ఛీట్స్ అనే మాట వాడారు, అది చాలా అబ్జెక్షనబుల్. దానిని విత్డ్రా చేసుకోవాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— రాజేశ్వరరావుగారు చెప్పిన సలహాను అంగీకరించి ఎక్స్పంజ్చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. లక్ష్మన్ బాపూజీ :— ఏదో ఎమోషన్లో మాట్లాడుతున్నారు కాని ఎక్స్పంజ్ చేయవలసిందేమీలేదు. నేను చెప్పింది—

(అనేకమంది సభ్యులు లేచి మాట్లాడారు.)

శ్రీ వై. వెంకట్రావు :— గుంటూరుజిల్లావారు ఛీట్స్ అంటే ఎట్లా? అది అభ్యంతరకరమైనది.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :— నేను అనలేదు.

శ్రీ కె. రామనాధం :— అనకపోతే తీసివేయడానికి అభ్యంతరం ఎందుకు?

శ్రీ సి. వి. కె. రావు :— దీనిని అంతను ఎక్స్‌పంజ్ చేయండి. That is the only method.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :— కేసు అంతా చూచికాని ఏ కోర్టులోనూ ఏమీ చేయరు.

Mr. Deputy Speaker :— I have heard the hon. Members. I will call for the records and go through them and announce my decision in the House later on.

Sri M. Manick Rao (Thander) :— I want to put a supplementary Sir. This is not the only case. These things are going on for several months and in several other Districts. Not with particular reference to this District, my charge is there are some belonging to the ruling party involved in these cases ; some officers also are involved and some others too are involved. May I ask why not a judicial committee be appointed to see from which district these people are coming, how many people are arrested, in what districts they are operating, and what is the result of investigations so far made, and what is it that the Government is going to do in future. People in small villages are also being agitated by these things. We want to know who are all involved in these things—the Minister or the Opposition Members. I want a reply from the Government.

శ్రీ జె. వెంగళరావు :— నేను ఇదివరకే చెప్పాను. దీని విషయంలో థరో ఇంక్వైరీ జరుగుతోంది. అందులో మినిస్టర్లు ఉన్నా ఏవరున్నా అందరిపైన సమానంగా చర్య తీసుకుంటారు.

Sri M. Manick Rao :— I want a judicial committee to be appointed to probe into these cases, but not a departmental enquiry.

Sri J. Vengal Rao :— Not necessary.

## POSTING OF 'A' CLASS PRACTITIONERS IN RURAL AYURVEDIC DISPENSARIES

50—

*686 (2032) Q.—Sri A. Madhava Rao:— Will the hon. Minister for Health and Medical be pleased to state :

a] whether it is a fact that the Director of Indian Medicine has been asking conditionally the Panchayats or Panchayat Samithis while sanctioning the opening of non-subsidised Rural Ayurvedic Dispensaries to post only 'A' Class Practitioners ;

b] what is the reason to put the condition, which prevents to open the Dispensaries in case the 'A' Class Practitioners are not available on meagre subsidy,

c] whether the Government are aware of the fact that some dispensaries are closed for want of 'A' Class Doctors ; after the retirement of the 'B' Class Rural Medical Practitioners ; and

d] if so, why cannot the Government permit the appointment of 'B' Class persons since most of the dispensaries are manned by the 'B' Class Doctors in the state ?

THE MINISTER FOR HEALTH, HOUSING AND MUNICIPAL ADMINISTRATION
(Sri Mohd. Ibrahim Ali Ansari)

a] Yes Sir,

b] The object of putting the condition is to secure the services of fully qualified practitioners to man the dispensaries to provide employment opportunities to the candidates with Class 'A' registration. and to meet the general complaint of qualified practitioners that even when 'A' Class Practitioners or those with 'A' Class status are available, the Panchayat Samithis prefer the employment of 'B' Class Practitioner.

c] This has not been brought to the notice of the Government and there is no occassion for this as the appointment of 'B' Class Practitioners is permitted whenever the Zilla Parishads certify that 'A' Class or 'A' Class status practitioners are not available.

c] The Government has been permitting the Zilla Parishad and Panchayat samithis to appoint 'B' Class Practitioners, when they establish the dearth of qualified candidates with 'A' Class registration or with 'A' Class status.

RECOGNITON OF 'B' CLASS DIPLOMAS
IN AYURVEDA

51—
*586 (792) Q.—Sri A Madhava Rao :— Will the hon. Minister for Health and Medical be pleased to state :

a] what are the [b] class diplomas recognised under G. O. [Ms] No. 617, Health, dated 6-3-1961 ;

b] whether it is a fact that the proposed Bill 1967 for the merger of the two Regional Indian Medicine Boards, and also the Central Council of Indian Medicine Bill 1968 do not have classification of practitioners ;

c] who are the 'B' Class diploma holders to whom the House Physician Training is proposed ; [copy of the

Government Memo No. 1656-II/67-3 Health, dated 5-2-1968 and the copy of the G. O. Ms. No. 617, Health, dated 6-3-1961 may be placed on the table] ;

d] how many of the employees and how many of the unemployed 'B' class persons underwent the House Physician Training from May 1968 to date ;

e] how many of the unemployed 'B' class House Physicianship completed persons, employed from out of the list of candidates selected by the Special Officer are appointed by the concerned Zilla Parishads without including them in their panel during the period May, 1968 to-date ;

f] whether it is a fact that the diploma recognised for Indian Medicine Subordinate Service, are having Regional Language media in the Ayurvedic subjects ;

g] what is the difference between the Ayurvedacharya and Vaidayacharya of the All India Ayurveda Vidyapeeth Delhi ; and

h] whether the All India Ayurveda Vidyapeeth Delhi did ever represent to the Hon'ble Minister for Health and the concerned departmental authorities from 1964 to explain the difference between their Ayurvedacharya and Vaidyacharya ; if so, at what stage it is ?

THE MINISTER FOR HEALTH, HOUSING AND MUNICIPAL ADMINISTRATION
(Sri Mohd. Ibrahim Ali Ansari)

a] The diplomas issued by the following institutions have been recognised as 'B' Class.

1] Sri Venkateswara Ayurveda Kalasala, Vijayawada.

2] Sri Rama Mohan Ayurvedic College, Guntur.

3] All India Ayurved Vidyapeeth, Mahalaxmi Market, Delhi.

4] Andhra Ayurved Parishad, Vijayawada.

b] Yes, Sir.

c] The diplomaholders from Sri Rama Mohan Rangachari Ayurvedic College, Guntur and Sri Venkateswara Ayurvedic College, Vijayawada (Copies of Government Memorandum No. 1656-112/67-3, Health dated 5-2'-68 and G.O. Ms. No. 617, Health, dated 6-3-1961 are placed on the Table of the House.

d] So far three batches of institutionally trained 'B' Class practitioners consisting of 25 each in two batches and 30 in one batch have completed the training.

e] 26 in all.

f] In Government Ayurvedic College at Hyderabad, the medium of instruction is in Telugu and Hindi.

g] The difference is in the medium of examination.
For Ayurveda Acharya the medium is Sanskrit;
For Vaidyacharya the medium is in regional language.

h] Yes, Sir. It is under examination of the Government.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO CLAUSE 'C' OF L.A.Q. No. 792 (STARRED) [*51]

*Copy of*:

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Indian Medicine Department—Board for Ayurveda—Recognition of Diploma issued by certain Ayurvedic Colleges—Orders —Issued.

HEALTTH, HOUSING AND MUNICIPAL ADMINISTRATION DEPARTMENT.

*G.O. (Ms) No. 617, Health.* *Dated the 6th March, 1961.*

Read the following :—

From the Registrar, Boards for Ayurveda and Homoeopathy—Letter No. 5255 Bds (A & H)/60, dated 5-3-1960.

From the Registrer, Bds. (A & H)., Lr. No. 5255-Bds. (A & H) 60, dated 17-8-1960.

From the Special Officer, Indian Medicine Department Lr No. 27488-G3/59-5, dated 15-9-1960.

From the Registrar Boards for Ayurveda and Homeopathy—Letter No. 5255-Bds. (A & H)/6 0, dated 10-1-1961.

*Order*:

The Government accept the recommendation of the Board for Ayurveda, that the diplomas issued by the following institutions be treated as equivalent to the certificates issued by the Board for Ayurveda under Section 27(1)(c) of the Andhra Ayurvedic and Homoepathic Medical Practitioners Registration Act, 1956.

1] Sri Venkateswara Ayurveda Kalasala, Vijayawada.

2] Sree Rama Mohana Ayurveda Kalasala, Guntur.

3] All India Ayurveda Vidya Peet, Mahalaxmi Market, Delhi.

4] Andhra Ayurveda Parshad, Vijayawada.

By order and in the name of the Governor of Andhra Pradesh)

Akbar Nawaz Jung,
Deputy Secretary to Government.

*Copy of*

GOVERNMENT OF ANDHRA PRADESH

HEALTH, HOUSING AND MUNICIPAL ADMINISTRATION DEPARTMENT.

Memorandum No. 1656-112/67-3/Health, dated : 5-2-1968,

Sub : Proceedings of the meeting held by Minister (Health and Medical) in his chambers on 3-5-1967 with Secretary, (Health, Housing and Municipal Administration) and Special Officer, Indian Medicine Department.

Ref : From the Special Officer, Indian Medicine Department-Letter No. 19712/C1/67, dated 14-7-1967.

The Government have examined the remarks sent by the Special Officer, Indian Medicine Department in his letter cited, and pass the following orders :—

*Item* [*I*] : *Question of giving clinical training to B Class Practitioners.*

The 'B' Class diploma holders should be posted for House Physicianship to Government Ayurvedic Hospital, Hyderabad in suitable batches of 25 per year, to undergo House Physicianship for one year, with bed side clinical training. On completion of which they will be made eligible for appointment as Medical Officers on a regular basis in the subsidised and non-subsidised, Panchayat Samithi Dispensaries in the local bodies, with a specific provision that these 'B' class Diploma holders on completion of the House Physicianship, cannot be treated on par with the graduates of Government Ayurvedic College and Nizamia Tibbi College, Hyderabad for purposes of appointment in Government Service.

2] The Government direct that during the period of training of House Physicianship the diploma holders could not get any allowances.

*Item* [2] : ***We should not have too many syllabi in the State and changes to be introduced in the Svddha syllabus.***

The Government agree with the remarks of the Special Officer, Indian Medicine Department.

*Item* [3] : *Expansion of the Herbarium and to be attached to Research.*

In view of the reasons stated in his letter cited, the Special Officer, Indian Medicine Department is requested to state, why a place like Srisailam should not be selected which is known to to contain many more herbs in the vicinity.

He is also requested to state whether there is any self-contained scheme for a herbarium.

*Item* [*4*] : ***Publication of valuable manuscripts*** :

As suggested by the Special Officer, Indian Medicine Department in the Government direct that the Principals of Government Ayurvedic College and Nizamia Tibbi College, Hyderabad be nominated to take up the Research on the availability of ancient manuscripts on Ayurveda and their usefulness for publication and to draft suitable schemes.

*Item* [5] : ***Providing of facilities of treatment in all systems so that the different system m ay progress under healthy competitive basis.***

Orders will be issued separately to select places for the establishment of Primary Health Centres, where no dispensary of Indian Medicine exists.

*Item* ]6] : ***Research Projects in progress in the Indian Medicine Department.***

As there is a proposal under consideration by the Government of India to establish a Drug Research Centre at Hyderabad no action is necessary.

LOAN TO TEXTILE MILL AT AMADALAVALASA, SRIKAKULAM DIST.

53—

*280 (1650) Q.—Sri Ch. Satyanarayana (Ponduru) :— Will the hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state :

a) whether the Government has sanctioned any assistance or loan to the Textile Mill at Amadalavalasa in Srikakulam District ; and

b) if so, when the Textile Mill will start functioning ?

A :—

a) No Sir,

b) Does not arise.

RETRENCHMENT IN CIVIL SUPPLIES DEPARTMENT

56—

*945 (1456-N) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Civil Supplies be pleased to state :

a) whether it is a fact that nearly 450 people of various cadres in Civil Supplies Department are going to be retrenched due to abolition of checkposts, producer's Levy and Miller's Levy and Rationing in Visakhapatnam and Hyderabad from 1-4-1970 ; and

b) if so, which are the posts to be abolished (category-wise) ;

c) will they all be absorbed in other Departments without ousting anybody ; and

d) whether the seniority of all these will not be affected for future promotions ?

A:—

a) Due to reconstitution of State into two food blocks, abolition of rationing and relaxation of procurement schemes, 904 posts of various cadres have been abolished with effect from 31-5-1950.

b) Statements are placed on the Table of the House.

c) Out of 904 posts, 750 personnel were repatriated to their Departments and 93 persons were absorbed in other Departments and 61 persons are yet to be absorbed. The Government propose to find alternative employment for all the members of staff rendered surplus.

d) The persons who are repatriated their parent departments will maintain their seniority in their parent departments and others who are absorbed in other departments were appointed on purely temporary basis under 10 (a) (i) in Rationing Department. Hence, the question of maintaining their seniority does not arise.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE VIDE ANSWER TO (b) L. A. Q. No. 1456-N. [56]

ABSTRACT.

| Sl. No. | Name of Scheme | Previous sanctioned strength | No. of posts retained under revised set up. | No. of posts disbanded | No. of persons repatriated | No. of persons found surplus | No. of persons absorbed | No. of persons yet to be absorbed. | Remarks. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | Rationing | 356 | 64 | 292 | 138 | 154 | 93 | 61 | |
| 2. | Enforcement | 423 | 191 | 232 | 232 | — | — | — | |
| 3. | Procurement | 411 | 251 | 160 | 160 | — | — | — | |
| 4. | Checkposts | 535 | 315 | 220 | 220 | — | — | — | |
| | Total : | 1,725 | 821 | 904 | 750 | 154 | 93 | 61 | |

## APPENDIX — II.

| Sl. No. | Category of Posts. | Previous sanctioned strength | | | No. of posts retained under revised set up. | | | No. of posts disbanded | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Twin cities. | Vizag. | Total | Twin cities | Vizag | Total | Twin cities | Vizag | Total |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1. | Rationing Officers | 2 | 1 | 3 | 1 | — | 1 | 1 | 1 | 2 |
| 2. | Asst. Rationing Officers | 10 | 3 | 13 | 3 | 1 | 4 | 7 | 2 | 9 |
| 3. | Superintendents | 4 | — | 4 | 2 | — | 2 | 2 | — | 2 |
| 4. | Dy. Tahsildars | 3 | 1 | 4 | — | — | — | 3 | 1 | 4 |
| 5. | Statistical Assistants | 1 | — | 1 | — | — | — | 1 | — | 1 |
| 6. | Upper Division Clerks | 22 | 8 | 30 | 6 | 2 | 8 | 16 | 6 | 22 |
| 7. | Upper Division Chesking Inspectors | 50 | 15 | 65 | — | — | — | 50 | 15 | 65 |
| 8. | L. D. Clerks | 52 | 16 | 68 | 10 | 2 | 12 | 42 | 14 | 56 |
| 9. | L. D. Inspectors | 30 | 9 | 39 | 10 | 4 | 14 | 20 | 5 | 25 |
| 10. | Typists | 16 | 4 | 20 | 2 | 1 | 3 | 14 | 3 | 17 |
| 11. | Drivers | 4 | 1 | 5 | 1 | 1 | 2 | 3 | — | 3 |
| 12. | Roneo Operators | 13 | 2 | 15 | 1 | — | 1 | 12 | 2 | 14 |
| 13. | Peons | 57 | 16 | 73 | 10 | 4 | 14 | 47 | 12 | 59 |
| 14. | Watchmen | 13 | 3 | 16 | 3 | — | 3 | 10 | 3 | 13 |
| | Total : | 277 | 79 | 356 | 49 | 15 | 64 | 228 | 64 | 292 |

| No. of persons repatriated | | | No. of persons found surplus | | | No. of persons absorbed | | | No. of persons yet to be absorbed | | | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Twin cities | Vizag | Total | Twin cities | Vizag | Total | Twin cities | Vizag | Total | Twin cities | Vizag | Total | |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 1 | 1 | 2 | — | — | — | — | — | — | — | — | — | |
| [illegible] | 2 | 9 | — | — | — | — | — | — | — | — | — | |
| 2 | — | 2 | — | — | — | — | — | — | — | — | — | |
| 3 | 1 | 4 | — | — | — | — | — | — | — | — | — | |
| 1 | — | 1 | — | — | — | — | — | — | — | — | — | |
| 14 | 6 | 20 | 2 | — | 2 | 2 | — | 2 | — | — | — | |
| 50 | 8 | 58 | — | 7 | 7 | 7 | 7 | — | — | — | — | |
| — | 14 | 14 | 42 | — | 42 | 34 | — | 34 | 8 | — | 8 | |
| 1 | 5 | 6 | 19 | — | 19 | 19 | — | 19 | — | — | — | |
| 2 | 3 | 5 | 12 | — | 12 | 12 | — | 12 | — | — | — | |
| — | — | — | 3 | — | 3 | 1 | — | 1 | 2 | — | 2 | |
| — | 2 | 2 | 12 | — | 12 | 2 | — | 2 | 10 | — | 10 | |
| — | 12 | 12 | 47 | — | 47 | 16 | — | 16 | 31 | — | 31 | |
| — | 3 | 3 | 10 | — | 10 | — | — | — | 10 | — | 10 | |
| 18 | 56 | 138 | 147 | 7 | 154 | 86 | 7 | 93 | 61 | — | 61 | |

## APPENDIX — III.

### ENFORCEMENT SCHEME.

| Sl, No. | Category | Previous sanctioned strength. | No. of posts retained under revised set up | No. of posts disbanded | No. of persons repatriated | No. of persons found surplus | No. of persons absorbed | No. of persons yet to be absorbed | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | Dist. Supply Officers (Dy. Collectors) | 20 | 2 | 18 | 18 | — | — | — | |
| 2. | Tahsildars | 11 | 21 | — | — | — | — | — | (10) new posts have been created |
| 3. | Deputy Tahsildars | 24 | — | 24 | 24 | — | — | — | |
| 4. | Upper Division Clerks | 208 | 42 | 166 | 166 | — | — | — | |
| 5. | Lower Division Clerks | 53 | 42 | 11 | 11 | — | — | — | |
| 6. | Typists | 31 | 21 | 10 | 10 | — | — | — | |
| 7. | Jeep Drivers | 20 | 21 | — | — | — | — | — | (1) new post has been created |
| 8. | Peons | 56 | 42 | 14 | 14 | — | — | — | |

## APPENDIX — IV.

### PROCUREMENT SCHEME

| Sl. No. | Category | Previous sanctioned strength | No. of posts retained under revised set up | No. of posts disbanded | No. of persons repatriated | No. of persons found surplus | No. of persons absorbed | No. of persons yet to be absored | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | Grain Purchasing Officers (Dy. Collectors) | 3 | 3 | 2 | 2 | — | — | — | |
| 2. | Assistant Grain Purchasing Officers (Tahsildars) | 21 | 11 | 10 | 10 | — | — | — | |
| 3. | Grain Purchasing Assistants (Deputy Tahsildars) | 50 | 22 | 28 | 28 | — | — | — | |
| 4. | Upper Division Clerks | 114 | 78 | 36 | 36 | — | — | — | |
| 5. | Lower Division Clerks | 29 | 20 | 9 | 9 | — | — | — | |
| 6. | Typists | 12 | 8 | 4 | 4 | — | — | — | |
| 7. | Jeep Drivers | 6 | 4 | 2 | 2 | — | — | — | |
| 8. | Peons | 174 | 105 | 69 | 69 | — | — | — | |
| | Total : | 409 | 251 | 160 | 160 | — | — | — | |

## APPENDIX — V.
### CHECKPOSTS SCHEME.

| Sl. No. | Category | Previous sanctioned strength | No. of posts retained under revised set up. | No. of posts disbanded | No. of persons repatriated | No. of persons found surplus | No. of persons absorbed | No. of persons yet to be absorbed. | Remarks. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | Special Deputy Collectors | 5 | — | 5 | 5 | — | — | — | — |
| 2. | Special Tahsildars | 12 | — | 12 | 12 | — | — | — | — |
| 3. | Deputy Tahsildars | 138 | 149 | +11 | — | — | — | — | — |
| 4. | Upper Division Clerks | 70 | 14 | 56 | 56 | — | — | — | — |
| 5. | Lower Division Clerks | 53 | 6 | 47 | 47 | — | — | — | — |
| 6. | Jeep Drivers | 11 | — | 11 | 11 | — | — | — | — |
| 7. | Peons | 248 | 169 | 79 | 79 | — | — | — | — |
| | Total : | 537 | 338 | —210<br>+ 11 | —210 | — | — | — | — |

## SUGAR PLANTS ESTABLISHED BY A.P. KHADI AND VILLAGE INDUSTRIES BOARD

57—

*261 (1543) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

a) the number of sugar plants established by the A. P. Khadi and Village Industries Board till today ;

b) whether all of them are working now;

c) what is the capacity of each plant;

d) what is the financial assistance given by the Government for each plant ; and

e) whether there is any loss or profit in these plants in 1967-68, 1968-69 and 1969-70 ?

A :—

a) Two palmsugar Plants, one at Repalle in Guntur District and the other at Nuzvid in Krishna District.

b) The Palmsugar Plant at Repalle is working. The unit at Nuzvid is not working at present.

c) One tonne per day.

d) The Government have sanctioned Rs. 1.50 lakhs each for the establishment of the two plants.

e) The plants incurred losses during the years 1967-68, 1968-69 and 1969-70.

## ISSUE OF KHADI CLOTH TO THE CHAIRMEN OF ZILLA PARISHADS

58—

*275 (1605) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

a) whether it is a fact that the Andhra Pradesh Khadi & Village Industries Board has advanced Khadi cloth, dhoties etc. to the Chairman of the Zilla Parishads Nellore, Guntur and Krishna for sale to the staff working under them ;

b) if so, how much worth of cloth was supplied to them ;

c) how much amount was realised from them and balance due from them ; and

d) what are the steps taken to recover these amounts?

A:—

a) Khadi cloth was issued on credit basis to the Chairmen Zilla Parishads of Nellore and Krishna for use as uniform to the last grade employees and for other purposes. Dhoties were not issued to these Zilla

Parishads. No cloth was issued to the Chairman, Zilla Parishad, Guntur.

b) The particulars are as follows :

| *Name of Zilla Parishad* | *Date of issue* | *Value of cloth issue* |
|---|---|---|
| 1. Krishna | 18—1—1969 | Rs. 186—63 |
| 2. Krishna | 13—1—1969 | Rs. 1,456—31 |
| 3. Nellore | 8—11—1969 | Rs. 2,767—21 |

c) The value of entire cloth issued on credit basis to Chairmen Zilla Parishads Nellore and Krishna was received from them by the A.P. Khadi & Village Industries Board.

d) Does not arise.

EXTENSION OF ACTIVITIES OF A.P. HOUSING BOARD

59—

*160 (2870) Q.—Sri Mahananda :— Will the hon. Minister for Housing and Accommodation be pleased to state :

Whether there is any proposal to extend the Andhra Pradesh Housing Board's activities to other towns or constitute separate Boards for other towns in the State ?

A:—

The activities of the Housing Board are being extended to the following districts :—

1. Medak.
2. Warangal.
3. Nizamabad.
4. Cuddapah.
5. Ongole.
6. Visakhapatnam ; and
7. Srikakulam.

The constitution of separate Board for other towns does not arise.

EXPORT OF GHEE TO OTHER STATES

60—

*269 (1570) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Commerce be pleased to state :

a) whether our State is in surplus of ghee ;

b) if so, what are the arrangements made for export to other States ; and

c) whether there is any proposal to export our ghee to Foreign Countries ?

A:—

a) Yes sir.

b) The traders in Andhra Pradesh are allowed to export to other States, Ghee which is duly "graded" and "Certified" in terms of the Agricultural Produce (Grading and Marketing) Act 1937 and (Agmark) is strictly enforced in consuming centres in

order to overcome the difficulty of adhering to the rigid quality standards prescribed under the said Act. For this purpose, traders dealing in the ghee are required to establish laboratories for testing this product as per "Agmark" specifications, by a chemist appointed by the Agriculture Marketing Adviser, Government of India. The State Government for the benefit of small ghee traders, has also established ghee laboratories in four centres at Muddanur, Samalkot, Vijaya-wada and Giddalur for refining and testing ghee under Agmark specifications to facilitate export of "Certified" ghee to ether States.

(c) No sir.

### ADJOURNMENT MOTION

re:— Alleged bearing of certain persons who were arrested in in connection with the demonstration by the Students Federation (disallowed)

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, 25-11-70వ తేదీన దేశవ్యాపితంగా విద్యార్థి ఫెడరేషను నాయకత్వాన నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా శాంతియుతమైన పికిటింగ్ జరిగింది. ఆ సందర్భంలో న్యాయ సమ్మతమైన కోర్కెల కోసం శాంతియుతంగా పికిటింగ్ చేస్తున్న అనేకమందిపై అనేక చోట్ల అమానుషమైన లాఠీ ఛార్జీలు జరిగాయి. సెక్రటేరియట్ వద్ద ఏమీ అనకుండానే అదే పనిగా స్పృహ తప్పి పడిపోయేవరకు కొట్టారు. ఇది ముఖ్యమైన సమస్య అని మనకు తెలిసినప్పుడు, ఇటువంటి ఆందోళన జరుగుతున్నప్పుడు, దీనిని న్యాయమైన పద్ధతిలో సానుభూతితో పరిశీలించడానికి బదులు ప్రభుత్వం విచ్చలవిడిగా పోలీసులను వారిపై విడిచిపెట్టి తీవ్రమైన హింసాకాండ జరిపింది. హైదరాబాదు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజివద్ద జరిగిన సంఘటన గురించి ప్రత్యేకంగా అడ్జర్న్మెంటు మోషన్ ఇచ్చాం. కొంతమంది దెబ్బలుతిన్న తరువాత ఉస్మానియా హాస్పిటలులో ట్రీట్మెంటు పొందుతుండగా ముషీరాబాదు పోలీసు స్టేషనులో కొందరిని నిర్బంధం చేశారు. నేనూ, వై. వి. కృష్ణారావుగారు వారి పరిస్థితిని తెలుసుకోడానికి అక్కడకు వెళ్ళాం. వారు చెప్పింది ఏమిటంటే - పోలీసు స్టేషనుకు తెచ్చిన తరువాత అనేకసార్లు కొట్టారని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అడ్జర్న్ చేయాలంటే రీజన్సు చెప్పండి. ఫాక్ట్స్ వేరు.

శ్రీ కె. గోవిందరావు:— 25వ తేదీ జరిగిన అమానుషమైన హింసాకాండకు పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉందోలేదో చెప్పాలికదా. బైట ఏదైనా జరిగితే రాళ్ళు రువ్వారనవచ్చు. వారిపై శిక్షలు వేయవచ్చును. పోలీసు లాకప్‌లో అమానుషమైన హింసాకాండ జరపడం చూచిన తరువాత మేము ఆశ్చర్యపోయాం. మంచినీళ్ళు కావాలంటే మూత్రం ఇస్తామని చెప్పినట్లు మాకు చెప్పారు. ఇది ఏమి రాజ్యం, ఇదేమి సోషలిజం మాకు అర్థంకావడం లేదు. It is definite; it is an urgent matter having public importance. So, it should be taken into consideration and discussed now.

శ్రీ జె. వెంగళరావు:—అన్ఎంప్లాయిమెంట్ గురించి అక్కడకు వెడితే ఎందుకు కొడతారు? రాళ్లు రువ్వితే, ఆఫీసులో ప్రవేశించి రికార్డులను చింపితే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందా? పోలీసులు పనిలేకుండా లేరు ఊరికే కొట్టడానికి. ప్రశాంతంగా అనేకచోట్ల జరిగితే ఏమీ చేయలేదు? ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలోనికి వెళ్ళి రాళ్ళు రువ్వడం, రికార్డులను చింపడం చేస్తే ఏమి చేయాలి? సెక్రటేరియటువద్ద పోలీసు మోటారు సైకిలును తగలపెట్టడానికి ప్రయత్నంచేస్తే చేయవలసి వచ్చింది. ఏదో గలభా చేస్తేతప్ప పత్రికలలోరాదు. పోలీసులు న్యాయంగా చేయవలసింది చేయలేదని కొంతమంది అంటున్నారు. ఎవరైనా ఏ రాజకీయపార్టీ ఐనా వయలెన్సు లేకుండా తమ ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చును కాని వయలెన్సు వచ్చినప్పుడు పోలీసువారు కలుగజేసుకోక తప్పదు. తమరు దీనిని నిరాకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— లాకప్‌లో వున్నవారిని ఎందుకు కొట్టారు?

శ్రీ జె. వెంగళరావు:— లాకప్ సమస్యవేరు. అడ్జర్నమెంటు మోషన్‌కు అవకాశం ఉందా లేదా అనేది సమస్య.

శ్రీ కె. గోవిందరావు :— లాకప్‌లో అజీజ్‌బాషాను, పూర్ణచంద్రరావును కొట్టారు. మంచినీళ్ళు అడిగితే మూత్రం ఇస్తామని అన్నారు.

Sri J. Vengala Rao:— It is not correct, Sir. ఎప్పుడూ చేయరు.

శ్రీ కె. గోవిందరావు:— జుడిషియల్ ప్రోబ్ వేయండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఏదైనా పెద్ద వూరేగింపు జరిగినప్పుడు ఎవరైనా రాళ్ళు రువ్వినప్పుడు ప్రత్యేకమైన వ్యక్తులను పట్టుకోడం జరుగవచ్చు. దానిని గురించి వాదన చేయడంలేదు. లాకప్‌లోవున్న వారిపై కావాలంటే ఛార్జిషీట్ చేయవచ్చు కేసువుంటే. అంతేకాని—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఆ కారణంగా సభను వాయిదా వేయాలా అనేది ప్రశ్న. అన్ఎంప్లాయిమెంటు గురించి అంటే అది వేరు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అన్ఎంప్లాయిమెంటు దేశంలో ప్రధానమైన సమస్య. శాంతియుతంగా యువకులు, యువక నాయకులు ప్రదర్శనలు చేస్తున్నప్పుడు వారిపై లాఠీఛార్జీలు చేసి చిత్రహింసలకు గురిచేయడం జరిగితే దీనిని సభవారి దృష్టికి తెచ్చి దీనిపై విమర్శ చేయవలసిన అవసరం లేదా? ఇంతకంటే ప్రాముఖ్యతగల సమస్య ఏదైనా ఉంటుందా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— అది తప్పు అనడానికి ఆస్కారం ఉంది. సభ అడ్జర్న్ చేయడానికి ఎక్కడవుంది?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— దానిని ఇక్కడ చర్చించాలి.

శ్రీ పి. వి. కె. రావు :— చర్చించడానికే అడ్జర్నమెంటు. సభ మూసివేయడానికికాదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరావు :— హింస చేశారా లేదా అనేది చర్చించవచ్చును. సభ అడ్జర్న్ చేసి రెండు గంటలు టైం ఇస్తే చెబుతాం.

Sri G. Sivayya :— May I submit, Sir, that the matter is very urgent because it is taking a serious turn which we should not neglect. The unemployed have gone before the Government House and demonstrated that they should be given employment. Instead of their being given employment or an assurance to that effect they were given lathi blows. If we allow this to continue, it will take a turn which will make it impossible for this House to function, and I do not think the Chief Minister can function; he will be confined to his residence.

శ్రీ సి హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :— అధ్యక్షా, లాక్అప్‌లో వేసిన తరువాత దెబ్బలు కొట్టారు అనే దానికి హోమ్ మినిస్టరుగారి సమాధానము సంతృప్తికరముగా లేదు. లాక్అప్‌లో వేసినవారిని కొట్టడము ఎందుకు ? రాజధాని నగరములో అన్‌ఎంప్లాయిమెంటుకు వ్యతిరేకముగా డిమాన్‌స్ట్రేట్ చేయడానికి పోయినవారు ఆఫీసర్లను కొడుతున్నారు అంటే అట్లా ఎందుకు పట్టుకొని కొడతారు ? సభా కార్యక్రమాలను కొద్దిసేపు వాయిదావేసి లాక్అప్‌లో వున్నవారిని కొట్టారనే సమస్యపైన చర్చించడము అవసరమని, దానిని అలా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి, లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా, వాయిదా వేయవలసిన అవసరము ఏమి వుంది అని అడుగుచున్నారు. సభ పూర్తిగా వాయిదా వేయాలని కాదు మేము అడుగుతున్నది. సభా కార్యక్రమాలను కొద్దిసేపు ఆపి సమస్యను చర్చించాలని అడుగుతున్నాము. అన్‌ఎంప్లాయిమెంటు సమస్యమీద మంత్రిగారు చెప్పినదే నిజము అని తీసుకొంటాము. రాళ్లు వేశారు అందువల్ల పోలీసులకు పని కలిగినది అని మంత్రిగారు అంటున్నారు. అసలు ఈ ఉద్రేకానికి ఎందుకు వచ్చారు అనేది చర్చించవద్దా ? బై పాస్ చేసినందువల్ల ప్రయోజనము లేదు. ప్రాతంభములోనే సమస్యను పరిష్కరించుకోవాలి, లేకపోతే తొండ ముదిరి ఊసరవిల్లి అవుతుందన్న సామెతగా తయారవుతుంది. అందువల్ల పరిస్థితులు విషమించకపూర్వమే ఆలోచన చేయవలసి వుంటుంది. ఫైరింగ్ అయితేనే కాని అడ్జర్నమెంటు మోషను చర్చించకూడదా ? ఫైరింగ్ వరకు దారితీసే పరిస్థితులు తీసుకొని రావడము మంచిది కాదు. అన్‌ఎంప్లాయిమెంటు పరిస్థితి, యువకులను ఉద్రేకపరచవలసిన పరిస్థితి వుందా అనేది చర్చించడానికి ఈ అడ్జర్నమెంటు మోషనును అలా చేయాలని మనవి చేస్తున్నాను,

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :— అధ్యక్షా, ఇది చాల తీవ్రమైన సమస్య. అడ్జర్నమెంటు మోషను అన్‌ఎంప్లాయిమెంటు సమస్యపైన తీసుకు రాలేదు, లాక్అప్‌లో పెట్టినవారిని కొట్టారని, మంచి నీరు అడిగితే మూత్రము

యిస్తామని అన్నారు అనే విషయాలు చర్చించడానికి దీనిని తీసుకురావడము జరిగింది. మంత్రిగారు దీనికి సమాధానము యివ్వలేదు. ఇట్లా చేసిన ఆఫీసర్లపైన సరియైన చర్య తీసుకొనకపోతే ఇకముందుకూడ జరగడానికి, పోలీసులకు పత్తాసు యిచ్చినట్లు అవుతుంది. అందుచేత ఒక ఉన్నతాధికారిచే ఎంక్వయిరీ చేయించి అసెంబ్లీకి రిపోర్టు యివ్వాలనేదే తప్ప సభను పూర్తిగా వాయిదా వేయాలని కాదు. సభా కార్యక్రమాన్ని ఆపి దీనిని చర్చించడానికి అవకాశము యివ్వాలి.

డా. టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా, నిరుద్యోగ సమస్యపైన డిమాన్‌స్ట్రేషన్ చేయనివ్వండి, ఇంకొక సమస్య కానివ్వండి, దౌర్జన్యము కాకుండా చూడాలి. వీరు అండర్ ట్రయల్ ప్రిజనర్స్ ఏమీ కాదు. కస్టడీలోకి తీసుకొన్నారు. పోలీసులు లాఠీ ఛార్జి చేస్తే ఇక భద్రత ఎక్కడ వుంటుంది ? వారి దగ్గర ఏవిధమైన ఆయుధాలు లేవు. అటువంటి వారిపైన లాఠీ ఛార్జీ చేయడము జరిగింది. యూత్ ఇన్‌ఫ్లేమబుల్ మెటీరియల్ అని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెబుతూ వుంటారు. అగ్నికి ఆజ్యము పోసినట్లు కాకుండా సభా కార్యక్రమాన్ని కొద్దిసేపు వాయిదా వేసి ఒక నిర్దుష్టమైన పాలసీకి ప్రభుత్వాన్ని కమిట్ చేయించడము మంచిది అని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఆంధ్ర దేశములో 3 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఇది చాల తీవ్రమైన సమస్య. 4 కోట్ల తెలుగు ప్రజలు బాధ పడుతున్న సమస్య. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలు చెప్పుకొనే హక్కు లేదా ? ఆందోళనచేసే హక్కు లేదా ? రికార్డ్సు తగలబెట్టారు, దౌర్జన్యము చేశారు అని అంటున్నారు. మంత్రిగారు అది అనకపోతే ఇంక ఏమి అంటారు ? ఆందోళన చేసిన వారిమీద దౌర్జన్యము జరిగిందని చెప్పినప్పుడు మంత్రిగా, బాధ్యుడుగా, ప్రజాస్వామిక వాదిగా విచారణ జరుపుతాను అనాలి, చర్చించడానికి అవకాశము యివ్వాలి. లాక్ అప్‌లో కొట్టారు. అసలు పోలీసులను నమ్మడానికి వీలులేదు. పోలీసుల దౌర్జన్యము తప్ప ఇంకొకటి లేదు. ఇది ప్రజల దౌర్జన్యము కాదు, పోలీసుల దౌర్జన్యము. ఇది చాల ప్రముఖమైన సమస్య. దీనిపైన చర్చకు అవకాశము యివ్వండి. దానికి అడ్జర్న్‌మెంటు ఆఫ్ ది బిజినెస్ ఆఫ్ ది హౌస్ అడుగుచున్నాము. ఈ హౌస్ కార్యక్రమానికి అడ్డు తగలాలని కాదు. చర్చకు అవకాశము యివ్వాలని కోరుచున్నాము.

श्री बदरी बिशाल पित्ती :- नियम संख्य ६३ के अंतर्गत यह दिया गया है। यह ६३ रू सब शर्तों को पूरा करत। है। इस में क्या विषय है क्या नहीं है इस पर बाद में विचार किया जाएगा, मैं इस पर

कुछ नहीं कहूँगा। मैं अब केवल इतना कहना चाहता हूँ कि यह ६३ की पूरी शर्तों को पूरा करता है इस लिए इस की इजाजत देनी चाहिए।

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, ఆ అడ్జర్న మెంటు మోషను చదివి విన్పించండి. ఆందోళన చేసిన పిల్లలు చదువుకొన్నవారు. అన్ ఎంప్లాయిమెంటుకి వ్యతిరేకముగా డిమాన్‌స్ట్రేషన్ చేస్తే ఖూనీకోరులను కొట్టి బాధించి నట్లుచేయడము చాల పొరపాటు, ఏ సెక్షను క్రింద వీరిని తీసుకుపోయారు, మంత్రుల బలము చూసుకొనే పోలీసులు యిటువంటి అత్యాచారాలు చేస్తున్నారు. ఎవరు యాజి టేషను చేసినా కొట్టి చంపి వేయాలనే విధంగా నడుస్తున్నది, అసలు ఆ మోషను చదివి విన్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అన్ ఎంప్లాయిమెంటుకు వ్యతిరేకముగా డిమాన్‌స్ట్రేషన్ జరపడానికి కొంతమంది యువకులు వెళ్లారు, సానుభూతితో ఈ సమస్యను పరిష్కరించే విధంగా గవర్నమెంటు యాటిట్యూడ్ వుండాలి తప్ప పోలీసులచే కొట్టించి అమానుషముగా ట్రీట్‌చేసే పరిస్థితివస్తే ఈ దేశానికి ప్రమాదము తప్పదు అని మనవి చేయవలసి వుంటుంది. నిరుద్యోగ భృతి యివ్వాలనే జాతీయ కార్య క్రమాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ముందు పెడితే దానికి సహాయము యివ్వకపోగా అమానుషముగా ట్రీట్ చేయడము ఏ పరిస్థితులలోను క్షమించడానికి వీలులేనిది. వారిని కొట్టడము చాల దారుణము. ఇవి చాల ప్రమాద పరిస్థితులకు దారి తీస్తాయనేది గమనించి చేయాలని మనవి చేస్తున్నాను దీనిని తప్పక అలా చేయాలని మనవి చేస్తున్నాను,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, దేశము మొత్తముపైన ఈ సమస్యను తీవ్రముగా ఎదుర్కొంటున్నాము. నిరుద్యోగ సమస్య యువకులలో ఆవే శము, ఉద్రేకము కలిగిస్తున్నది. ఈ సమయములో వారు డిమాన్‌స్ట్రేషన్ చేయడా నికి వెళ్లారు. అక్కడ ఏమి జరిగినదో వారు చెబుతున్నారు. సంఘములో ఈ ఉద్రేకము ఎక్కువ కాకుండా వుండాలనేది యిప్పుడున్న సమస్య. దీనిని గురించి ఆలోచిస్తున్నారనే అభిప్రాయము యువకులకు కల్పించకపోతే తీవ్రమైన సమస్య అవు తుంది. ఈ సమస్య నివారణకు తీసుకొనే చర్యలు ఏమిటనేది రెండవది, ఈ ఉద్రే కాలను ఎట్లా కంట్రోల్ చేయగలుగుతాము ? వారు ఏమైనా పొరపాటు చేస్తే ఎట్లా దిద్దుతాము ? ఇదివరకు అల్లూరి సత్యనారాయణరాజుగారిని అరెస్టు చేసి వీరవాసరం జైలులో పెట్టినపుడు నోట్లో మూత్రము పోశారని అంటారు. అది నిజము కాదేమో అని నేను అనుకొంటాను. అందువల్ల అసలు సమస్యను చర్చించడానికి అవకాశము

యిస్తే పోలీసులు చేసినది కాదని చెప్పడానికి అవకాశము వుంటుంది. అడ్జర్నమెంటు మోషన్ అలా చేస్తే పూర్తి చర్చ జరుగుతుంది. ఉద్రేకాలను తగ్గించడానికి వీలు వుంటుంది. కనుక అడ్జర్నమెంటు మోషను అలా చేయాలని, మిగతా కార్యక్రమాన్ని కొద్దిసేపు ఆపాలని కోరుతున్నాను.

Sri S. Vemaiah (Sarvepalli) :— I would like to impress on you Mr. Speaker Sir. It is a definite matter of public matters. It is a matter of public importance and is a definite one, and also it is of recent occurence. The question is mixed in two ways. The Hon'ble Minister says it is only arising out of unemployment. We are impressing on you that it is a definite matter of public importance. Unfortunately the students and the youth who were arrested and who were taken into custody of the police are not at all under-trial prisoners. They are taken into the police custody and when they are under the custody of the police, it is the duty of the Gevernmeot to keep them well as human beings. But the treatment given was inhuman treatment to the students and it is a very unfortunate thing. In stead of solving the problem arising out of the weak policy of the Nation, the police have not treated them well and the police treatment is very bad. Therefore it is a matter of definite public importance and so it should be allowed to be discussed on the Floor of this House.

श्री बदरी विशाल पित्ती :- मैं एक चीज आप के ध्यान में लाना चाहता हूँ। नियम में यह है कि

" The Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places and if not less than fifty members rise accordingly, the Speaker shall say that leave has been granted. "

नियम के अनुसार आप इस को सदन में रखें। इस के पक्ष में जितना सदस्य होना चाहिए अगर वह तादाद पूरी होजाए तो इस पर चर्चा हो जाएगी।

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— రెండు విషయాలు వచ్చాయి. అన్ ఎంప్లాయిమెంటు గురించి డిమాన్‌స్ట్రేషన్ చేసినప్పుడు వారిని అరెస్టు చేశారని. ఆ తరువాత పోలీసు కస్టడీలో బీటింగ్ జరిగిందని. నీళ్ళు అడిగితే గూడా యివ్వలేదని ఒక సీరియస్ ఎలిగేషన్ ఆన్ ది గవర్నమెంటు. మీరు లేదు అంటున్నారు. వారు ఔను అంటున్నారు, ఇన్‌జరీ చేసి ఫ్యాక్ట్స్ చెబుతారా. అట్లా జరిగితే చాలా నిషేధమైన విషయం, జరుగలేదని మీరు అంటున్నారు, జరిగిందని మెంబర్సు అంటున్నారు. దీని

గురించి మీరు ఎంక్వయిరీ చేయించి ఇన్‌ఫర్‌మేషన్ యిక్కడ పెడితే అది వేరే; అన్‌ఎంప్లాయిమెంటు గురించి ఇన్‌డీటైల్‌గా హౌస్ ముందు సమస్యవస్తే దీనిని గురించి చేయడం వేరు.

శ్రీ జె. వెంగళరావు :— అన్‌ఎంప్లాయిమెంటు విషయములో గౌరవ సభ్యులకు ఎంత సానుభూతి వుందో, మాకు కూడా అంతే సానుభూతి వుంది. ఈ సమస్య గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి. అన్ ఎంప్లాయిమెంటు గురించి ప్రదర్శనలు చేయవచ్చు. అభిప్రాయాలు తెలియజేయవచ్చు, కాని ప్రదర్శనలు చేసేటప్పుడు దౌర్జన్యంచేస్తే పోలీసులు చర్య తీసుకోవలసి వస్తుంది. ఇప్పుడు కొంతమంది గౌరవ సభ్యులు చెప్పినట్లు, స్టూడెంట్స్, సభ్యులను అరెస్టుచేసి కస్టడిలో పెట్టి పోలీసులు అమానుషంగా ప్రవర్తించారనడములో ఏ మాత్రం సత్యం లేదని మనవి చేస్తున్నాను.

An Hon'ble Member :— I am sure, he will not accept ... ...

( Interruption )

శ్రీ జె. వెంగళరావు :— వారు మాట్లాడినప్పుడు నేను ప్రశాంతంగా విన్నాను. నేను మాట్లాడినప్పుడు ఓపిక తెచ్చుకోండి. మీరు అల్లరి చేస్తే నేను చెప్పలేను. దయచేసి వినండి.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రికల్) :— కనీసం విచారించడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ కె. గోవిందరావు :— మీరు చెప్పినట్లు మినిస్టరుగారు ఎంక్వయిరీ చేస్తే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :— వారు చేయలేదని చెబితే, ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఏమిటి ? వారు ఎగ్జాగరేట్ చేసి చెబుతున్నారు, పోలీసులు ఆ పని చేయలేదు. పోలీసు కస్టడీలో పెట్టిన తరువాత కొట్టవలసిన అవసరం ఏమిటి ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— గందరగోళం జరిగిందని చెప్పారు. అడ్జర్న్‌మెంటు ఎందుకు దీని గురించి అన్నారు. హాస్పిటల్ నుండి తెచ్చి పోలీసు కస్టడీలో పెట్టి అమానుషంగా ప్రవర్తించారంటే, అది జరుగలేదన్నారు. మళ్లీ స్పష్టీకరించిన తరువాత అవసరమైతే ఎంక్వయిరీ చేసి ఏమైనా జరిగిందా లేదా వివరాలు సేకరించమని చెప్పిన తరువాత, దీనిని త్రోసిపారవేసి జరుగలేదు అంటున్నారు. ఇది అన్యాయం, జరిగిందని చెప్పి మా దగ్గర సాక్ష్యంకూడా వుంది.

శ్రీ జె. వెంగళరావు :— అడ్జర్న్‌మెంటు మోషన్ అలా చేస్తారని చెప్పి ఎంక్వయిరీ చేసి అథారిటేటివ్‌గా చెబుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— దయచేసి సభ్యుల అభిప్రాయం తీసుకొని నిర్ణయం చేయండి.

Sri G. Sivaiah :— The Hon'ble Minister said that he made enquiry. Enquiry with whom? With his own students? Not the people that are injured. Has the Minister enquired thouse who have received injuries? I would like to ask you that if you allow this, this will continue in other places also. We are aware that this Government cannot solve the unemployment problem in a short period. We also realise that. If it continues in each and every taluk headquarters, then what happens to the Government? It will be shaken?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వెంగళరావుగారు తమరు లేదంటున్నారు. వారు ఔను అంటున్నారు. ఔను లేదు అనడానికి అడ్జర్న్‌మెంటు మోషన్ గురించి తమరు స్టేట్‌మెంటు చేసిన తరువాత. నేను నిర్ణయం యిస్తేకూడా, వారు ఛాలెంజి చేసి ఇట్ ఈజ్ ఏ రాంగ్ స్టేట్‌మెంటు గివన్ బై ది మినిస్టర్ అంటే దీనిని వేరే తీసుకోవచ్చు. But I can not myself say that he is wrong or you are wrong. Both of you are contradicting each other. దీని గురించి బిజినెస్ అడ్జర్న్ చేయడానికి అవకాశం వుందని ఆమోదించడానికి సిద్ధముగా లేను. రాంగ్ స్టేట్‌మెంట్ మినిస్టరుగారు యిచ్చారంటే అది వేరే వస్తుంది. సీరియస్ అలిగేషన్, కస్టడీకో పెట్టిన తరువాత కొట్టడం జరుగకూడదు. It is a serious allegation. తమరు సాక్ష్యాలు ఉన్నాయన్నారు. డిస్కషన్‌కు వస్తేగూడ ఏమైన ఫలితం వస్తుందా? ఇన్‌కరెక్టు స్టేట్‌మెంటు అని ప్రివిలేజెస్ మోషన్ అని యిస్తే అది వేరే విషయం.

Sri K. Govinda Rao :— The question here is the urgency before us that the attitude of the Government, even after you gave the advice- you have given a very good advice to see that it is enquired into- is not different.

Mr. Deputy Speaker :— He has already said that already he has enquired into it and so it is not correct.

శ్రీ కె. గోవిందరావు :— దెబ్బలు తిన్నవారి గురించి ఎంక్వయిరీ చేసి చెప్పడానికి అభ్యంతరం ఏమిటి? What is this attitude?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— వెంగళరావుగారు అథారిటేటివ్‌గా ఎంక్వయిరీ చేసి చెబుతున్నానన్నారు. దెబ్బలు తిన్నవారిని ఎంక్వయిరీ చేశారా? కొట్టారా

అని వారిని అడిగిరా : దానికి సమాధానం చెప్పండి. That is a minimum natural justice.

Mr. Deputy Speaker:— In view of the statement I do not feel there is any urgency to accept this adjournment motion.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— న్యాయమైన అడ్జర్న్‌మెంటు మోషన్‌కు యీ సభలో అవకాశం వుండి, దీనిని చర్చించి, దీని ద్వారా ప్రజలపై, యువకులపై ముఖ్యమైనటువంటి నిరుద్యోగ సమస్యతో సతమతమౌతున్న యువకులపై ప్రభుత్వం పోలీసువారు జరిపిన దమనకాండ, దౌర్జన్య పద్ధతిని చర్చించడానికి తమరు అవకాశం యివ్వలేదు, సాకల్యంగా ఆలోచించడానికి అవకాశం కూడా యీ ప్రభుత్వం కల్పించడం లేదు. శుద్ధ అబద్ధం అని త్రోసిపార వేసింది. ఈ ప్రభుత్వముయొక్క దమనకాండ, దుర్నీతి, దుర్మార్గమైన పద్ధతులను ఖండిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(At this stage Sri B. Nrarsimha Reddy and members of CPI (M) also staged a walk out. Smt. J. Iswari Bai, also staged a walk out).

Sri C. V. K. Rao :— I want to know the adjournment motion given notice of by me

Mr. Deputy Speaker:— I have disallowed the notice given after having heard the statements made by you all.

Sri C. V. K. Rao:—But under Sub-rule (2), you have got to take the opinion of the House.

Mr. Deputy Speaker:—Not necessary. If I am not convinced it is my discretion to allow the notice given or not. If I do not want to use my discretion, I will ask the House then.

Sri C. V. K. Rao:—I am equally protesting against the manner in which this is being dealt with. I have given notice of an adjournment motion about the death of a newborn baby in Kakinada General Hospital.

Mr. Deputy Speaker:—I have already told you that it has been disallowed. You may come and discuss with me.

Sri C. V. K. Rao:— I want the House to take up this issue because where is the protection for the patients in the Hospital? A new-born baby has been bitten by a dog. Where is the protection? That is due to recklessness.

Mr. Deputy Speaker:— I have already disallowed. You have no opportunity to discuss that.

Sri C. V. K. Rao:—Under which rule it should be disallowed?

Mr. Deputy Speaker:— I need not tell you here.

C. V. K. Rao:— Even if you disallow, Sir, ' provided that whre the Speaker has refused his consent under rule 63 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or ho,ding the motion as not being in order.' You have to give that.

Mr. Deputy Speaker :— When it comes, I shall read it if you feel so. Not to-day.

श्री बदरी विशाल पित्ती :- अध्यक्ष महोदय। यह जो विद्यार्थियों के बारे में हुआ है उस पर मैं अपना, प्राटेस्ट रेजिस्टर करते हुअे सदन से बाहर जाता हूँ ॥

( Sri Badri Vishal Pitti then staged a walk-out )

Sri C. V. K. Rao:— I have given that. Will it be to-morrow ?

Mr. Deputy Speaker:— It has not come. It is already disallowed. If you write to me, I will look to the rule and find out and tell you.

Sri C. V. K. Rao:— I am protesting against this also and I am walking out.

(Sri C. V. K. Rao then staged a walk-out).

BUSINESS OF THE HOUSE

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నాజర్‌ను గురించి నేను నిన్న "కన్‌డోలెన్స్ మోషన్" ప్రవేశపెడతాను సభలో, తమ అనుమతిని కోరాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు అడిగినారు. నిజమే, నా దగ్గరకు వచ్చి నాతో డిస్కస్ చేయండి. రూలు చూసిస్తాను అన్నాను. అ విషయమై నేను మీతో మాట్లాడుతాను.

Mr. Deputy Speaker:— Now, papers to be laid on the Table of the House.

Sri M. Manik Rao:— Mr. Deputy Speaker, Sir. One important thing I want to ask you here. I have seen in the paper that one Minister had challenged the TPS recently. This is a serious matter because since three days in each and every paper, the Minister is giving challenge and counter-challenges and most of the T. P. S. Legislators we have given the challenge accepting it. If the Minister wants to resign, first he must resign the Minlstership and after ten days or two weeks, he must resign his seat.

Mr. Deputy Speaker:— When he is not here, how can it be joustified?

Sri. M. Manik Rao:— I do not know whether he will be here in one week or two weeks.

Mr. Deputy Speaker:— If he is not here, no body would be able to satisfy you. It will not be possible for anybody to do justice.

Sri M. Manik Rao :— So, you are allowing me to raise this when he is present here.

Mr. Deputy Speaker:— Yes.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఏ రూలునూ అవసరము లేదండీ ఇక్కడనే చూపించండి.

Mr. Deputy Speaker:—When a motion is given, in consulation with the Leader of the House I have to fix a date.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మూవ్ చేస్తే లీడర్ ఆఫ్ ది హౌస్ నే మూవ్ చేయమనండి. యస్ ఆర్ నో చెప్పండి. ఇటువంటి రిజల్యూషన్స్ ఇది వరకు మనము ఎన్నో పాస్ చేసాము. ప్రెసిడెంటు నాజర్ విషయములో మాత్రము ఎందుకు చేయకూడదు ?

Mr. Deputy Speaker:— I have just to convey to him and if a date is fixed, we shall bring it on the agenda.

Smt. J. Eswari Bai:— Kindly tell me 'yes' or 'no'. Only in the case of President Nasser you are not allowing. Yesterday you said you would allow.

Mr. Deputy Speaker:— The rule says 'in consultation with the Leader of the House'.

Smt. J. Easwari Bai:— What is that rule?

Mr. Deputy Speaker:— You can come to my chambers and discuss.

Smt. J. Easwari Bai:— No, no. I am raising here.

Mr. Deputy Speaker:—The rule does not allow on your choice. It cannot be on your choice.

Smt. J. Easwari Bai:— I want to know whether you are going to allow or not.

Mr. Deputy Speaker:— As per the rules, it will be considered.

Smt. J. Easwari Bai:— When?

Mr. Deputy Speaker:— As and when the rules permit.

Smt. J. Easwari Bai:— Because he is a Muslim leader you are not allowing.

Mr. Deputy Speaker:— I am sorry. Do not bring all those things.

PAPER TO BE LAID ON THE TABLE :

Twelfth Annual Report and Accounts of the A. P. State Warehousing Corporation for 1969 — 70.

The Minister for Marketing (Sri Ramachander Rau Kalyaani) : Sir, I beg to lay on the Table a copy of the 12th Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the year 1969 - 70 as required under Section 31 (11) of the Warehousing Corporations Act, 1962 (Act No. 58 of 1962).

Mr. Deputy Speaker :- Paper Laid.

GOVERNMENT BILLS

The A. P. Intermediate Education Bill, 1970.

The Minister for Information, (Sri A. Vasudeva Rao) :— Sir, with your permission I beg to move on behalf of the Minister for Education that leave be granted to introduce the Andhra Pradesh Intermediate Education Bill, 1970.

Mr. Deputy Speaker :— Motion moved.
(Pause)

Mr. Deputy Speaker :— The question is :-

"That leave be granted to introduce the Andhra Pradesh Intermediate Education Bill, 1970."

The motion was adopted.

THE ANDHRA PRADESH ANIMALS AND BIRDS SACRIFICES PROHIBITION (AMENDMENT) BILL, 1967.

Sri J. Vengal Rao :— Sir, I beg to move: "that the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967 be read a first time".

Mr. Deputy Speaker : Motion moved.

శ్రీ జె, వెంగళరావు :— అధ్యక్షా, ఈ బిల్లును 1958 సంవత్సరములోనే తయారు చేసారు. ఇది గత 10 సంవత్సరములనుంచి పెండింగుగా ఉన్నది. ఇప్పుడు ప్రభుత్వము ఈ బిల్లును ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యముతో ఈనాడు ఇక్కడ ప్రవేశ పెట్టబడింది. 1950 సంవత్సరములో ఉన్నటువంటి బిల్లులో, కొన్ని ప్రదేశాలలో ఇది ప్రొహిబిట్ చేయబడింది. దీనిలో ఉన్న కొన్ని క్లాజెస్ ప్రకారము, దేవాలయములలోను, పబ్లిక్ ప్రదేశాలలోను, జాతరులు నిషేధించబడినాయి. కొంత శిక్ష, పెనాల్టీస్ ఎక్కువ చేయబడ్డాయి. పబ్లిక్ ఒపీనయన్ లో కూడా దీనికి మెజారిటీ సపోర్టు దొరికినది. అందువల్ల ఈ బిల్లును సభవారు ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లులో ఉన్న ఉద్దేశ్యాలు చెప్పినారు. దీనిని క్రొత్త పద్ధతిలో తీసుకొని వస్తున్నారు. దానికి మాత్రము వ్యతిరేకించవలసిన అవసరము ఉన్నది. 1950లో ఈ బిల్లులో ఉన్న పద్ధతికి ఇన్ని సంవత్సరములు గడచిన తరువాత అమెండ్మెంటు తీసుకొని రావడము ఎందుకు అనే విషయము ఒకటి.

రెండవది జంతు బలిని, దేవాలయములలో పబ్లిక్ ప్రదేశములలో నిషేధించడము సవ్యముగానే ఉన్నది. అయితే ప్రజలలో చదువు సంధ్యలు విజ్ఞానము ఎట్లా ఉన్నాయి, దేశము ఎట్లా ఉన్నది, అనేది చూడవలసిన అవసరము ఉన్నది. మూఢ నమ్మకాలు పాటించే ఈ సొసైటీ లో మనము ఎంతవరకు ఇదిచేస్తే మంచిదా లేదా అనే విషయము ఆలోచన చేయాలి. ముందుగా సమాజాన్ని ఎడ్యుకేట్ చేయ్యాలి. అట్లా చేస్తే వారికి వారే, నిషేధించడానికి ప్రయత్నము చేస్తారుగానీ, మూఢనమ్మకాలు ఉన్న ప్రజలలో ఈ విధముగా, లెజిస్లేషన్ చేసి క్రిమినల్ ఆఫెన్స్‌గా తీసుకొని వచ్చినట్లయితే సమాజము దీనికి ఎదురు తిరగడానికి అవకాశము ఉంది. కనుక ఇంత మూఢనమ్మకము, పాపభీతి, ఉన్న దేశములో ఈ విధముగా వాటిని నిషేధించడము ప్రజలకు ఎంతో బాధ కలుగుతుంది. కాబట్టి ఈ విధముగా నిషేధము చేయడము మంచిది కాదు. ఇప్పటికి 10 సంవత్సరాలు ఆపారు కాబట్టి, కొంత పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చేసి యిటువంటి బిల్లు తెస్తే బాగుంటుంది. మరి యీ పది సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఏమి జేస్తోంది ? బలి యివ్వటం మంచిది కాదని పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చేయడానికి ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేసింది ? ఆ విధంగా చేసినట్లయితే ప్రజల దృష్టిలో మార్పు వచ్చేది, ఆటోమేటిక్‌గా యిటువంటి లెజిస్లేషన్ లేకుండానే ప్రతిఫలం కనబడేది. జంతువుల బలి, పక్షుల బలేకాదు. నరబలి కూడా యిప్పటికీ జరుగుతోంది. ఆ విధంగా బలి యివ్వడం అనేది మంచిదికాదని యీ పది సంవత్సరాల నుంచీ ప్రభుత్వం ఏమీ చేయలేదు. పబ్లిక్ ప్లేసెస్‌లో వర్‌షిప్ విషయములో యీ విధంగా బలి యివ్వడం నిషేధించాలనే దానితో ఏకీభవిస్తున్నాను. కాని ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను తగిన ప్రచారం లేకుండ యిటువంటి లెజిస్లేషన్ చేస్తే ప్రజలలో రిపర్‌కషన్స్ వస్తాయనేది ఆలోచించవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశం అందరూ బలపరుస్తారనడంలో సందేహం లేదు. అయితే గత 20 సంవత్సరాల నుంచి జరుగుతున్న విషయాలు దృష్టిలో పెట్టుకుంటే, యిట్లాంటి విషయాలు చట్టాలు చేసినంత మాత్రాన ఆచరణలో పూర్తిగా అమలు జరుగుతాయనే పరిస్థితి కనిపించదు. వెనుక బడియున్న సమాజంలో, పెట్టుబడిదారీ సమాజంలో వెనకబడ్డ ప్రాంతాల్లో ప్రజల

చైతన్య స్థాయి పెరగనిదే యిటువంటి శాసనాలవల్ల మార్పు వస్తుందనే విశ్వాసం లేదు. ప్రత్యేక యంత్రాంగం ద్వారా ప్రజలలోని మూఢనమ్మకాలు, దురాచారాలు పోగొట్టడానికి ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేసి, వెనుకబడ్డ ప్రాంతాల ప్రజలను ఎడ్యుకేట్ చేయడం ద్వారా అమలు పరచడం సాధ్యం కావచ్చునుగాని లేనిచో ఏమియూ జరగదు. కనుక ఆ రూపములో ప్రచారంచేసి ఎడ్యుకేట్ చేయడానికికూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ యమ్. వెంకటనారాయణ. (ఏలూరు) :— అధ్యక్షా. 18 సంవత్సరాల క్రింద పెట్టిన బిల్లు యీ రోజున తెచ్చినందుకు సంతోషం. దీనిమీద చాలామంది మాట్లాడుతూ ప్రజలలో సాంఘికంగా చైతన్యం రావాలి తప్ప యిటువంటి బిల్లువల్ల ప్రయోజనం ఉండదన్నారు. అట్లాగైతే ప్రభుత్వమే అనవసరం, పోలీసు స్టేషన్సు అనవసరం, దొంగతనాలు జరగకుండా ఉండాలంటే మానసిక పరివర్తనం రావాలిగాని పోలీసు అక్కరలేదు, లా అండ్ ఆర్డర్ అక్కరలేదు అని చెప్పినట్లు చెప్పితే ఎట్లా? ప్రభుత్వం తరపున ఇనిషియేటీవ్, చొరవ కావాలి, ఈ బిల్లు ఉద్దేశం అదే. అక్కడ చూస్తే కందిమల్లయ్యపల్లి జాతరలో విశేషజన నష్టం జరిగిన ఆ అరాచక పరిస్థితులు దృష్టిలో వుంచుకొని చూస్తే యీ బిల్లు ఎంత లాభమో అర్థం అవుతుంది. గ్రామాలలో జరిగే జాతర్లలో అమ్మవారి పేరిట, దేవతలపేరిట మేకలు, గొఱ్ఱెలు, పశువులు వాటికి మెడలలో వేపతోరణం కట్టి ఊరేగింపులుచేసి బహిరంగ స్థలాలలో రక్తపాతాలుచేసి భయంకర దృశ్యాలు కలుగజేయడం జరుగుతోంది. అతి పూర్తిగా నిషేధించాలి. మానసిక పరివర్తనకూడ రావాల్సినదే. దానికి ప్రచారంచేస్తూ, రెండో వైపు ప్రభుత్వ చొరవ కావాలని దీని ఉద్దేశం. దీనిని తప్పక ఆమోదించాలని కోరుతూ బలపరుస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఇప్పటికైనా యీ బిల్లు ప్రభుత్వంవారు తెచ్చినందుకు అభినందిస్తున్నాను. దీనికి కొన్ని జీవకారుణ్య సంఘాలవల్లకూడ ప్రచారం జరుగుతోంది. గాంధిగారు చెప్పారు. మేక మాంసం తింటే రాత్రంతా కడుపులో మేక అరచినట్లువుందని, మాంసం తినడం వదులుకొనడం జరిగిందని మనకు తెలుసు, ఇలాంటి చట్టాలు అమలు జరగాలంటే అటువంటి చర్యలకు కఠినంగా ఎక్కువ పనిష్మెంటు యిచ్చే పద్ధతిలో కొన్ని సెక్షన్సు లేకపోతే, వీనిని లీయాంటిగా తీసుకొంటారు కూడ. పిల్లవానికి ఉగ్గుపెట్టడానికి తల్లి తొడపాశం పెట్టి తాగించినట్లు మంచి అలవాట్లు అలవడటానికి పనిష్మెంటుకూడ ఉండాలి, ప్రభుత్వం యీ బిల్లుతోబాటు ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు ద్వారా ఫ్యాంప్లెట్స్ పంచి, సినిమాలు చూపి ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. ఈ ప్రచారంకూడ సైడ్ బై సైడ్ చేస్తేనే యిటువంటి బిల్లువల్ల ప్రజలు లాభం పొందుతారు. ఆ విధంగా చేయాలని చెబుతూ దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ పి. రామారావు, (విజయనగరం) :— అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టడంతో సరిపోదు, ఇంప్లిమెంట్ చేయడంలో ప్రభుత్వం అశ్రద్ధ. ఉపేక్ష చేస్తోంది. పొట్టేళ్ళ పందాలు, కోడిపుంజుల పందాలు ప్రభుత్వం ఏదోరకంగా నిషేధించే చట్టం ఉన్నప్పటికి అవి జరుగుతున్నవి, పొట్టేళ్ళ పందెముల సమయంలో అవి రక్తం కారుతూ చాలబాధాకర దృశ్యాలు కనబడతాయి. అటువంటి బాధాకరమైన దృశ్యాలు చూచి ఆనందిస్తుంటారు. వీటిని గురించి ప్రత్యేక ఆక్టుపెట్టి ప్రభుత్వం అరికట్టడానికి ప్రయత్నం చేస్తారని కోరుతున్నాను.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా. ఈ బిల్లు యింతకు పూర్వమే అమలు జరిగియుంటే బాగుండేది. ఇప్పటికైనా వచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ హృదయ పూర్వకంగా బలపరుస్తున్నా. ఈ బలులు అనేవి సృష్టి పుట్టినప్పటి నుంచి వచ్చిన దృష్ట్యా కొన్ని జాతులు నిరాధారంగా అస్పృశ్యులుగా చేయబడ్డ పరిస్థితి ఏర్పడింది. జాతర అనేది హింసా ఫెస్టివల్‌గా ఉంది. దున్నపోతులను. మేక పోతులను ఊరంతా ఊరేగించి ఆ రోజున బహిరంగంగా వీధుల్లో బలియిస్తారు. కాని యిది హరిజన. గిరిజన జాతులు చేస్తున్నారు. అందువల్ల అది అంటరానితనంగా గుర్తించడం జరిగింది అనేది మేము యువకులం బయలుదేరి మా ప్రాంతంలో అవి లేకుండ చేశాము. గ్రామ దేవతలకు బలి యివ్వడం అనేది కొన్ని సాంఘిక వ్యవస్థలు ఎంకరేజ్ చేసి చేయిస్తున్నాయి. వారిమీద గట్టిచర్య తీసుకొని యిటువంటి అలవాట్లు దేశంలో లేకుండా చేస్తే మహాత్మగాంధిగారు ఆశించిన అహింసావాతావరణం మన దేశంలో అమలు జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని యీ బిల్లు అమలు జరుపుతారని విశ్వసిస్తూ దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు 1957లో ప్రారంభించారు. 1950వ సంవత్సరానికి సంధించిన బిల్లుకు అమెండ్‌మెంట్, పబ్లిక్ ఒపీనియన్ అన్నారు. కొన్నాళ్లు అవి యివి జరిగినాయి. ఇప్పుడు బిల్లు తీసుకువచ్చారు. తీసుకురావడం బాగానే యున్నది. దీనిలో ఒక సమస్య యున్నది. ఇది అమలు జరిపేది ఎవరు ? శాసనంచేసి వదలిపెడుతున్నాము. ఇప్పుడు ఈ శాసనాన్ని అమలు జరపడానికి కాగ్నిజబుల్ అఫెన్స్ చేస్తున్నారు, కాని పోలీసువారు ఎవరూ శ్రద్ధ తీసుకోరు, వారికి పట్టదు. ఎవరు చెప్పినా సిద్ధాంతం బాగానేయున్నది, కావాలనే మనం అనుకుంటాము. ముఖ్యంగా దేవాలయాలలో భూత తృప్తి అనే పేరుతో చంపే వాటిని నిషేధించడమే దానిపని. కాని దేశంలో జరిగేటటువంటి వాటన్నిటిని ఆపడంకాదు. కాని అక్కడికి ఎవరు అయినా పోయి చెప్పుకుంటే ఆఫీసరు ఎవడు రాడు. జీవకారుణ్య సంఘం అని ఆంధ్రదేశంలో యున్నది. వారు అక్కడక్కడ కృషి చేస్తున్నారు. వారు దీనికి ఎక్కువ ప్రోద్బలం చేసి విశ్వనాధంగారి చేత బిల్లు

పెట్టించారు. అది లైప్ అయిపోంది. మళ్లీ గవర్నమెంటు బిల్లు వచ్చినది. దీనిని అమలు జరపడానికి కావలసిన ఏర్పాట్లు గట్టిగా చేయవలె. బిల్లు మాత్రం చూసు కొని సంతోషించడానికి పనికి వస్తుంది తప్పితే అమలు జరగడం కష్టం. దురదృష్ట వశాత్తు దేశంలో హేతువాదం పెరిగి ముందుకు వెళ్లాల్సింది బదులు యింకా మూఢా చారాలు విస్తృతంగా ఉండడం, వాటిని గురించి తీవ్రమైన ప్రచారం జరగకపోవడం. ప్రచారం జరిగే దానికన్న తక్కిన జనం అంతా ఉదాసీనత్వం వహించి ఏమి జరిగితే నాకేమి అని అనుకోవడం మంచిది కాదని, పబ్లిక్ ఒపీనియన్ దీనికి తోడుగా ఉండా అని ప్రభుత్వం వీటిని బాగా అమలుపరచి ఉపయోగపరచాలి. అసలు వ్యవహారం వదిలిపెట్టేసి కేసులు పెట్టడానికి ఉపయోగపడుతుంగని కూడ నాకు తెలుసు. ఎవరి మీదనో కోపం ఉంటే వీడు యిది చేశాడు అని దానికి ఉపయోగపరచుకొంటే గవర్న మెంటు అప్పుడు వస్తుంది. దేవాలయాలలో చేస్తున్నప్పుడు. జాతరలలో చేస్తున్న ప్పుడు గాని ఎవరూ రారు. కనుక తగువిధమైన యిన్‌స్ట్రక్షన్స్ గవర్నమెంటు పోలీసు డిపార్టుమెంటుకు యిచ్చి దీనిని ఎబ్యూజ్‌కు మాత్రం ఉపయోగపరచకుండా చూడమని ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు, (మల్లేశ్వరం) :— అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లు కొన్ని విధాలుగా బాధలు కలిగించేటటువంటి పరిస్థితులలో ఉన్నది. ఏదైనా ఒక బిల్లు డిపార్టుమెంటు వారు తయారుచేసి ప్రభుత్వం యిక్కడ పెట్టినప్పుడు అది చూడడానికి చాల ఆశయంగాను, ఆదర్శంగాను ఉంటుంది. అయితే యిది చట్టం అయిన తరు వాత అది అమలు పరిచేటటువంటి పరిస్థితులలో అనేకమంది అనేక విధాలుగా దానిని అధికారుల దగ్గర నుంచి, గ్రామాలలో కక్షలకుకూడ ఉపయోగించుకొని దానిని దుర్వి నియోగపరచేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ సందర్భంలో ఒక మాట చెప్పు తున్నాను. గేమింగ్ యాక్టు యున్నది. చీట్లపేక, స్టేక్ ఆడుతున్నటువంటి వాటిని రెయిడ్‌చేసి ఆఫీసర్స్ పట్టుకోవచ్చు, సంక్రాంతి పండుగ రోజున గ్రామాలలో కోడి పందాలు, లేక యితరత్రా పెట్టినప్పుడు ఆ సందర్భంలో డబ్బులు దొరుకుతాయి అని సర్కిల్ ఇనస్పెక్టరు దగ్గరనుంచి రెయిడ్‌చేస్తారు. పండుగకువచ్చిన క్రొత్త అల్లుళ్ళను కూడ తీసుకుపోయి జైళ్ళలోపెట్టిన పరిస్థితులు అనేకం ఉన్నాయి. మళ్లీవాళ్ళ మామలు వచ్చి వాళ్లను తీసుకొనిపోయారు.

శ్రీ జె. వెంగళరావు :— యాక్టులో అల్లుళ్ళకోసం ఎగ్జంప్షన్ ఎక్కడ యున్నది ?

శ్రీ బి. నిరంజనరావు :— ఎక్కడికో ఊరి బైటకు షికారుపోతే ఆ సంద ర్భంలో వాళ్లనుకూడ పట్టుకువచ్చి జైలులో పెట్టే పరిస్థితి యున్నది. ఎప్పుడూ రెయిడ్ చేయనటువంటి ఆఫీసరులుకూడ ఈ సందర్భంగా యిక్కడ 10 మంది చేర

తారు, చీట్లపేక ఆడతారు, యిక్కడ రెయిడ్ చేస్తే డబ్బులు, నగలు దొరుకుతాయని, రెయిడ్‌చేసి ఆ విధంగా పట్టుకుపోయినటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇంగ్లీషు జూరిస్‌ప్రుడెన్స్‌లో 10 మంది నేరస్థులు తప్పుకు పోయినా బాధలేదు గాని ఒక అమాయకునిమీద నేరారోపణచేసి అతనికి శిక్ష విధించడం మటుకు క్షమించడానికి వీలు లేదని యున్నది. ఇందులో కొన్ని కంట్రొవర్షియల్ పాయింట్స్ ఉన్నాయి. ప్రెసింక్ట్ అనే దానికి తెలుగులో ఆవరణ అన్నారు. ఆవరణ అనేది చాల పెద్ద మాట. ఎంతైనా ఆవరణ కావచ్చు. ఎక్కడో అమ్మవారు ఉంటే రెండు మైళ్ళ దూరంలో బండి కట్టుకొని అక్కడ భోజనం చేసుకోవాలనే సదుపాయంతో వస్తే వాళ్ళను కూడ యిందులోకి లాక్కువచ్చే పరిస్థితి యున్నది. ఎడొరేషన్ ను తెలుగులో ఆరాధన అన్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ జంతుబలులు యిచ్చేటటువంటి, పశుబలులు యిచ్చేటటువంటి ప్రదేశాలు ఈ జిల్లాలో యిన్ని చోట్ల ఉన్నాయి. ఈ తాలూకాలో యిన్ని చోట్ల ఉన్నాయి. అట్లాంటి నోటిఫైడ్ ఏరియాస్‌లో ఎవరూ చేయకూడదని పెట్టాలి గాని యింత వైడ్‌గా పవర్స్ యిచ్చేటట్లయితే సబార్డినేట్ ఆఫీసర్స్ మిస్‌యూజ్ చేసే సంఘంలో అమాయకులను దీనిక్రింద తీసుకువచ్చి, డబ్బుల కొరకు, కక్షకొరకు తీసుకువచ్చే పరిస్థితులు ఉన్నాయని మంత్రి గారు మరొకసారి ఆలోచన చేయాలి. ఈ క్లాజ్‌లో యింత వైడ్‌గా పవర్స్ యిస్తే మిస్‌యూజ్ చేస్తారని మనవి చేస్తున్నాను. కేవలం చట్టం చేసినంత మాత్రాన చాలదు. ఈ జంతుబలి ఫలానాచోట్ల యివ్వకూడదనే దానిమీద యింతవరకు ఒక్క డాక్యుమెంటరి చిత్రం యిన్‌ఫర్మేషన్‌వారు ఎక్కడా స్క్రీన్ చేసినట్లు నాకు కనిపించలేదు. ఎడ్యుకేట్ చేసే సైడ్ కూడ ఎటువంటి ప్రయత్నం జరగలేదు. ప్రిసింక్ట్, ఎడొరేషన్ అన్న వైడ్ పవర్స్ యిస్తున్నాయి. దీనిమీద చాల అభ్యంతరం యున్నది. మంత్రిగారిని పునరాలోచన చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు, (కొవ్వూరు) :— అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకొన్నాను. మన సంఘంలో ఉన్న మూఢ విశ్వాసం ఒకటి. పల్లె గ్రామాలలో గ్రామ తగాదాలకు దారి తీసేటటువంటి విషయాలు ఈ బిల్లులో ఉన్నాయని మనవి చేస్తున్నాను. అమాయక ప్రజలు, చదువురాని ప్రజలను ఆధారం చేసుకొని, మూఢభక్తిని ఆధారం చేసుకొని అమ్మవారు ఫలానిది బలి యిమ్మన్నారని ప్రజలను పురికొల్పి ఈ విధంగా జంతుబలి చేయడం జరుగుతోంది. ఒక మేకను బలి యిచ్చేటప్పుడు ప్రెసిడెంట్‌గారి మేకను ముందుబలి యివ్వాలి. మునసబుగారి మేకను ముందు బలి యివ్వాలి అని, తగవులు చేసుకొని బుఱ్ఱలు పగలకొట్టుకొని ప్రాణాలు పోగొట్టుకొన్న యిన్‌స్టెన్సెస్ గ్రామాలలో ఉన్నవి. అమాయక ప్రజల నాధారం చేసుకొని యిటువంటివి చేస్తున్నారు. గ్రామాలలో ఉండవలసినటు

వంటి శాంతియుతమైనటువంటి వాతావరణం ఈ యొక్క మూఢ నమ్మకాలతో స్పాయిల్ చేస్తున్నాము. మూఢ నమ్మకాలను పోగొట్టడము ఒక్కటే కాకుండా పల్లె సీమలలో మంచి వాతావరణం తీసుకురావడానికి కూడా చాల ఉపయోగపడుతుంది. కాబట్టి అందరు కూడ సమర్ధించాలని మనవిచేస్తూ మీకు థాంక్స్ చెపుతున్నాను.

శ్రీ ప్రతాపరుద్రరాజు (నాగూరు) :— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు సాముదాయకంగా మంచిది కావచ్చుగాని ఆంధ్రదేశంలోగాని, హిందూ దేశంలోనైతేనేమి శైవ శాక్తేయ, వైష్ణవ మతములు అని మూడుమతములు ఉన్నాయి. శాక్తేయమతానికి ముఖ్యంగా కావలసింది బలి. పూర్వంనుంచి శాస్త్రోక్తంగా బలి జరుగుతున్నది.

'బలిదాన వినా దేవి హింసం సర్వత్ర వర్జయేత్' అని శాస్త్రంలో యున్నది. మాంసం, పరివిధం హేయం జల ఖేచర, భూచర, ఈ విధములైనటువంటి మాంసములు ఉపయోగిస్తూ బలిదానం చేయడం ఈ మత ఆచారం అయి ఉంటూ ఉండగా, హిందూ మతంలో ఉండుకున్నటువంటి ఆచార విరుద్ధమైనటువంటి సాంకేతికం యిప్పుడు పెట్టినందువల్ల ప్రజలకు చాల నష్టం కష్టంకూడా ఉంటుంది. ఈ విధానాన్ని అనుసరించి పోలీసు ఆఫీసర్స్, ప్రజలయందు ఉన్న రాగద్వేషాలను మరీ విపులం చేస్తూ అల్లరి చేయడానికి కూడా దోహదం అవుతుందేమోనని అనుకుంటున్నాను. పల్లెప్రాంతాలలో ఉన్నప్రజలు చేలు కోసుకుందాం అంటే బిడాంటలి అని ఒక కోడి కోస్తారు. దేముడికో దెయ్యానికో మొక్కుబడి అంటారు. వారు చేసేది తప్పు అంటే నిత్యం మనం తినడం మానేస్తున్నామా? మత్స్యం మాంసం రెండు తింటున్నాము. మద్యం ఎక్కువ అయింది. అట్టి స్థితిలో అదంతా తప్పు లేనిది, యిది ఒక్కటే తప్పు అని అనడం ఏమిధర్మం? మనం నిత్యం తినడం మానేసేటట్లయితే ఈ బలి విధానం కూడ మానేయడం మంచిది. కోడి పందాలు చేయవచ్చు. మెండిపందాలు చేయవచ్చు. తప్పులేదు. రక్తం విరజిల్లుతూ ఉంటుంది. నిత్యం చూడడానికే కంటకంగా ఉన్నటువంటి మెండిపందాలు గుద్దుకుంటూ ఉంటే-రక్తం మనుష్యులపై త్రుళ్లుతూఉంటే అంతా ఉత్సాహంగా చూడడానికి తప్పులేదా? కోడి పందాలు చేస్తుంటే తప్పులేదా? మత ఆచారంగా ఉన్నటువంటివి శాస్త్రోక్తంగా ఉన్నటువంటివి నిషేధించడం తప్పు అని అనడం కొండ ప్రాంత ప్రజలు నిషేధిస్తారు. అంతేకాకుండా సంఘవిద్రోహాలకు కారణం అవుతాయి, చాల ప్రమాదకరం అవుతుందని కూడ నేను మనవిచేస్తున్నాను. పల్లెప్రజలలో మాత్రం యిది అరికట్టడం సాధ్యంకాదు. జరగబోదు. ప్రొహిబిషన్ యాక్టు ఏ విధంగా వర్తించినదో యిది ఆ విధంగా వర్తిస్తుందని మనవి చేస్తున్నాను. అన్ని తెలిసిన విషయాలే. మనం తింటున్నవే. తినవలసిన వాటికి చేసుకొన్నందువల్ల తప్పా. మన నిత్యకృత్యంలో చేస్తున్నాము. పశుబలి చేయకపోయినా, కోడి కోసుకుంటున్నాము.

మేకలు కోసుకుంటున్నాము. చేపలు తింటున్నాము. మత్స్యం మాంసం, మద్యం కూడ జరుగుతున్నవే. అది ఏది తప్పు లేనిది యిదే తప్పు అయిపోయింది. విపరీతమైన ఆలోచనగా ప్రజలకు చాల విడ్డూరంగాను, కష్టంగాను ఉంటుంది. అరికట్టడం చాల కష్టం అని మనవి చేస్తున్నాను.

డా. టి. ఎస్. మూర్తి :— అధ్యక్షా, ఈ బిల్లును స్థూలంగా నేను ఆమోదిస్తున్నాను. అయితే కొన్ని వ్యవహారాలు ఉన్నాయి. సోషల్ లెజిస్లేషన్ ఏమి చేసినప్పటికి కూడా దానిని అమలులో పెట్టలేనటువంటి అసమర్థత మన కండ్లముందర కనబడుతున్నది. ప్రొహిబిషన్ బిల్లు పెట్టాము. విత్‌డ్రా చేసుకున్నాము. విత్‌డ్రా చేసుకోవలసివచ్చినది, వరకట్నాల బిల్లు పెట్టారు. వరకట్నాలు దొంగతనంగా యిస్తున్నారు. ముందరే మాట్లాడుకొని చేసుకుంటున్నారు. స్మోకింగ్ స్ట్రిక్టిలీ ప్రొహిబిటెడ్ అని వ్రాస్తారు. ఎక్కడో ఒక చోటగాని అందులోనే ఎక్కువ స్మోకింగ్ జరుగుతుంది. బస్సులలో, సినిమాలలో, ఈ సోషల్ లెజిస్లేషన్ పోలీసు వారు డబ్బు చేసుకోడానికి ఉపయోగిస్తున్నది. అది మాత్రం మనకు కనిపిస్తున్నటువంటి నగ్న సత్యం. ఏదో ఒక విధంగా కేసు బనాయించి, నిజంగా అఫెన్స్ చేసినట్లయితే వెనక నుంచి పిలచి నెమ్మదిగా 15, 20 తీసుకొని జేబులో వేసుకొనేదానికి ఉపయోగిస్తున్నది. కాగ్నిజబుల్, నాన్ కాగ్నిజబుల్ ఎన్ని చేసినా అల్టిమేట్‌గా కేసు పెట్టవలసినది పోలీసువారు. కనుక వాళ్ళలో మొట్టమొదట ప్రచారం చేసి, వాళ్ళను ముందర కన్విన్స్ చేసి వలంటరి ఫోర్స్ క్రింద వాళ్ళను తయారు చేయకపోయినట్లయితే యిటువంటి లెజిస్లేషన్స్ ఎన్ని పెట్టినా దండుగే అవుతుందని మనవి చేస్తూ, మొట్టమొదట పోలీసు వారిలో దీని విషయం తగినటువంటి ప్రచారం చేసి దానికి కన్విన్స్‌డ్‌గా ఉండేటటువంటి వలంటీర్స్‌గా తయారు చేసినట్లయితే మంచిగా అమలు జరుగుతుందని చెపుతున్నాను. రు. 300 లు మూడు నెలలు కఠిన శిక్ష అని పెట్టారు. ఇప్పటికే బాగా ప్రబలిపోయింది. నేను వైద్యం చేస్తున్నచోట ఎంతో కష్టపడి, వైద్యంచేసి నేను బ్రతికించానని అనుకుంటే ఆఖరి టైమ్‌లో ఉప్పలమ్మకి మొక్కుతున్నానని, నా మీద ఉన్న క్రెడిట్ తీసివేసి ఉప్పలమ్మకు లాగేస్తారు అన్నీ. ఇటువంటి పరిస్థితులలో మూడు నెలలు కఠినశిక్ష అంటే చాల కష్టం అవుతుంది. కనుక యిది అమెండ్ చేసి మూడు వందల రూపాయలు అట్టిపెట్టి మూడు నెలల యింప్రిజన్‌మెంట్ తీసివేస్తే బాగా ఉంటుందేమో మంత్రిగారిని ఆలోచించమని కోరుతూ తమరు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం. (గుడివాడ) :— సభాధ్యక్షా, ఇది ఎప్పుడో చేయవలసినటువంటి బిల్లు. ఇప్పటి వరకు జీవకారుణ్యం మొదలైన సంస్థల ద్వారా

బహుళ ప్రచారం జరుగుతూనే యున్నది. నా చిన్న నాడే దున్నపోతులను వాటిని, అమ్మవారి జాతరల పేరిట బలి యిస్తూ ఉండేవారు. అనాచారాలవల్ల, ఆరోగ్య సూత్రాలను పాటించకపోవడం వల్ల కలరా యిత్యాదులన్నీ వస్తే ఆ పేరిట నోరులేని జంతుజాలాన్ని బలి యివ్వడం జరుగుతూ ఉన్నది. ఇళ్ళలో కోసుకుతినేవారి సంగతి వేరే. అహింసా సిద్ధాంత పూర్వకంగా దేముళ్ళ పేరిట, మతం పేరిట హత్యలు చేయరానటువంటి పని. నేను విన్నాను. పసికందులను కూడ, గొర్రెలను, మేకలను పెంచేటటువంటివారు పాలు విడువకుండానే అ పిల్లలను ఈశ్వరాలయంలో వదలిపెట్టి వచ్చేశేవారట. అలాంటి సాంప్రదాయాలు ఉన్నాయి. ప్రొహిబిషన్‌కు దీనికి సంబంధంలేదు. అది కూడ మన కోటు. అధికారులు, అనధికారులు యిద్దరు ఏకమై పనిచేస్తే చేయలేనటువంటి పని ఏమి యున్నది. బ్రిటిష్ ప్రభుత్వాన్ని యిక్కడ నుంచి వెళ్ళగొట్టడానికి పని చేసినటువంటి వాళ్ళం, మనవల్ల కాని పని ఏమి యున్నది? మనకు స్వతంత్రం వచ్చిన తరువాత అధికారం మన హస్తగతం అయినప్పుడు ఆర్థిక శాసన బలం, హంగుబలం. సమస్త బలాలు ఉన్నప్పుడు ఈ పని చేయలేము అనడం నిజంగా అనాలోచితమైన విషయమని నా అభిప్రాయం. అందుచేత ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించి అందరు కలిసి యిది అమలుపరచే విషయంలో పూనుకొని పని చేస్తారని వెంటనే దీనికి తగిన రిజల్టు మనం చూపించగలుగుతామని నా విశ్వాసం. అందుచేత నేను ఈ బిల్లును మనసారా, త్రికరణ శుద్ధిగా బలపరుస్తున్నాను.

Sri G. Sivaiah :—Sir, I support this Bill for three reasons. The first one is, the original Act is confined only to Hindu temples whereas this amending Bill seeks to extend it to all places, perhaps covering all religions. That is a very good thing. The Government has at least done a wise thing in extending it to all other places. The second reason is, probably it will have humanitarian outlook in this aspect and this also is very good. But I have got only one doubt about it; are we trying to empower the police to extract more money and become more corrupt, by giving these powers? That is what I fear, Sir, and if I am freed from that fear I will be the first man to support this Bill, in spite of supporting it even now. Therefore, we need to be more careful in this respect. For these three reasons, I support this Bill, Sir.

Sri B. Niranjana Rao :—For giving more police powers?

Sri G. Sivaiah :—Under this amending Bill the police may try to interfere in every place and interpret it in a different way. Therefore, the Government has to take care and be very careful: the police should conduct themselves in a proper way and not to harass innocent people.

శ్రీ పానుగంటి పిచ్చియ్య :— అధ్యక్షా, ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అరణ్యప్రాంతాలలో వుండే కోయలు, స్థితిమంతులు ఎవరైనా చనిపోతే ఒక పశువును తీసుకొచ్చి, ఒకరు కొమ్ములుపట్టుకొని త్రాడుకట్టి, మరొకరు తోక పట్టుకుని గుంజూతూ తీసుకువచ్చి, మరొకరు గొడ్డలితో మెడమీద నరికి, చంపుతూ వుంటారు. ఇది పల్లెలలో జరుగుతూ వున్నది. దేవాలయాలలో కోళ్లు, యాటలు, దున్నపోతులు యిటువంటివి బలి యివ్వడం కూడా జరుగుతూ వుంటాయి. అలాగే పందాలు వేసుకుంటూ వుంటారు. వందలకొలది, వేలకొలది కోళ్లు, పుంజులు హింసచేయబడి, చంపబడుతూ వుంటాయి. దానిని కూడా యీ బిల్లులో పొందుపరిస్తే బాగుంటుంది. హింసాకాండతో నిండు ప్రాణాలను బలవంతంగా తీసి పొట్టనబెట్టుకోవడం అధర్మం. పల్లెలలో తమ ఆనందానికి, సంతోషానికిగాను కోడిపందాలు, గొర్రెపొట్టేళ్ళ పందాలు ఏర్పాటుచేసి వేలమంది చూస్తూ అనేకమైన ప్రాణాలను బలిచేస్తూ వుంటారు. దీనిని కూడా నిషేధిస్తే బాగుంటుంది. దానిని కూడా యిందులో పొందుపరిస్తే బాగుంటుంది. ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అక్కినేని భాస్కరరావు :— అధ్యక్షా, ఒరిజినల్ బిల్లులో - 'హింసా దేవాలయాలలో, లేక వాటి ఆవరణలలో' మాత్రమే అనే మాటకు బదులుగా 'సార్వజనిక మతపూజ లేక ఆరాధనా స్థలము మరియు మతపూజకు సంబంధించిన లేక ఊరేగింపులో' అని యీ బిల్లు యీ సవరణతో వస్తున్నది. అందువలన, యీ బిల్లు ఎప్పుడో పాస్ అయినది. మతపూజ అనేది, యీ పద్ధతిలో ఆయా మత సంస్థలలో జరుగుతూ వుండేటటువంటిది నిషేధించబడింది కాబట్టి, మరి ఎక్కడయినా ఏదో పేరుపెట్టుకుని యీ బలి జరుగుతుంది కాబట్టి, బహుశా యీ మాట చేర్చవలసిన అవసరం కలిగి వుంటుంది. అందుచేత, మత సంస్థలలో జరుగకూడదు అని అన్నదానికి ఆ చట్టాన్ని దుర్వినియోగపరచే ఉద్దేశంతో మరొకచోట జరుగుతుందని, దానిని నిషేధించడానికి సంబంధించిన వ్యవహారం కాబట్టి యిది పాత కథేగాని, కొత్త కథేమీ కాదు, దీనిని కొత్త కథక్రింద తీసుకోవలసిన అవసరం కనిపించదు, ముఖ్యంగా, ఏదయినా ఒక చట్టం, బాగా, విస్తృతంగా ప్రచారం కావలయునంటే వానికి తగు కాలపరిమికి వుండాలి, ఇది చాలా చిరకాలంగా జరిగినటువంటిది. మన దేశంలో అనేక ఉద్యమాలతోబాటుగా యీ ఉద్యమంకూడా - జంతుబలి నిషేధం, మత సంస్థలలో జరగకూడదనేది విస్తృతంగా ప్రచారమైనటువంటిది. ఈ మధ్య కొంతకాలంగా ఆగిపోయింది. అయితే చట్టం చేయడంతో మా బాధ్యత అయిపోయిందనే విధంగా ప్రభుత్వం ఆలోచించడానికి వీలులేదు, ఆచరణలోకూడా సక్రమంగా యిదిఅమలుజరిగేటట్లు ప్రచారంపొందేటట్లు చూడవలసిన బాధ్యతకూడా ప్రభుత్వంపైన వున్నది. అందుచేత, యిప్పటికైనా యీ బిల్లువచ్చినందుకు మనం సంతోషపడవలసివున్నది. దీనిని

గట్టిగా అమలుజరపవలసిన అవసరంకూడా వున్నది. ఎందుకంటే, ఏదితీసుకువచ్చినా, పోలీసువారు దుర్వినియోగం చేస్తారు అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇది జరగక పోయినందువలన, జరిగే అక్రమాలు వుంటే, ఎక్కడయినా అలాంటి దుర్వినియోగం జరిగినప్పుడు, పోలీసు ఆఫీసర్ను దానిని నిషేధించడానికి. వారిని అదుపులో పెట్టడానికి అవకాశముంటుంది. కాబట్టి, యీ బిల్లును అందరూ ఆమోదించడం సబబు అవుతుందని మనవి జేస్తున్నాను. ఆ రీత్యా దీనిని నేను బలపరుస్తున్నాను.

( Dr. T. S. Murthy in the Chair )

Mr. Chairman :—I have to announce that amendments to the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition Act 1950 will be received upto 12 Noon today.

శ్రీ టి. సి. రాజన్:— అధ్యక్షా, ప్రభుత్వం తీసుకువచ్చిన యీ బిల్లుపట్ల ఎవరికీ అభ్యంతరం వుండదని నా భావన. కాని, కొందరికి లోపల కష్టంగా వుంటుంది. చాలామంది మన శాసనసభ్యులలోగూడా కోడి పందాలు, గొర్రెపొట్టేళ్ళ పందాలపైన ఆశలు వుండేవారు, మమకారం వుండేవారు వున్నారు. అలాంటివాటిపై నిషేధం తీసుకువస్తూ వచ్చిన బిల్లుకు సంబంధించి వారికి లోపల కష్టంగా వున్నప్పటికి, నిజానికి యిది ఎప్పుడో తీసుకురావలసినటువంటిది. దీనిని చాలా కఠినంగా అమలు జరుపవలసిన అవసరంకూడా వున్నది. కొన్ని సందర్భాలలో, ఇలాంటి జాతర్లలో చాలామంది ప్రజానీకం చాలా కష్టపడుతూ వుంటారు. ఎందుకంటే, విపరీతంగా త్రాగి జంతు బలులపై ఉద్రేకం కలిగి, లేనిపోని వెర్రికూతలు కూస్తూ విపరీతమైన విచ్చలవిడి తనంతో ప్రవర్తించడంకూడా జరుగుతూవుంటుంది. దీనివలన కొంతమంది ఇళ్ళలోనుండి బయటకు రాకుండా లోపలనేవుండే పరిస్థితులు వున్నాయి. అందువలన యిలాంటివాటిని నిషేధించవలసిన అవసరం తప్పకుండావుంది. తిరుపతిలో ఒక పెద్ద జాతర జరుగుతుంది. జిల్లా కలెక్టర్ బి. కె. రావుగారుకూడా ఆ మూకను అదుపులో పెట్టలేక నిష్ఫలులయ్యారు. త్రాగి తందనాలాడుతూ, జంతుబలిపై ఉద్రేకంతో రెచ్చిపోయి విచ్చలవిడిగా, అదుపులో పెట్టడానికి వీలులేని విధంగా ప్రవర్తిస్తూవుండడం జరుగుతూవుంటుంది. అందుచేత ఒకచోట అని గాకుండా మొత్తంగా యీ జంతు బలిని నిషేధించడం చాలా ముఖ్యమైనది, అవసరమైనది అని మనవిజేస్తున్నాను. అంతేగాక, మతం పేరుతోను, దేవుని పేరుతోను యింకా యీ మూఢనమ్మకాలతో జంతువులను బలి యివ్వడం జరుగుతూవున్నదంటే యిది చాలా సిగ్గుచేటు. మహానంద గారు చెప్పినట్లుగా, ఇటువంటి చట్టం ఒకటి వున్నదని, దానిని ఉల్లంఘిస్తే చాలా కఠినంగా శిక్షింపబడతారని, దీన్నిగూర్చి మారుమూల పల్లెలలో విస్తృతంగా ప్రచారం జరగాలి. ప్రభుత్వంచేసే ఏ చట్టంగూడా గెజెట్‌లో పబ్లిష్ అవుతుందిగాని, ప్రజలకు ఎంతమాత్రం తెలియడంలేదు. తెలిసేట్లుగా చేయాలి. హోం మినిష్టర్‌గారికి మరొక విన్నపం. మన పోలీసులుకూడా దీనిని జాగ్రత్తగా అమలు జరిపేట్లుగా చూడాలి.

ఏదో అయిదు, పది రూపాయలు తీసుకొని వేరే ఎక్కడయినా చేసుకోమని వదిలేసే సందర్భాలుకూడా వున్నాయి. అలాంటివి గనుక పై అధికారులకు తెలియజేస్తే స్థానికమైన పోలీసులపైన కఠిన చర్యలు తీసుకునే విధంగాకూడా వుండాలి. ఏ బిల్లులోను పోలీసుపై చర్య తీసుకొనే విధంగా వుండదు. కాని, యిటువంటి ముఖ్యమైన చట్టాలకు సంబంధించి పోలీసు గనుక జాగ్రత్తగా ప్రవర్తించకపోయినట్లయితే వారిపైన తగుచర్యలు తీసుకొనే అవకాశం వుండాలి. పవిత్రమైన తిరుపతి పట్టణములో, పలమనేరు పట్టణములో యిలాంటి జాతరలు ఇప్పటికి జరుగుతున్నాయి. ఏదయినా బలి యిచ్చి ఆ రక్తాన్ని తీసుకువచ్చి అమ్మగారికి - ఆ దేవతకు - బలి యిస్తేతప్ప ఆమె కరుణ తమపై పడదనే మూఢనమ్మకం వున్నది. ఇది తప్పు అని ప్రచారంచేసి, యీ విధంగా జరగకుండా ప్రభుత్వం తగు కఠినమైన చర్యలు తీసుకుంటే సంఘానికి చాలా సేవ చేసినవారవుతారు. ఈ బిల్లును మేముకూడా సమర్థిస్తున్నాము.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి: (పిఠాపురం) :— అధ్యక్షా, ఈ జంతు బలిని నిషేధించడం చాలా మంచిది. ఈ చట్టానికి నేను హృదయపూర్వకమైన నా సహకారాన్ని కూడా తెలియజేస్తున్నాను. పూర్వం నుంచి కూడా ఆయా దేవతలకు జంతు సంతతినేగాక, మనుషులను కూడా బలి యిచ్చే పరిస్థితులనుగూర్చి మనం తరుచు వింటున్నాం. ఏదయినా స్ఫోటకం యిలాంటి అంటువ్యాధులు ప్రబలినప్పుడు దేవతలకు బలి యివ్వకపోవడంవల్ల యిలా జరుగుతున్నదని, బలి యివ్వడం అవసరమని పల్లెటూరిలో ముసలమ్మలు, అమాయకులు, మూఢ నమ్మకంతో యిటువంటి పనులు చేయడం జరుగుతూవున్నది. ఈ మూఢ నమ్మకాన్ని, దేవతలు బలి యివ్వకపోతే తమను ఏదో చేస్తారనే భయం నుండి ప్రజలను, తప్పించవలసిన అవసరమున్నది. అందుకుగాను, తగు ప్రచారం చేయడం, ఆ పరిస్థితులను నిషేదించడానికి సక్రమమైన పద్ధతిలో చేయడానికి పోలీసులకు తగు అధికారాలను యివ్వకపోవడం. ప్రజల మనసులలో మానసికమైన మార్పు తీసుకురావడానికి ప్రయత్నించడం యిటువంటిది జరిగితే పరిస్థితి అదుపులోకి రావడానికి అవకాశముంటుంది, లేకపోతే ప్రజల నుండి వేరే విధమైన రియాక్షన్ కూడా రావడానికి అవకాశమున్నదని మనవి జేస్తున్నాను, ఈవిషయాన్ని కూడా గమనించవలసినదిగా కోరుతున్నాను. ఆ విషయాన్ని గమనించకుండా, ప్రజలలో దీనికి సంబంధించి తగుప్రచారం చేయకుండా, విపరీతమైన యాక్షన్ ఒక్కసారిగా తీసుకుంటే దారినబోయే శాసనసభ్యులను, పెద్దలనువారు దూషించే పరిస్థితులుకూడా వస్తాయి. కాబట్టి, యీ విషయాన్నికూడా గమనించవలసివున్నది. ప్రజలను యీ మూఢ నమ్మకాలనుండి తప్పించడానికి ప్రయత్నించాలి. దేవతలు బలియివ్వకపోతే తమను కరుణించరనే భయాన్ని పోగొట్టాలి. అందుకుగాను, అవసరమైన కార్యక్రమాన్ని కూడా చేపట్టాలి. అందుకుగాను, కఠినమైన శిక్షలు వేయడం కొంత

కాలం వరకు ఆపి. దానిని సడలించి, ప్రాణహింస తప్పు అని ప్రచారం చేసి, దేవతల భయం నుండి ప్రజలలో, ఆ మూఢ నమ్మకం పారద్రోలడానికి కార్యక్రమం చేపట్టి వారు యీ హింసను చేయకుండా వుండే వాతావరణాన్ని కలుగజేయడం అవసరమని చెబుతూ, యీ బిల్లును సపోర్టు చేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా. సభ్యులందరూ దీనిని బలపరచినప్పటికీ కూడా నేను మాత్రం దీనిని బలపరచలేకపోతున్నాను. నేను మోరల్‌గా కన్విన్స్ అయినప్పటికీ. గవర్నమెంటు దీనిని ఎన్‌ఫోర్సు చేయడం ఇంపాసిబుల్ అని నా నమ్మకం. ఇప్పటికి ప్రభుత్వం అనేక చట్టాలని చేసింది. చేసిన చట్టాలను వేటిని కూడా సక్రమంగా ఎన్‌ఫోర్సు చేయలేక పోతున్నారు. ప్రొహిబిషను గురించి చట్టం చేసినప్పటికీ కూడా ఇల్లిసిట్ డిస్టిలేషన్సు బ్రహ్మాండంగా సాగుతున్నాయి. ప్రభుత్వానికీ. ముఖ్యమంత్రిగారికీ ఎన్ని రిప్రజెంటేషన్సు చేసినప్పటికీ కూడా వారు ఏమీ చేయలేక పోతున్నారు. కొన్ని గేమ్సు, కాటన్ మార్కెట్టు కూడా పబ్లిక్‌గా జరుగుతున్నాయి. ఇది పోలీసువారి కందరికీ తెలుసు. ఐనప్పటికీ ఏమీ చక్ చేయలేకపోతున్నారు. వెంగళరావుగారు పవర్‌ఫుల్ హోం మినిష్టరుగారు అనుకునేటప్పుడు వారు యిటువంటి యింపొటెంట్ లెజిస్లేషను తేవడానికి ప్రయత్నం చేయడం సక్రమం కాదనుకుంటాను. ఇది వారికి మంచి పేరు కంటే చెడ్డపేరే ఎక్కువ తెస్తుంది. ఇది పోలీసు వారు చెడు ప్రాక్టీసెస్‌తో లంచాలు తీసుకోడానికే అవకాశం కలుగజేస్తుంది తప్ప దీనివల్ల ప్రజలనేమీ రిఫారం చేయలేరు. ఈ లెజిస్లేషను తేవడం కంటే ప్రజలను వెర్సుయేడ్ చేసి యీ అలవాట్లనుంచి తప్పించడానికి ప్రయత్నం చేయాలి. ఇది నిమిషాలలో, చట్టాలవల్ల జరిగే పనికాదు. ప్రజలలో భయం క్రియేట్ చేస్తే యిది జరగదు. ఇది ఏజస్ నుంచి వస్తున్న అచారం. పబ్లిక్ ప్లేసెస్‌లో దేవునికి బలియివ్వవద్దు అంటున్నారు. సంక్రాంతి పండుగకు మూడవ రోజున పూజచేసి కోడిని కోసే ఆచారం వున్నది.

శ్రీ జె. వెంగళరావు :— ఇంట్లో కోసుకుంటే దానికేమీ ప్రొహిబిషనులేదు,

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అయితే పబ్లిక్ ప్లేసెస్‌లో ఒకటి యింట్లో ఒకటీనా? దీనిని ఏ విధంగా ఎన్‌ఫోర్సు చేయగలరు? In the name of God, why this glaring anomaly? ప్రజల సెంటిమెంట్సును ఏ విధంగా మార్చగలరు? వాళ్లు యిది దేవునికోసం చేస్తున్నవని, ఇటువంటి విషయాలలో యిదివరకు ప్రభుత్వం చేసిన చట్టాలను సక్సెస్‌ఫుల్‌గా ఎన్‌ఫోర్స్ చేయగలిగారా? దీనివల్ల గవర్నమెంటు హాశ్యాస్పదం కావడంతప్ప గవర్నమెంటుకు వచ్చే క్రెడిట్ ఏమీలేదు, దీనికి 99 పర్సంట్ ప్రజల సహకారం వుండదని భావిస్తూ నేను దీనిని విత్‌డ్రా చేసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. లక్ష్మారెడ్డి, (ఘనపూర్) :— అధ్యక్షా, ప్రభుత్వం యీ చట్టంవల్ల ఏమి చేయదలచుకున్నదో స్పష్టంగా చెప్పకుండానే. చేయదలచుకున్న దానిని సాధించడానికి అవసరమైన సాహసంతో చేయవలసిన కర్మకాండ కూడా చేయకుండానే కాలయాపన కోసం కొన్ని చట్టాలు తెస్తున్నట్లుగా కనుపిస్తున్నది. జీవకారుణ్య దృష్టితో తీనిని చేస్తున్నట్లుగా గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. అయితే యిండ్లలో యీ జంతు బలి చేసుకోవచ్చు అంటున్నారు కాబట్టి యిందులో జీవకారుణ్యం కూడా లేదు. పబ్లిక్ ప్లేసెస్‌లో చేయకూడదు, ప్రయివేటు స్థలాలలో చేసుకోవచ్చు అంటున్నారు. పబ్లిక్ న్యూసెన్సును అరికట్టడానికి చేస్తున్నారని, వారు చెప్పకపోయినా, మనం అనుకోవలసివుంటుంది. కానీ సమాజంలో మూఢనమ్మకాలున్నంత వరకూ యిది జరుగుతూనే వుంటుందని నేననుకొంటున్నాను. దీనితో యిక్కడున్న నూరు శాతం సభ్యులు ఏకీభవిస్తారు. మార్క్స్ చెప్పారు, దేవుడు అనేది మానవునికి ఒక మత్తుమందు వంటిదని, దీనికి మూల కేంద్రాలు దేవాలయాలు. దీనికంతటికీ కారణ భూతమవుతున్న యీ దేవాలయాలను, సాహసం వుంటే యీ దేవాలయాలను నిషేధించి, దేవాలయాలకు వెళ్లేవారిని అరికట్టి పబ్లిక్ న్యూసెన్సు అరికట్టడానికి ప్రయత్నించాలి. ఈ మూలకారణాన్ని ఎందుకు తొలగించరు? హాఫ్ హార్టెడ్‌గా యిట్లా ఎందుకు చేయాలి? మూఢనమ్మకాలమీద విశ్వాసం లేదనే నమ్మకం వుంటే, పబ్లిక్ న్యూసెన్సును అరికట్టాలనే సద్బుద్ధి వుంటే దేవాలయాలు లేకుండా చేయమనండి. ప్రయివేటు స్థలాలలో చేసుకుంటే జేసుకోవచ్చంటున్నారు కాబట్టి వారిని యిళ్ళలో గుడులు కట్టుకోమని చెప్పమనండి. పబ్లిక్ స్థలాలలో న్యూసెన్సుగా తయారయ్యే యీ గుళ్ళవంటి వాటిని నిషేధిస్తే సంతోషించేవాడను. ప్రభుత్వానికి చేయదలచుకున్నదేమిటో స్పష్టంగా తెలియదు, చేయదలచుకున్నదానిని సాధించడానికి సాహసం లేదు. కేవలం కొంతమంది స్వార్థపరులకూ, లంచగొండి ఉద్యోగులకూ అవకాశం కలగడానికే యీ బిల్లు తెస్తున్నారు కానీ యింకెందుకూ కాదని మనవి చేస్తున్నాను. ఆహార పదార్థాలలో కల్తీ చేయకూడదని చట్టం వున్నది. ఆవాలలో ఏవో గింజలు కలుపుతున్నట్లు, కాఫీ పొడరులో గుర్రపులద్దె కలుపుతున్నట్లు వస్తున్నది. దానికి సంబంధించి ప్రభుత్వం ఏ ఉద్యోగినైనా శిక్షించిందా? పాలల్లో నీరు కలిపిన వారినుంచి వందలకొలదీ వసూలు చేస్తున్నారు. అలాంటి ఉద్యోగులను పోషించడానికీ, ఇంకా కొంతకాలం వారిని ఆ పదవులలో వుంచడానికీ యిది ఉపయోగిస్తుంది. అంతేకాని ప్రభుత్వం అనుకునేది ఆవంత కూడా జరగదని నేను మనవి చేస్తున్నాను. కావాలంటే నేను ఛాలెంజి చేస్తున్నాను. ఈ బిల్లు వల్ల కాలయాపన, లోకంలో హాస్యాస్పదం కావడం తప్ప మరేమీ లేదని మనవి చేస్తున్నాను. సాహసంతో పబ్లిక్ కేంద్రాలలో న్యూసెన్సుగా వున్న దేవాలయాలను, వాటికి వెళ్ళడాన్ని అపుచేస్తూ బిల్లుతెస్తే నేను సంపూర్ణంగా ఏకీభవించడానికి సిద్ధంగా వున్నాను.

మిస్టర్ చైర్మన్: 'టోటల్ బాన్ ఆన్ గాడ్' కావాలంటారు.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశమేమిటో గవర్నమెంటు సరిగా ప్రకటించలేకపోయిందని నేను అనుకొంటున్నాను. బిల్లులో ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్ వున్నాయి కాబట్టి అవే ఉద్దేశాలంటున్నారు మంత్రిగారు. ఆ ఉద్దేశాలు సదుద్దేశాలా? అందుకే దీనిమీద అనేక ప్రశ్నలు వస్తున్నాయి, పురాతన అనాగరిక అచారాలను అరికట్టాలంటే దీనితోకాదు, శాక్రిఫైస్ అంటే దేవాలయాలలో సాధారణంగా మేకనో మరొక జంతువునో బలి యిచ్చి నలుగురూ తినడానికి పంచుకుంటారు. దేవుడి పేరు చెప్పి మామూలు మోసాలు చేస్తున్నట్లు, తిండి విషయంలో కూడా మేకలనూ, దున్నపోతులనూ చంపుకొని తింటూవుంటారు. అది తప్పు అంటే యింట్లో తినేవారిని కూడా మానిపించాలి. ఇది హింస, జీవహింస, జీవకారుణ్యం కోసం అంటే నేను కూడా అంగీకరిస్తాను. నేనుకూడా ప్రయోగం చేశాను. గవర్నమెంటుకు బుద్ధి సరిగా లేదు, క్లియర్ కట్ థింకింగ్‌లేదు. ఇంట్లో తినేవి కూడా మానిపించాలి.

శ్రీ జె. వెంగళరావు :— కాకాని వెంకటరత్నంగారు ఎక్కువగా కోళ్లు, గుడ్లు, చేపలు తినాలని ప్రచారం చేస్తుంటే.

శ్రీ సి. వి. కె. రావు ;— అందులో అర్థమున్నది. శాక్రిఫైస్ అనేదానికి హిందూ దేవాలయాలలో కాళీ, అమ్మవారు అని పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి, శాక్రిఫైస్ అంటే డిఫినిషను వున్నది. It means killing or maiming of any animal or bird for the purpose and with the intention of propitiating any deity. దేవుని విషయంలో ఆచారానికి వ్యతిరేకమైతే అంగీకరిస్తాను. కాని అది కాదు. ప్రతి మంత్రీ దేవాలయానికి వెళ్ళి, తిరుపతివెళ్ళి గుండు చేయించుకొని, దణ్ణం పెట్టుకొని వస్తూవుంటారు. దేవునియందు వారికి విపరీతమైన విశ్వాసం. వారు నాగరికులు కాబట్టి ఆ రకంగా చేస్తున్నారు. అనాగరికులైన వారు జంతువుని తీసుకువెళ్ళి బలి వేస్తే వరం వస్తుందని అనుకుంటారు. అది అనాగరికం ఐనప్పుడు దానిని మాన్పించడానికి ప్రయత్నం చేయాలి. సాధారణంగా ప్రతి కుటుంబం ప్రతి సంవత్సరాది నాడు కోడిని బలి యిస్తారు. సగం కోసేవారు కూడా ఉంటారనుకోండి.

ఒక గౌరవ సభ్యుడు :— సగం కోసే వారెవరు ?

శ్రీ సి. వి. కె. తావు :— మీరే. ఇది అనాగరిక పద్ధతి. ముందు ఊరేగించాలి. తరువాత తీసుకువస్తారు. డప్పులు వాయిస్తారు. ఇది అనాగరికమైన పద్ధతి. ఐతే మంత్రులు వచ్చినప్పుడు ఊరేగింపులు ఎట్లా ఉన్నాయి ? బలి ఇవ్వడం లేదనుకోండి. కాని ఒక బలి చేస్తున్నారు. విమర్శ, బలికంటె అన్యాయమైనది. ఈ పద్ధతి పోవాలి. ఎవరో పది మంది అనాగరికులు తినడానికి కోడినో, మేకనో, పందినో కోసుకునే పద్ధతి పోవాలి. ధీనిలో మార్పు రావాలి. ఇదంతా సాడిజం.

నక్సలైట్లు అనే పేరుతో మంత్రిగారు ప్రతి వారిని చంపివేస్తున్నారు. జైలులో పెట్టి తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను ఏడిపించే బదులు పోలీసు వానికి గన్ ఇచ్చి చంపేస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— దీనిని రికార్డు నుంచి ఎక్స్‌పంజ్ చేయాలి, అధ్యక్షా.

శ్రీ సి. వి. కె. రావు :— అంత సిగ్గుగా ఉంటే పోర్టుఫోలియో వదులుకోండి. ఉద్యోగం మానుకోండి. ఈ సాడిస్టిక్ హాబిట్ మాన్పించడనికి సమగ్రమైన శాసనం కావాలి. అందరితోపాటు నేను పాట పాడగలను కాని నా మనస్సు ఒప్పుకోలేదు.

శ్రీ కె. రామనాథం :— అధ్యక్షా, జంతు బలులను నిషేధించడం అనేది మంచి సంగతే. దానికొరకు చట్టం తెచ్చినందుకు మనం అందరం సంతోషించవలసిందే. అనాదిగా వచ్చే ఆచారాలను మూఢ నమ్మకాలను తొలగించడానికి ప్రచారం ద్వారా విద్య ద్వారా ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఆ రూపేణా తెచ్చే సంస్కరణలు చాలా వరకు నిలుస్తాయి. ఏదో రూపంగా ప్రభుత్వం బలంతో శాసనం చేసి ప్రజలపై రుద్దితే ఆచరణలో ఉపయోగం ఉండదు. చాలా చట్టాలలో చూస్తున్నాం. మద్యనిషేధం వంటి చట్టమే నిరుపయోగమైనదని ప్రజలలో పాతుకుపోయిన ఆచారాలను అలవాట్లను మార్చలేక పోయిందని తెలిసిన తరువాత ఇటువంటి బిల్సు లాంఛనప్రాయంగా తేవడమే కాని ఎంతవరకు అమలు జరుగుతాయి అనేది సందేహాస్పదమైన విషయం. ఐనప్పటికి ప్రయత్నం కావాలి. జంతు బలి నిషేధించాలి. జీవకారుణ్యం పెంపొందించాలి. ఈ విషయంలో ఎవరికి సందేహం ఉండదు. ఐతే ఈ బిల్లు చాలా లోపాలతోకూడి ఉన్నది అనిపిస్తున్నది. ఇందులోని ముఖ్యమైన విషయం జంతు బలిని నిషేధించడం. జాతరలు జరిగేచోట, అమ్మవారు ఉన్నచోట బహిరంగంగా కాని ప్రొసెషన్‌లో కాని నిషేధించడం జరిగింది. కాని వేరే ఒక స్థలంలో గుమిగూడి జాతర చేస్తే జంతుబలి చేస్తే ఈ చట్టం ప్రకారం నిషేధించడానికి అవకాశం లేదని చెప్పవలసి ఉంటుంది. క్లాజు 3 లో ప్రిసింక్ట్స్ అని చెప్పిన చోట

" 'precincts' in relation to a place of public religious worship or adoration includes all lands and buildings near such place which are ordinarily used for purposes connected with religious worship or adoration."

" 'in clause (b), for the words 'or with the intention of propitiating any dizety', the words 'of any religious worship or adoration' shall be substituted."

దీనిని బట్టి చూస్తే దేవాలయం ఉన్నచోట పూజకు ఉపయోగించే స్థలంలో మాత్రమే ఇది ఉపయోగపడుతుంది తప్ప వేరే బహిరంగ స్థలంలో జాతరచేసుకునే ఏర్పాటుచేస్తే ప్రభుత్వం ఈ చట్ట రూపేణా ఏమీ చేయడానికి అధికారంలేదు.

మిస్టర్ ఛేర్మెన్ (శ్రీ టి. ఎస్. మూర్తి):— బహిరంగ స్థలంలోనే కాదు. ఒక కాంపౌండు స్థలంలో చేస్తే ఇది వర్తిస్తుందా?

శ్రీ కె. రామనాథం :— ఈ బిల్లు దానికి ఏ మాత్రం ఉపయోగపడదు.

శ్రీ జె. వెంగళరావు :— టోటల్‌గా బాన్ చేయలేం.

మిస్టర్ ఛేర్మెన్ :— వెయ్యి మంది ఉండటానికి వీలైన స్థలంలో పెట్టుకుంటారు. అప్పుడు

శ్రీ జె. వెంగళరావు ;— అప్పుడు కూడా ఏంటర్ కావచ్చు.

శ్రీ కె. రామనాథం :— ఆ విధంగా ఎట్లా? క్లాజు 2 ప్రకారం
" Any place of public religious worship or adoration and in any congregation or procession connected with religious worship"
ఇటువంటి చోట మాత్రమే చేయవచ్చును.

శ్రీ జె. వెంగళరావు :— ఒక కాంగ్రిగేషన్ రెలిజియన్ వర్షప్ కోసం ఒక కాంపౌండులో ఉన్నప్పటికి వెళ్లవచ్చును.

Sri K. Ramanathan :—" ......in any congregation or procession connected with religious worship" ...... " any place of public religious worship..."
దీనినిబట్టి అంతకుపూర్వమే పబ్లిక్ వర్షప్ చేసేనోటు ఔతేతప్ప ప్రభుత్వం ఆ కాంగ్రిగేషన్‌లోనికి ఎంటరయే అవకాశంలేదు. ప్రవేటు ప్రిసింక్ట్స్ ఐనప్పుడు—

మిస్టర్ ఛేర్మెన్ :— ఇటీజ్ యాంబిగ్యుయస్. లీగల్ ప్రొసీడింగ్‌కున్ను దారి తీస్తుంది.

శ్రీ కె. రామనాథం :— పబ్లిక్ ప్లేస్ ఐతేనే ఎంటర్ కావచ్చును. ప్రవేటు ప్రిసింక్ట్స్‌లోనికి ఎంటరయే అవకాశంలేదు.

శ్రీ జయపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— ఎసీ కాంగ్రిగేషన్ అన్నప్పుడు ప్రవేట్ వాటిలోనికైనా ఎంటర్ కావచ్చును.

శ్రీ కె. రామనాథం :— ఇక వర్షప్ విషయంలో కూడా ——— "of any religious worship or adoration"...... అని పెట్టినప్పుడు ఒకచోట జాతర ఉందా లేదా అనేది కోర్టులలో వివాదాస్పదం కావచ్చును. ఎవరైనా స్నేహితులు వచ్చినప్పుడు పదిమంది కలిసి డిన్నర్ చేసుకుంటే, నాలుగు కోళ్ళను కోస్తే, ఈ చట్టం

క్రిందకు వస్తుందని రాజకీయ కక్షలు, వర్గద్వేషాలు దృష్టిలో పెట్టుకుని దుర్వినియోగం చేసే అవకాశం కల్పిస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లులో మార్పులు చేయాలి.

శ్రీ జె. వెంగళరావు :— ప్రవేటు ప్లేస్‌లో చేసుకుంటే వర్తించదు. వారు చెప్పింది నిజమే.

Mr. Chairman :—Instead of doing it in a temple or on road-side, they may gather in a private compound and do it.

శ్రీ కె. రామనాథం :— మంత్రిగారు ఒప్పుకున్నట్లుగానే—
The very purpose of the Act is defeated if only they shift from a place of religious worship to a private precincts. They may offer to the deity and then adjourn to the adjacent private precincts and offer sacrifice. If this is not made clear and to prevent such sacrifices if the bill cannot be amended, then the comprehension of this Bill is of no use at all. అవసరమైన సవరణలు తీసుకురావాలని, దీనిని దుర్వినియోగము చేసే అవకాశము లేకుండా చూడాలని మనవిచేస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ ఆర్. నరసింహరామయ్య, (హస్నపర్తి) :— అధ్యక్షా, ఇది చాల మంచి బిల్లు, దీనిని నేను బలపరుస్తున్నాను. కాని దీనిని అమలు పరచడములో ప్రభుత్వము విఫలమవుతుందని నా అనుమానము. అంటరానితనముపై బిల్లు తీసుకు వచ్చారు. విఫలులైనారు. బాల్య వివాహాలు నిషేధముపై బిల్లు తెచ్చారు. విఫలత చెంది ప్రభుత్వ చేతకానితనమును నిరూపించుకొన్నారు. అదే విధంగా పక్షుల, జంతువుల బలి నిషేధము విషయములోకూడా ఏమి అమలు పరుస్తారనే అనుమానము కలుగుతున్నది. కేవలము అమాయకులె జంతుబలి చేస్తారంటే నేను నమ్మను. సనాతన ఆచారము అని అమ్మవారి పేరట, పక్షి, జంతు బలి చేయడము సహజము. ప్రభుత్వము ఈ బిల్లును తీసుకురావడము ఏడ్చేవారి కళ్ళ నీరు తుడిచే విధంగా వుంది. కాగితాలపైనే ఈ శాసనము వుంటుంది. ప్రజలలోకి వెళ్ళి ఈ దురాచారాన్ని పోగొట్టే శక్తి ప్రభుత్వానికి వుందని నేను అనుకొనడము లేదు. ఇటువంటి శాసనాలను తెచ్చి సామాన్య ప్రజలపైన రుద్ది అవస్థపెట్టడము మంచిది కాదు. పేద ప్రజలపైన వర్తించి తీసుకువచ్చి పోలీసులు లంచాలు తీసుకొనే అవకాశము లేకపోలేదు. దీనిని సక్రమముగా అమలుపరిచేటట్లు చూడాలని కోరుతూ బలపరుస్తున్నాను.

Mr. Chairman:— Here is an announcement. The proceedings relating to Sri Konda Lakshman's remarks on Question No. 52 taken up today need not be published in the Press.

శ్రీ సి. జంగారెడ్డి :— ప్రెస్‌లో రాదు కాని మన రికార్డ్సులో వుంటుంది కదా. ఈ పాటికే ప్రెస్‌కి పెడితే ఎట్లా ?

మిస్టర్ ఛైర్మన్ :— ఆ రిమార్క్సు. ఈరిమార్క్సు రికార్డ్సులో వుంటాయి. దాని విషయము తరువాత ఆలోచిస్తారు. This it is the Speaker's announcement. You may ask the Speaker when he comes.

శ్రీ సి. జంగారెడ్డి :— ఇప్పటికే ప్రెస్‌కి పోతే ఎట్లా ?

Mr. Chairman:— They know how to take it away. We leave it to them. Why do you bother?

(Sri K. Ramanatham in the chair)

Mr. Chairman:—There is a correction to the earlier announcement. "The proceedings relating to Sri Konda Lakshman's remarks on Question No. 52 taken up today should not be published in the press

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, ఈ బిల్లును ఎక్కువమంది సభ్యులు బలపరిచారు. కొంతమంది అమలు విషయములో అనుమానాలను వెలిబుచ్చారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు దీనిని చాల కాలము క్రితమే తీసుకురావలసి వుండె. కొంత ఆలస్యమైనప్పటికి సదుద్దేశ్యముతోనే తీసుకువచ్చాము. ఎంత మంచి పని చేసినప్పటికి ఎప్పుడూ కొంత వ్యతిరేకత వస్తుంది. పబ్లిక్ ఒపీనియన్‌కి పంపినపుడు ఎక్కువ సంఖ్యలో అన్ని ప్రాంతాలవారు దీనిని బలపరచి అమలు చేయాలని అన్నారు. ఈ బిల్లు శాసనము అయినంత మాత్రానా అమలు కాదు అని కొందరు అన్నారు. పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేసి ప్రభుత్వము ప్రచారము చేయాలి అన్నారు. దానితో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. ఎప్పుడో ఒకసారి ఈ ప్రయత్నమును ప్రారంభము చేయాలి కదా, 1950 చట్టములో కొన్ని లోపాలు వున్నవి అని కొన్ని సవరణలతో దీనిని తీసుకువచ్చాము. ఒక్కసారి పూర్తిగా బాన్ చేయలేము. మొదటి ప్రయత్నముగా చేద్దాము. దీనిని అరికట్టడానికి తరువాత ఇంకా సవరణలు అవసరము అయితే ఎప్పుడూ తీసుకురావడానికి అవకాశము వుంటుంది. ప్రజలు సహాయ్యముకూడ అవసరము. పోలీసులకు ఇంకా ఎక్కువ అధికారములు యివ్వడానికి చేశారనుకొంటే చాల పొరపాటు. జీవకారుణ్య సంఘము వంటి సంఘాలు ప్రచారము చేస్తున్నారు. ఇదివరకు వున్న ఆక్టులో కొన్ని లోపాలున్నవి. కోర్టుకు వెడితే ఆగే సందర్భములేదు. ఈ బిల్లు శాసనము అయిన వెంటనే అంతా పోతుందని నేను చెప్పడములేదు. ప్రయత్నము చేద్దాము. మూఢ నమ్మకముతో వున్న దురాచారాలను అరికట్టడానికి ప్రయత్నము చేయాలి. ఇది అమలు కావడానికి కొంతకాలము పడుతుంది. ఈ దురా

చారము చాలకాలము నుంచి వుంది. అది మానుకొనాలనే అభిప్రాయమును ఎడ్యుకేట్ చేయడం అవసరము. శాసన రీత్యా అదుపులో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. పాత చట్టములో లోపాలున్నవని ఆంధ్రలో థరోగా స్టడీ చేసి ఒక కమీషనువారు రిపోర్టు యిచ్చారు. 1950 చట్టము ప్రకారము దేవాలయముల్లో ఇటువంటి దురాచారము జరిగితే చర్య తీసుకొనే అవకాశము వుంది. ఏ మతానికి చెందిన వారైనా సరే ఏ పబ్లిక్ స్థలములో ఇటువంటి దురాచారము చేసినా అరికట్టే అధికారాన్ని ఇప్పుడు సవరణద్వారా తీసుకువచ్చాము. ఈ దురాచారము వల్ల కొన్ని చోట్ల తగువులు, కొట్లాటలు, మనుష్యులు చనిపోవడము జరుగుతూ వుంటుంది. ప్రభుత్వము దీనిని సిన్సియర్‌గా అమలు చేస్తుంది. జీవకారుణ్య సంఘమువంటి సంఘాల వారు సహకరిస్తే క్రమముగా ఈ దురాచారము కొంతకాలములో తగ్గించడానికి అవకాశము వుంటుందని దీనిని తీసుకు వచ్చాము. పోలీసులకు అధికారము యిచ్చే విషయము కాదు. దీనిపైన అందరికి సద్భావము వుంది. ఏకగ్రీవముగా ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

Mr. Chairman :—The question is :

" The Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967, be read a first time."

The motion was adopted.

Sri J. Vengala Rao :—I beg to move :

" That the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967 be read a second time."

Mr. Chairman:—Motion moved.

(Pause)

Mr. Chairman :—The question is :

" That the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967 be read a second time."

The motion was adopted.

Clauses 2 to 8

Mr. Chairman :—The question is :

" That clauses 2 to 8 do stand part of the Bill".

The Motion was adopted. and the Clauses 2 to 8 were included in the Bill.

Clause (1)

Mr. Chairman :— For clause (1) There is a Government Amendment given notice of by the Minister for Home:

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

" that in Clause (1) for the figures '1957' substitude the figures '1970' "

Mr. Chairman :— Motion moved

(Pause)

Mr. Chairman :— The question is :

" That in Clause 1 for the figures '1957' substitute the figures '1970' "

The motion was adopted.

Mr. Chairman :—The question is :

" That Clause (1) as amended do stand part of the Bill"

Motion was adopted and clause (1) as amended was added to the Bill.

ENACTING FORMULA

Sri J. Vengal Rao :—Sir. I beg to move :

" For the Enacting Formula instead 18th substitute the word 21st year."

Mr Chairman :—Amendment moved.

(Pause)

Mr. Chairman :—The question is :

" That for the Enacting formula instead of the word 18th substitute the word 21st year".

Motion was adopted.

Mr. Chairman :—The question is :

" That Enacting Formula as amended do stand part of the Bill."

The Motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

LONG TITLE

Mr. Chairman :—The question is :

" That the Long Title do stand part of the Bill ".

The Motion was adopted and Long Title was added to the Bill.

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967 be read a third time"

Mr. Chairman :—Motion moved.

శ్రీ బి. నిరంజనరావు :— ఎక్కువగా చెప్పేది ఏమిలేదు, ఇది అమాయకులైన ప్రజానీకం మూడాచారాలకు - అడ్మినీస్ట్రేషన్‌కు-సంబంధించినటునంటి వ్యవహారం, అనేకచోట్ల ప్రాక్టకల్‌గా చూస్తున్నాము. ప్రాక్టీసు చేస్తున్న లాయర్సు - యం. యల్. ఏలకు తెలుసు. ప్రతి చట్టముకూడ, ముఖ్యంగా పోలీసుకు సంబంధించిన చట్టాలు విపరీతంగా మిస్‌యూజ్ అయిపోతున్నాయి. బలంవుంది యిది అయి తీరుతుందని మినిస్టరుగారి సమాధానమువల్ల తెలుస్తుంది. ఇది అసలు సీరియస్‌గా అపోజ్ చేయవలసిన విషయమే. ప్రభుత్వము యిది మిస్‌యూజ్ కాకుండా ఎట్లా కంట్రోలు చేస్తుంది? కొన్నాళ్ళ తరువాత పశ్చాత్తాప పడవలసి వస్తుంది. ఏ విధంగా సైట్ చేస్తాము మంత్రిగారు గట్టిగా చెప్పాలి.

శ్రీ జ. వెంగళరావు :— ఏ విధంగా మిస్‌యూజ్ చేస్తాము గట్టిగా చెప్పమంటున్నారు.

శ్రీ టి. యస్. మూర్తి :— అధ్యక్షా, తమరు యిక్కడ వుండి ఉపన్యాసం చేసినప్పుడు లేవదీసిన సందేహం ఒకటి వుంది, దీనిని ఎట్లా రిమూవ్ చేయడానికి ప్రయత్నిస్తారు.

మిస్టర్ ఛేర్మన్ :— అమండ్‌మెంటు చెప్పుకుంటారు.

శ్రీ జె. వెంగళరావు :— అవసరమైతే అమండ్‌మెంటు తెస్తాము.

శ్రీ ఆర్. మహానంద :— డాక్యుమెంటరీ తీసి ప్రచారం చేస్తే బాగుంటుందని మంత్రిగారికి సలహా యివ్వబడింది. దానికి వారు ఏమి చెప్పలేదు. ఆ సెక్షన్ క్రింద పనిషబుల్ అన్నారు. ఫస్టు ఆ ఫెండర్స్ అక్టు అన్వయించేముందు పార్డన్ చేయడానికి అవకాశం వుంటుంది. సత్ప్రివర్తన పూచీ బాధ్యత తీసుకొని.

శ్రీ కె. మునుస్వామి :— ఈ విషయములో ఫ్యామిలీ ప్లానింగ్ ప్రాపగాంఢ బాగా రాపిడ్ ప్రాపగాంఢ పెట్టినట్లయితే కొంతవరకు విలేజర్స్‌కూడా అర్థము చేసుకొంటారుగదా! మంత్రిగారు ఆలోచిస్తారా!

Mr. Chairman :—The question is :

" That the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1967 be read a third time".

The Motion was adopted.

## THE ANDHRA PRADERH AGRICULTURAL PESTS AND DISEASES (AMENDMENT) BILL, 1970.

Sri Kakani Venkataratnam :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1970 be read a first time"

Mr. Chairman :—Motion moved.

శ్రీ కాకాని వెంకటరత్నం :— అధ్యక్షా, 1970వ సంవత్సర ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ చీడలు, తెగుళ్ల బిల్లు గురించి ప్రథమ పఠనము జరుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను, అధ్యక్షా, దీని గురించి రెండు విషయాలు చెబుతాను. 1919 సంవత్సర పెస్ట్స్ అండ్ డిసీజస్ ఆక్టు కమ్‌పోజిట్ స్టేట్‌లో చేయబడింది. 62వ సంవత్సరములో సదరు ఆక్టు తెలంగాణాలో కలిపి ప్రదేశ్ మొత్తానికి అంతటికి వర్తింపచేయబడింది. 1969వ సంవత్సరం మార్చిలో కేంద్ర ప్రభుత్వం సలహా ననుసరించి కొన్ని సవరణలు ప్రతిపాదించి 1970 జూలై సెషన్‌లో రీజనల్ కమిటీ ముందుకు పంపించాము. ఇప్పుడు అది రీజనల్ కమీటి ముందు వుంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం మరికొన్ని సవరణలు అయినాయి. దానిలో రెండు ఉద్దేశాలు ఉన్నాయి. 18 సంవత్సరాలు మించిన పురుషలను అందరిని. ఎవరినైనా, బలవంతంగా పనికి నియోగించవచ్చునని వుంది. రెండవది, మిడతలదండు ప్రమాదం వచ్చినప్పుడు వాహనాలను వగైరాలను నిర్భంధంగా తీసుకోవచ్చు. ఈ అమెండ్‌మెంట్సు అయి రీజనల్ కమీటికి పోతుంది. అందుకని యీ బిల్లు గురించి ఎవరికి ఆక్షేపణ వుండవలసిన అవసరంలేదు. దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— 18 సంవత్సరాలు పైబడిన పురుషులను సమన్ చేసి పిలపిస్తామంటే, రైతులనా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— పని చేసే వారిని ఎవరినైనా పిలిపించడానికి అవకాశం వుంది.

శ్రీ సి. జంగారెడ్డి :— లేబరా ? ఎట్లా ? కూలియిస్తారా ?

శ్రీ పి. సుబ్బయ్య :— గ్రామ సీమలలో లేబరు తక్కువ అయింది. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి 6 నెలలు ఉద్యోగంలేక అవస్థపడుతున్నారు. ఇదేమి అవసరం. వాట్ ఈజ్ ది పర్పస్.

శ్రీ కాకాని వెంకటరత్నం :— అవసరం అని తోచినప్పుడు మనుష్యులను బలవంతంగా తీసుకోడానికి అధికారం వుండాలని దీని ఉద్దేశం. దీనివల్ల పెద్ద నష్టము ఎవరికిలేదు. కూలివారినే పిలుస్తారు. అంతకన్నా ఏమిలేదు.

శ్రీ టి. లక్ష్మారెడ్డి :— ఉచితంగానా! కూలీ యిస్తారా!

శ్రీ కాకాని వెంకటరత్నం :— బలవంతంగా చేయించడంకాదు. అవసరమైతే వారిని పిలిపించుకొని కూలి యివ్వడంకూడా వుంది. మిడుదల దండు వచ్చినప్పుడు మరి యీ పైరులకు సంబంధించి రెంటికి కలిపి యీ పవర్ తీసుకోవడం జరిగింది. చాకరి చేయించడంగాదు.

శ్రీ టి. లక్ష్మారెడ్డి :— కూలీలు దొరకడం లేదనే అవస్థ ఏమైన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దీని అవసరము ఎందుకు వచ్చింది ?

మిస్టర్ చైర్మన్ :— తరువాత డిస్కషన్‌లో మీ అభిప్రాయాలను వ్యక్తము చేసి అవసరమైతే దీనిని వ్యతిరేకించండి.

శ్రీ సి. జంగారెడ్డి :— పొలములలో చీడలకు, మందులు కొట్టడము, పంటలు రక్షించడము బాగానే ఉందిగానీ, 18 సంవత్సరములు వయస్సుగల, మొగపిల్లలు లేక మొగవారిని, టామ్ టామ్ చేసి గానీ లేక నోటీసు ఇచ్చిగాని పనిలోనికి బలవంతముగా తీసుకొనడానికి ప్రభుత్వము చట్టరూపములో పొందనున్నది. లేబర్ కొరత ఉండేటటువంటి రాష్ట్రాలలోగానీ, దేశాలలోగానీ ఇటువంటిది వర్తిస్తుంది. మన భారత దేశములో అనెద్యుకేటెడ్ అన్ ఎంప్లాయిమెంట్ ఉన్న పరిస్థితులలో ఈ బిల్లు ద్వారా ఈ శిక్షను తీసుకొని రావడము మాత్రము ఏ మాత్రము సమంజసముగా లేదు. అంతేగాక వారిని ఆ ఏరియాలో టామ్ టామ్ చేసి పిలువచ్చు అన్నారు. అయితే వారు అట్లా చేయకపోయినా చేసినట్లు వ్రాసుకోవడము జరుగుతుంది. "టామ్ టామ్" చెయ్యరుకూడా. రైతులు తమ పంటను ఏ విధముగా రక్షించుకోవాలో, ప్రయత్నము స్వయముగా వాళ్ళే చేస్తారు. పొలముతో ఏ మాత్రము సంబంధములేని వారిని కూడ ఈ చట్ట ప్రకారము వారితో పనిచేయించుకోడానికి అధికారము ఉంది.

ప్రభుత్వ కూలీల విషయములో డబ్బు వారికి ఇష్టము వచ్చినప్పుడు ఇవ్వడము అలవాటు. ఎందుచేతననగా బిల్లు చేయ్యాలనో బడ్జట్ రావాలనో, ఎస్టిమేట్ శాంక్షన్ కావాలనో, కూలి వాళ్ళను ఎక్కువ బాధ పెడుతున్నారు. కాబట్టి ఆ సెక్షన్‌లో ఉన్న ఆ శిక్షను తీసివేయాలి.

శ్రీ పి. సుబ్బయ్య :— సార్, మంత్రిగారు ఈ బిల్లులో ప్రధానముగా రెండు ఉద్దేశ్యాలను నిర్దేశించుకొని ప్రవేశపెట్టారు. ఒకటి, ఈ ప్లాన్టు ప్రొటక్షన్ సస్య రక్షణ అనేటటువంటిది ప్రధాన ఉద్దేశ్యము. సస్యరక్షణకు కావలసినటువంటి హంగామాకు, లేబరు, వెహికల్సు, వగైరాల వ్యవహారాన్ని అంతా చర్చించారు. ఈ బిల్లులో కన్‌స్క్రిప్షన్ ఆఫ్ లేబర్, అనే మాట వస్తోంది. ఆ మాట ఇక్కడ వాడకూడదు. ఎందుచేతనంటే, దేశము ఎప్పుడైనా ప్రమాద పరిస్థితిలో ఉంటే, రక్షణ కోసము స్టేట్ ఆఫ్ వార్ డిక్లేర్ అయితే, అది అప్పుడు ఉపయోగించుకొనే మాట మన దేశములో గ్రామీణ జనాభాకు వ్యవసాయము మూలముగానైనా పనిచేద్దామంటే పనిలేని ఈ పరిస్థితులలో "కన్‌స్క్రిప్షన్ ఆఫ్ లేబర్" అనేమాట బాగుండలేదని, ఆమాట తీసివేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మంత్రిగారికి తెలియనది ఏమికాదు. రైతు చేనుకు పెస్ట్ అటాక్ అయితే రైతులకు ప్రభుత్వము పెస్ట్ కంట్రోల్ కు కావలసిన మందులు, సామాగ్రి ఉచితముగా ఇచ్చి సహాయముచేసి దానిని అట్లా బాగుచేస్తే బాగుంటుంది.

తాటాకు తెగులు లక్షల ఎకరాలకో ఆంధ్ర ప్రదేశ్ లో వస్తున్నది. దీనివల్ల 1/3 వంతు ప్రొడక్షన్ దెబ్బ తింటున్నదని ఎక్స్‌పర్ట్సు అంచనా వేసారు. ఇది వచ్చినప్పుడు దీని నివారణకు రైతులకు వార్ ఫుటింగ్ వలె "హెలీకాప్టర్లు" ద్వారా ప్రభుత్వము వెంటనే మందులు చల్లించాలి. ఆ ప్రకారముగా పంటలను తెగుళ్ళనుంచి రక్షించి తద్వారా రైతుకు సహాయపడవలసిన అవసరము ప్రభుత్వమునకు ఉంది. సక్రమమైన స్కైమ్‌లో రైతులను ఆదుకొని పంటను రక్షించాలి, ఉత్పత్తిని రక్షించాలి, ఈ రాష్ట్రాన్ని రక్షించాలని కోరుతూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్ష్యా, ఈ సెక్షన్ 4 (ఎ) లో రైతుకు కూడా ఫర్సన్ అనేది ఉపయోగించారు. కాని "స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జక్ట్సు అండ్ రీజన్స్" లో కన్‌స్క్రిప్షన్ ఆఫ్ లేబర్‌కు కాస్టు ఆఫ్ లేబర్‌కు తేడా ఉన్నది. అక్కడ చెప్పింది ఒకటి, ఇక్కడ చెప్పింది ఒక్కటి. పైగా నోటీసు ఇవ్వాలి అన్నారు. "టామ్ టామ్" చేస్తే వారు రావాలి. రానివారికి రు. 100 లు నెలరోజులు జైలు కూడా వేయవచ్చు. ఇట్లాగే గౌరవనీయులైన మంత్రి వెంగళరావుగారు కూడా చట్టము చేసుకొని పోయినారు. అది ఎందుకు పనికిరాదు. రైతులు పొలాలకు తెగుళ్ళువస్తే, ఆఫీసర్లు చుట్టూ, ఆఫీసులు చుట్టూ తిరిగి మందులు పట్టుకొని పోతున్నారు. మరికొన్ని చోట్ల ఎంద్రిన్ స్ప్రేయర్స్ సరిగాలేవు, కొన్ని ఉన్నట్లు చెప్పకోవడము జరిగింది. ప్రభుత్వము నోటీసు యిచ్చి పనిచేయడానికి ఇబ్బంది కలిగి తీసుకొని వచ్చేస్తున్నారా ? లేక ఢిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వమువారు మీరు ఇట్లాంటి చట్టము చేయమని చెబితే చేస్తున్నారా ? లేబర్ రాకపోతే, ఫైన్ వేస్తాము, జైలుకు పంపుతామని ఆఫీసర్లకు రైతులను బెదిరించడానికి, ప్రజలను బెదిరించడానిక ఇన్ని అధికారాలు చేకూరతాయి గానీ దానివల్ల ఆశించిన ఫలితము చేకూరదు, ఎందుచేతనంటే వాళ్ల అంతట వాళ్ళుగా పంటలను రక్షించుకోవాలి.

పోతే "వెహికల్"అంటే ఏమిటి? ఎనీ తింగ్ ఈజ్ ఎ వెహికల్ రెండెడ్ల బండీ కూడానా లేకపోతే ఏమైనా మోటారుకార్లు, జీపులు, లారీలేనా ?

కాబట్టి మంత్రిగారు పీటి అన్నిటికి సవిస్తారముగా చెబితే ఏమైనా ఆలోచించవచ్చుగానీ, ఇవి అన్నీ చేసుకొని పోయాము అంటే ఎట్లా ఉంటుంది.

( Mr. Deputy Speaker in the Chair )

శ్రీ రజబలీ :— అధ్యక్షా, ఇప్పుడు వాస్తవంగా యీ బిల్లు పాతకాలపు చట్టాలను ప్రాక్టికల్‌గా పునరావృత్తంచేసే పద్ధతిలో ఉన్నది. గతంలో వ్యవసాయ కార్మి

కులచేత బలవంతంగా ఎట్టి చాకిరీ చేయించుకొంటున్న పద్ధతిలో యీ 4 (ఎ) ప్రొవిజన్ ఉన్నది. గత అనుభవంచూస్తే కంపల్సరీగా పనిచేయాల్సినవారు - చేరారు చేయకపోతే నిర్బంధంగా పని తీసుకుని చేయించుకొనే పద్ధతి ఉండేది. మళ్లీ 20, 21 సంవత్సరాల తరువాత యిట్లాంటి చట్టాలు తెచ్చి 18 సంవత్సరాల వయోజనులను క్లాసిఫికేషన్ చేయలేదు-మినిమమ్ వేజెస్‌ఆక్టు కంపల్సరీగా ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశం వదిలేసి - వారినుంచి బలవంతంగా పని తీసుకొనుటకు స్కోప్ కలిగించడానికి యిటువంటి బిల్లు తీసుకురావడం చూస్తుంటే - గ్రామాలలో వ్యవసాయ కార్మికులు తాముచేసే కష్టానికి ప్రతిఫలం పొందేందుకు ఏ మాత్రం మాట్లాడటానికి వీలులేకుండా చేసే ప్రావిజను దీనిలో యిమిడి ఉన్నది. అసలే గ్రామాలలో భూస్వాముల నిరంకుశత్వం ప్రబలుతోంది. ఈ పరిస్థితి తీవ్రంగా ఆలోచించి చేయాలని, యీ రకంగా తెచ్చిన బిల్లును తోసివేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో యీనాడు కాస్టు ఆఫ్ లివింగ్ పెరిగింది. మినిమమ్ వేజస్ వ్యవసాయ కార్మికులకు సక్రమంగా లభించుటలేదని వ్యవసాయ కార్మిక సంఘాలు ఆందోళనచేసి ప్రభుత్వానికి తెలియజేస్తున్నప్పుడు యీ నిర్బంధ విధానంలో పని తీసుకొనే బిల్లు ప్యాస్‌చేస్తే యిది నిరంకుశ ఆయుధంగా అధికార్లకు గ్రామాలలో ఉపయోగపడుతుంది. పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రాలు కలిగిన భూస్వాములకు నిర్బంధంగా వ్యవసాయ కార్మికులచేత తమ కమతాలలో పనిచేయించుకొనుటకు యిది ఉపయోగపడుతుంది. గతంలో, తాసిల్దార్లు, కలెక్టర్లు పెద్ద పెద్ద మహానుబావులు షికారుకు వెళ్తుంటే అడవులుకొట్టి దార్లు బాగుచేయడ నికి వెట్టి తీసుకొనే పద్ధతి అనుభవంలో తెలంగాణా ప్రాంతంలో ఉన్నది. అట్లాంటి విధానం తిరిగి కలిగించే అవకాశం యిందులో ఉన్నది. కనుక ఈ 4 (ఎ) పూర్తిగా ఒమిట్ చేయాలి. లేనిచో ఉత్పత్తి అభివృద్ధి చేయడం అనే పేరుతో చీడలు నివారణ కోసమని చెప్పి వ్యవసాయ కార్మికులను గుప్పెట్లో పెట్టుకొని వ్యవహరించడం జరుగుతుంది. ఇటువంటి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపాలని, సమిష్టి వ్యవసాయంద్వారా అభివృద్ధి సాధించాలని చెబుతూ మరొక ప్రక్క మానవ విలువలను కించపరచే వెట్టి చాకిరీ పద్ధతులను ప్రోత్సహించే చట్టాలు తేవడం నిరంకుశత్వాన్ని బలపరచడం అవుతుంది. కనుక ఈ 4 (ఎ) పూర్తిగా ఒమిట్‌చేసి తెగుళ్ళ నివారణకోసం చేసే కార్యక్రమాలు అంతవరకు పరిమితం చేయాలిగాని నిర్బంధంగా చేయించే పద్ధతి లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. లక్ష్మారెడ్డి :— అధ్యక్షా, తెగుళ్ళ పీడతో రైతులు బాధపడుతున్నారు. కాని యీ బిల్లు ద్వారా అధికారం కొందరి ఆఫీసర్సుకు ప్రభుత్వం యివ్వదలచుకొన్నది ప్రమాదకరమని మనవి చేస్తున్నాను. మంత్రిగారిని వివరణకోరితే అడిగితే ప్రతిపలం యిస్తామని చెప్పారు. కాని బిల్లులో ఆ అర్థంలేదు. కన్‌స్క్రిప్షన్ అనే పద్ధతిగా

బలవంతంగా పని తీసుకొంటారు. లేబరు కొరత ఉంటుంది కాబట్టి బలవంతం అనే పదం వాడామని ప్రభుత్వం చెప్పవచ్చును. ప్రతిఫలం యిస్తే లేబరు తప్పక వస్తారు. అయితే ఎక్కువ కూలి దొరుకుతున్నప్పుడు తక్కువ కూలికి రమ్మంటే రాలేరు. పైసాకు రెండు పైసాలు ఎక్కువ యిస్తే తప్పక వస్తారు, వారికి ఎక్కువ కూలి దొరుకుతున్నప్పుడు తక్కువ కూలీకి రమ్మంటే బలవంతంచేస్తే నోట్లో దుమ్ముకొట్టి నట్లవుతుంది. యీ అధికారం ప్రభుత్వం నిర్దేశించే అధికార్లకు యివ్వబోతున్నారు. ఆ ఆఫీసర్స్ రాంక్స్ ఏమిటో తెలియదు. అన్ ఎంప్లాయీస్‌గా యీ ఆఫీసర్స్‌కు అధికారం దారాదత్తం చేస్తే అది గ్రామాలలో పీడనకు దారి తీస్తుంది. ఇప్పుడు శ్రమదానం అనేదికూడా గ్రామాలలో పీడనగా తయారయింది. కనుక బిల్లులో స్పష్టంగాలేని విషయాలను మంత్రులు తమ నోటి మాటల ద్వారా చెప్పితే ఏమీ ప్రయోజనం ఉండదు. కాబట్టి యీ క్లాజు 4 (ఎ) లో చెప్పిన అధికారం గవర్న మెంటుకు యివ్వకూడదు. తగిన ప్రతిఫలం యిచ్చి పని తీసుకొంటామని చెబితే అభ్యంతరం ఉండదు.

శ్రీ కె. రామనాధం :— వ్యవసాయ తెగుళ్ళ నిరోధ చట్టానికి సంబంధించిన యీ సవరణ బిల్లు స్థూలముగా సపోర్టు చేస్తున్నాను, తెగుళ్లు వచ్చినప్పుడు వైల్డ్ ఫైర్‌గా స్ప్రెడ్‌గా అవుతున్నవి. ప్రభుత్వ సహాయం వచ్చేవరకు నిలబడి ఉండే అవకాశం లేదు. గత సంవత్సరం, అంతకముందు సంవత్సరంకూడా అనుభవంలో చూస్తే విస్సాలాటి తెగుళ్లు వ్యాపించి లక్షలాది పంట నాశనం అయినది. మశూచి, కలరా వ్యాధివలె, ఏమీ సమయం యివ్వకుండా వ్యాపించి పంటలు నాశనం అవుతున్నది. డబ్బుతెచ్చి, మందులుతెచ్చి, వాహనాలు తెచ్చి మందులు చల్లడంవంటి పనులు చేసే వరకు తెగుళ్ళ వ్యాపకం ఆగే అవకాశం లేకుండా పోతోంది. తప్పకుండా తెగుళ్ళ నివారణకు గట్టి చట్టం అవసరం, కాని గతంలో ప్రభుత్వ అనుభవంలో ఎటువంటి లోపం జరిగింది? ప్రభుత్వం సహాయం అడిగితే ప్రజలు యివ్వం అన్నారా? కూలీలు లేక పోవడంవల్ల ఆ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందా? అదేమీ యిదివరకు తెలపడం జరగలేదు. ప్రభుత్వం ధనలోపం చూపించి చేయవలసిన కృషి చేయలేదు. విస్సా తెగుళ్లు వచ్చినప్పుడు, ప్రభుత్వం డబ్బులేదని తగిన చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు యీ రూపేణా ముందుకు వచ్చి యీ పని చేయబోతున్నాము అని చెప్పడం సంతోషం. కాని ఊరికే చట్టాలుచేస్తే ప్రయోజనం లేదు. ఇటువంటి తెగుళ్ళ సమయంలో ప్రభుత్వం డబ్బుకు లెక్కచేయకుండా ముందుకు వచ్చి తగుచర్యలు తీసుకొంటామంటే మనదేశంలో జనానికి లోపం లేదు. వారికి బలవంతంగా సమీకరించవలసిన అవసరంలేదు. ఇతరత్రా కూలీ వస్తోందని తప్పుకుపోతుంటే అటువంటిది నిరోధించడానికి యీ బిల్లు అవసరమయితే సరే.

ప్రభుత్వం ఇందుకు సమీకరించే జనానికి, కూలిమీద ఆధారపడే జనానికి కూలి ఇచ్చే విషయంకూడ యీ బిల్లులోచేస్తే బాగుంటుంది. జనానికి కూలి ఇచ్చినపుడు ప్రభుత్వం వారిని ఏ రూపంగా సమీకరించినా ఎవరికి అభ్యంతరం ఉండనక్కర లేదు. బలవంతంగా సమీకరించాలని యీ బిల్లులో ఉండటం అబ్‌జక్షనబుల్‌గా ఉంది. కాబట్టి తెగుళ్ళ నివారణకు ప్రభుత్వం జనాన్ని కూలి ఇచ్చి సమీకరించి- వాహనాలను సమీకరించి కావలసిన చర్య తీసుకోవటం అవసరం. ఇందులో ఉన్న లోపాలు సవరించి, ఆ జనానికి కూలి ఇచ్చే ఏర్పాటుచేస్తూ యీ బిల్లును సవరిస్తే బాగుంటుంది. ఈ విధంగా తెగుళ్ళ నివారణకు ప్రభుత్వం చేసేటటువంటి చర్యలకు ప్రజల సహకారం ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, ప్రభుత్వము తీసుకువచ్చినటువంటి బిల్లు ఉద్దేశ్యము మంచిది కావచ్చునుగాని, యీ తెగుళ్ళ నివారణకు ప్రభుత్వం ఉత్సాహం చూపించవచ్చునుగాని—అందుకు జనాన్ని బలవంతంగా తీసుకురావలసిన అవసరం లేదని మేము అనుకొంటున్నాము. గత అనుభవంలో చూసినపుడు - పైరులకు రకరకాల తెగుళ్లు వచ్చినపుడు - ఆచరణలో సమితులుగాని, తాలూకాలో ఉన్నటువంటి వ్యవసాయశాఖాధికారులుగాని రైతులకు అందుబాటులో లేకపోవటం మనకు తెలుసు. నూటికి 80 వంతులు ప్రభుత్వ సహాయం ప్రజలు పొందలేకుండా పోతున్నారు. రైతులు వారంతటవారే తమ వ్యవసాయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పంట తెగుళ్ళ నివారణకు కృషిచేస్తున్నారు. ప్రభుత్వ వ్యవసాయశాఖాధికారుల సలహాలు, సహకారం రైతులకు అందుబాటులో లేకుండా ఉంది. ఈ సంవత్సరం విస్తారంగా హిస్పా తెగులు గోదావరి కృష్ణా ప్రాంతాలలో వచ్చిన విషయం మంత్రిగారికి తెలుసు. ఈ తాటాకు తెగులు వచ్చిన విషయం వారికి తెలుసును. అక్కడవ్యవసాయ శాఖాధికారుల సహకారం ఉన్నదా అంటే ఎక్కడో అక్కడక్కడ ఉండవచ్చును కాని—మొత్తమంతా ఎగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటర్‌యే చేయటం సాధ్యం కూడ కాదు. విస్తృతంగా వచ్చిన తరుణంలో ఇట్లాంటి సహకారం కావాలి. ఇవాళ వెహికిల్స్ బలవంతంగా తీసుకొంటున్నారు. ఆ వెహికిల్స్‌కు కావలసిన మనుషులను, మందులు చల్లటానికి అవసరమైన కూలీలను బలవంతంగా తీసుకోవటానికి ప్రయత్నం చేయటం ఇవాళ గ్రామాల సెటప్ చూచినప్పుడు—యీ క్లాజు గ్రామాలలో ఉన్న భూస్వామ్య వర్గాలు వ్యవసాయ కార్మికులను తమ గుప్పెట్లో పెట్టుకోటానికి అవకాశం కలుగ చేస్తుంది. గ్రామాలలో 10 ఎకరాలు ఉన్నరైతు తన 10 ఎకరాలలో తెగులు పడినప్పుడు సహజంగా ఆ రైతే ప్రభుత్వందగ్గరకు ప్రజలదగ్గరకు వెళ్ళి సహకారం కోరతాడు. వ్యవసాయకూలీలు సహజంగా వస్తారు. బలవంతంగా కూలీలను తీసుకురావలసిన అవసరం ఉండదు. కాని యీ క్లాజుద్వారా నిర్బంధంగా వ్యవసాయ కార్మికులచేత పని

చేయించటానికి ప్రయత్నం చేయటం జరుగుతుంది. ఆ విధంగా వారు రాకపోతే నెల రోజులు జైలుశిక్ష, 100 రు. జరిమానా విధించవచ్చునని అన్నారు. దీనికి గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు గురౌతారు. గ్రామాలలోని భూస్వాములు దీనిని అవకాశంగా తీసుకొని, ఉపయోగించుకొని గ్రామకక్షలకు ఉపయోగించుకొని వీరు రాలేదనే ఉద్దేశ్యంతో వీరిని యీ శిక్షకు గురిచేసే అవకాశం ఉంటుంది. ఏ రైతు భూమి తెగుళ్ళకు గురైతే - ఆ రైతు ముందుకువచ్చి ప్రభుత్వ సహాయం తీసుకొని కూలీలను తీసుకువచ్చి చర్యలు తీసుకోటానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి బలవంతంగా జనాన్ని తీసుకురావలసిన అవసరంలేదు. కాబట్టి యీ క్లాజులో ఇది ఎందువల్ల తీసుకువచ్చారో నాకు అర్థంకాలేదు. నెల రోజులు ఖైదు: 100 రులు జరిమానా—అని అంటే ప్రజలను భూస్వాముల చేతులలో బలిచేయటం అవుతుంది కాబట్టి యీక్లాజు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఈ బిల్లు ఉద్దేశ్యము మంచిదే. తెగుళ్ళు పెరిగిపోతున్నాయి. తెగుళ్ళు నివారణ చేసే ఉద్దేశ్యము మంచిదే కాని—ఆచరణలో కూలీలను బలవంతంగా తీసుకొనే పరిస్థితి సరిగా లేదుకాబట్టి మంత్రిగారు తిరిగి పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— అధ్యక్షా, ఇట్లాంటి చట్టాలు చాలాదేశాలలో ఉన్నవి. మన దేశంలోకూడ కొన్ని ఉన్నవి. వరదలు వచ్చినపుడు, యుద్ధాలు వచ్చినపుడు. అవాంతరమైన, అనుకోనటువంటి పరిస్థితి వచ్చినపుడు, ఇండ్లు తగెలబడిపోయినపుడు, దానికి ఒక యాక్టు ఉంది. అటువంటి పరిస్థితులలో మోటారు వెహికిల్స్ యాక్టు ప్రకారం మోటార్సును, లారీలను జిల్లా కలెక్టరు స్వాధీనం చేసుకొనవచ్చును. పూర్వంకంటె ఇపుడు, మన తెలివితేటలు మించిపోతున్నా, ఇంకా అధికమైన తెలివితేటలతో పంట తెగుళ్లు పెరిగిపోతున్నవి. హిస్పా, తాటాకు తెగులు, మిడతల దండు, వస్తున్నవి. వీటిని నివారించటం మానవశక్తికి మించిపోయింది. 10 ఎకరాలు, 25 ఎకరాలు ఉన్న రైతుకు తన పైరుకు యీ తెగుళ్లు వస్తే భగవంతుడా, అంతా నీ మహిమ, అని అనటం తప్ప, దానిని ప్రతిఘటించే శక్తిలేదు కనుక, ప్రభుత్వమే వాటిని ప్రతిఘటించవలసిన అవసరం ఉంది. హిస్పా తెగులుగాని, మిడుతలదండుగాని. ఇట్లాంటి అవాంతర పరిస్థితులు వచ్చినపుడు ప్రభుత్వం అక్కడ ఉన్న జనాన్ని, రైతులను కూలీలను తీసుకొని ఆ తెగుళ్ళను ప్రతిఘటించడానికి ఇది ఉద్దేశించబడింది. ఎనీ పర్సన్, అన్నదాంట్లో భూస్వామి వస్తాడు, రైతు వస్తాడు. కూలీ వస్తాడు; నీవు వస్తావు, నేను వస్తాను. ఆ అర్థం వస్తుంది. కాని బిల్లు ఆఖరున స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో లేబర్ అని ఉంది. కాబట్టి ఒక్క లేబర్‌నీ తీసుకొంటారా ? లేక భూఖామందుని, భూస్వామిని అందరిని కూడ తీసుకుంటారా అన్నది ప్రశ్న. పరస్పర విరుద్ధంగా లేకుండా ఏదో ఒకటి ఉంటే స్పష్టంగా ఉంటుంది. నేను రష్యా చరిత్ర. చైనా చరిత్ర చదివాను. అక్కడ

కూడ ఇట్లాంటి అవాంతరమైన పరిస్థితులలో యీ విధంగా చేయటానికి ఉన్నది. అటువంటి పరిస్థితులలో. జనాన్ని బలవంతంగా రిక్రూట్ చేయటం అన్నది ఎక్కడైనా, ఏ దేశంలో అయినా ఉంది. అటువంటి అవాంతర పరిస్థితులను, పంట తెగుళ్ళ ప్రమాదాలను ఎదుర్కోవాలంటే ఇట్లాంటి చట్టాలు అవసరము. దీనికొరకు రిక్రూట్ చేసిన కూలీలకు జనానికి కలెక్టర్ నిర్దేశించిన ప్రకారం కూలి ఇస్తారని, కాంపెన్సేషన్ ఇస్తారని కూడ యీ బిల్లులో ఉంది. ఈ బిల్లును అందరూ ఒప్పుకోవాలని కోరుతున్నాను. ఎవరో కన్సర్వేటివ్స్ ప్రతిఘటిస్తే ప్రతిఘటించ వచ్చునుగాని, కమ్యూనిస్టులు ప్రతిఘటించటం అగమ్యగోచరంగా ఉంది. సత్యనారాయణరాజుగారు ప్రతిఘంచారు. అది కాదని వారంటే సరిపోతుంది. బిల్లుయొక్క సదుద్దేశ్యమును గ్రహించి దీనిని సపోర్టు చేయాలని కోరుతున్నాను. వేరే అమెండ్మెంటు అనవసరం, దీనిని మనసా, వాచా, కర్మణా నేను ఆమోదిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— ఉద్దేశ్యం మంచిదే. రైతులు ఐచ్ఛికంగా ముందుకు వస్తారు. బలవంతంగా తీసుకురావలసిన అవసరం లేదు నెల రోజుల ఖైదు. వంద రూపాయల జరిమానా పెట్టడం ద్వారా, యివ్వాళ ఉన్నటువంటి గ్రామ రాజకీయాల దృష్ట్యా, పేద ప్రజలమీద భూస్వాములు దాడి చేయడానికి ఉపయోగపడుతుంది. ఆ అవకాశం కలిగిస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా. మనసా, వాచా, కర్మణా ఈ బిల్లులో మొదటి క్లాజును అపోస్ చేస్తున్నాను. వ్యవసాయ విప్లవంలో ఉన్నాము. యుద్ధానికి వెళ్ళాలి. సస్య యుద్ధంలో జనాన్ని పిలుచుకు రావాలి. పిలుచుకు వచ్చే యుద్ధం ఎక్కడా లేదు. కాని దీనిలో కన్స్క్రిప్షన్ యుద్ధం మాత్రం చూపిస్తున్నాము. ఇది చాల అసభ్యమైనది. వీలులేనిది, దీనిని గర్హించాల్సిన అవసరం యున్నది. ఏదైనా పెస్టు వచ్చేట్లయితే అందరం కలసి వెళ్ళాలి అనేది ఆశయం. డబ్బు యివ్వడానికి అవకాశం ఉన్నదని చెపుతున్నారు. నేను పొరపాటు పడ్డానేమోనని మళ్ళీ చదివాను. డబ్బు యివ్వమని ఎక్కడా లేదు. జైలు శిక్ష యివ్వమని యున్నది. రెండవ క్లాజ్‌లో వెహికిల్స్ తీసుకొన్నప్పుడు వాటికి కాంపన్‌సేషన్ ఎంత యివ్వాలనో అది కాల్క్యులేట్ చేసి యివ్వమని యున్నది. కాని దీనిలో ఏమీలేదు, ఎసీ ఎబుల్ బాడీస్ అని యున్నది, ఆల్ అంటే ఒప్పుకొనే వాళ్ళమే. ఎనీ అంటే నాకు ఎవరు యిష్టంలేదో వాళ్ళను తీసుకురమ్మని ఆఫీసరును అడిగితే వాళ్ళను చూసుకొని నడిపించాము అనే దురదృష్ట స్థితి తీసుకవచ్చేందుకు యిది ఎక్కువ ఉపయోగపడుతుంది. ఇవ్వాళ ఉన్నటువంటి పాలిటిక్స్ సోషల్ లైఫ్ యివ్వన్నీ కూడా ఆలోచించుకోవాలి. పెస్టు వచ్చినప్పుడు ఏమి చేయాలని వ్యవసాయ విప్లవంలో సస్యవిప్లవంలో జనాన్ని ఉత్సాహితలూగించి జనాన్ని కదిలించలేని స్థితికో ప్రభు

త్వం ఉన్నదని నేను అనుకోవడంలేదు. మిడుతలదండు గాని. పురుగులుగాని వస్తేటట్లయితే జనం వారికి వారే పరుగెత్తుకొని వస్తున్నారు. ఒకసారి మిడుతలదండు వచ్చినది. గుంటూరు, కృష్ణా, నల్లగొండ జిల్లాలమీదుగా కర్నూలు వెళ్ళి పోయింది. ఊళ్ళో జనాన్నంతా రమ్మన్నారు. వాళ్ళంతా వచ్చి ఏమి చేయమంటారో చెప్పండి అంటారు వేలజనం కాని ఈ జనాన్ని మ్రింగేంత మిడుతలు వచ్చినాయి. చేను చుట్టు ప్రక్కల చూసుకోకపోతే మనుష్యలను కూడ కోసుకు పోయేటటువంటి బలంతో మిడుతలు వెళ్ళినాయి. అప్పుడు ఊరుకొన్నారా? ఏమి చేయాలి అన్నారు. అప్పుడు ఆఫీసర్స్ అంతావచ్చి రోకళ్ళు, కట్టలు, అవన్నీ తీసుకొని కొట్టాలి అన్నారు. కొట్టారు. అప్పుడు ఏ కాన్‌స్క్రిప్షన్ పని చేసినది? ఇప్పుడు అవసరం ఎందుకు? ఎప్పుడైతే ఆ ప్రమాదం జనానికి వస్తుందో మీకు, నాకు లేకపోవచ్చు. రైతుకు పంట పాడై పోతుంది అంటే భయం లేదా? ఆక్టులో బిల్లులో కూలీలను మాత్రమే తిసుకుంటాము అనే అభిప్రాయం ఉన్నది. ఎబిల్ బాడీ అని ఉన్నప్పుడే కూలీలు అని అర్థం అయింది. ఉద్దేశ్యాన్ని నేను శంకించడంలేదు. రాబోతున్న ప్రమాదాన్ని ఎదుర్కోడానికి జనాన్ని అంతా సమీకరిద్దామనే మహఉద్దేశ్యం బాగానే ఉన్నది. కాని ఆచరణకి శాసనమును ఎవరు అమలు జరుపుతున్నారు. అమలు జరిపే స్ట్రిక్చర్ ఏమిటి? ఇంప్లిమెంటింగు ఆఫీసర్స్ ఎవరు? ఎంత లచంగొండులుగా ఒక్కొక్క చోట తయారు అవుతున్నారు? ఊళ్ళో ఉన్న పొలిటిక్స్ ఎట్లా ఉన్నాయి. ఈ పొలిటిక్స్‌ను మనం ఎందుకు ఉపయోగవరచుకుంటున్నాము? యుద్ధానికి కాన్‌స్క్రిప్షన్ చేతకాలేదు గాని ఈ యుద్ధానికి కాన్‌స్క్రిషన్, నిర్బంధంగా తీసుకువచ్చే దౌర్భాగ్యస్థితి అవుతోంది. రెండవ సెక్షన్ బాగా యున్నది. ఎద్దుల బండ్లు తీసుకొనేటట్లయితే కార్ట్స్ అంటారు. మెకానికల్‌గా నడిపేటటువంటిది వెహికిల్ అవుతుంది. ఎద్దులబండ్లును తీసుకోలేరు, తీవ్రంగా మిడుతలదండు వస్తూ ఉంటే ఎద్దులబండ్లు యివన్నీ వెతుక్కుంటూ ఉంటే, మీదుగావచ్చి ఎద్దులను కూడ మ్రింగిపోతాయి. వెహికిల్స్‌ను తీసుకోండి, దానికి అభ్యంతరంలేదు. తప్పకుండా తీసుకోవాలి. దానికి డబ్బు యిస్తున్నాము. ఎబిల్ బడీస్ అనేది అన్యాయం తాడు పెట్టి కట్టినట్లు అవుతుంది. కనుక చిక్కులేకుండా ఆల్ అని పెట్టండి ఎంతమంది కావలసివస్తుందో తెలియదు కనుక అది పెట్టాము అంటారు. కాని అది అబ్యూస్ చేయడానికి పనికి వస్తుంది, బిల్లు ఉద్దేశ్యం మంచిది అయినప్పటికి ఆచరణలో అధ్వాన్నం అవుతుంది కనుక ఫస్టు క్లాజు విత్‌డ్రా చేయండి సెకండు క్లాజు పెట్టండి అవసరము ఏకగ్రీవముగా ఒప్పుకుంటాము, లేకపోతే ప్రతిఘటించి తీర్చాల్సిన అవసరం వస్తుందని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, అసలు తెగుళ్ళు ఎక్కువ ప్రారంభం అయినా యనుకుంటాను. వెంకటరత్నంగారు వ్యవసాయమంత్రి అవడం తోనేదనే

క్రొత్తరకం తెగుళ్లు వస్తున్నాయి. ఈ సందర్భంలో ఈ సవరణ బిల్లు యిలాగ ఉంటే బాగా ఉంటుందనుకుంటాను. ఆంధ్రప్రదేశ్ కాకాని వ్యవసాయ చీడల తెగుళ్ళ చట్టం అంటే బాగా ఉంటుందేమో అనుకుంటూ ఉన్నాను. ఆయన దృష్టి అంతా తెగుళ్ళను నివారణ చేయడానికి లేబర్‌ను కాన్‌స్క్రిప్షన్ చేసే పద్ధతి వచ్చినందుకు నేను చింతిస్తున్నాను. లేబర్ ఎక్కడా పని చేయను అని అనలేదు. పని లేదని లేబర్ ఏడుస్తున్నది. గ్రామాలలో ఆయనకు తెలియనిది కాదు. పని చూపిస్తే పని చేయను అని అనడంలేదు పని చేయనటువంటిది అగ్రికల్చర్ డిపార్టుమెంట్ అని చెప్పవలసి యుంటుంది. సిద్ధాంతాలు వల్లించడం ఎన్ని అయినా చేస్తున్నారు. ఎన్ని శాస్త్రాలు అయినా ఎన్ని గ్రంథాలు అయినా చేస్తున్నారు. దీనికి మార్గం ఏమిటి? లేబర్‌ను కన్‌స్క్రిప్టు చేస్తే తెగుళ్ళు కుదురుతాయనే బ్రహ్మాస్త్రం మీద పోయారు. చీళ్ళ తెగుళ్ళు కుదురుతాయోమో లేవొగాని. లేబర్‌ను కన్‌స్క్రిప్టు చేస్తే వ్యవసాయ తెగుళ్లు కుదరవు. ఇది చాల ప్రతిబంధకమైనటువంటిది. శ్రామికవర్గానికి హాని కలిగేటటువంటిది. వందల వేల కొలధి కమతాలు పెద్ద పెద్ద భూస్వాములు ఏర్పర చుకొని సోమరులై ఈ తెగుళ్ళకు కారణం అయినప్పుడు లెబర్‌ను కాన్‌స్క్రిప్టు చేసి వారిచేత తెగుళ్ళు చూసుకుంటాము అని నారు చెప్పారు. లేబరు పని చేస్తున్నది. మన దేశంలో లేబర్ పని చేయకపోతే ఆయనకు మంత్రి పదవిలేదు. నాకు ఎమ్. ఎల్. ఏ. షిప్ లేదు. లేబర్ పని చేస్తున్నది. ఆ సందర్భంలో లేబర్ కాన్‌స్క్రిప్షన్ అనేటటువంటిది చాల దురుద్దేశ్యంతోను, ప్రజలను దోపిడిచేసే తత్వం గల మనుష్యులు తీసుకువచ్చి పెట్టినారు. తెగుళ్ళ నివారణకు మార్గాలు ఉన్నాయి. ఆధునిక యంత్రాలు ఉన్నాయి, పంజాబు గవర్నమెంటు మూడు విమానాలు కొన్నది. ఇది మీ బుద్ధికి తట్టలేదా? ఎప్పుడు చూసినా క్రిందివాడిని ఎలా ఏడిపిద్దాము, దర్జాగా కుర్చుందాము. ఏ మేస్త్రీనో. బంట్రోతునో త్రోసి వేయడం పని చేయడం అనే సిద్ధాంతాలు లేవదీసినటువంటి ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంట్ మారాలి. అనుభవజ్ఞులు కాకాని వెంకటరత్నంగారు. నాలాగే ప్రజలు ఎన్నుకొన్నటువంటి మనిషి. వయస్సులో నా కంటె పెద్ద. వ్యవసాయంలో అనుభవం ఉన్నటువంటి వారు. ఎక్కడో ఆఫీసులో కూర్చుని తయారు చేసేవారు లేబర్‌ను కాన్‌స్క్రిప్షన్ చేస్తే సరిపోతుంది అన్నారు. విమానం కూడ చెప్పి ఉంటారు. డబ్బు లేదంటే తీసివెయ్యమన్నారు. విమానాలు, తదితర ఆధునిక యంత్రాలు ఉపయోగించమని అంటున్నాను. వాటి ద్వారా చేయాలి గాని, లేబర్ కన్‌స్క్రిప్షన్ అంటే బద్ధవిరోధులమని మేము హెచ్చరిస్తున్నాము. తెగుళ్లు సంపూర్ణంగా నివారణ కావాలి. దానిని హౌస్ బల పరుస్తున్నది. వ్యవసాయంలో అనేక ఆధునిక యంత్రాలు ప్రవేశపెట్టండి. ఎవరూ అబ్జెక్ట్ చేయరు. దానిని తప్పకుండా బలపరుస్తాము. దురదృష్టవశాత్తు దానిని

సరిగా ఉపయోగించలేదు. తెగుళ్ళ నివారణకు, చీడల నివారణకు ఆధునిక మార్గం అవలంబించమని అడుగుతున్నాను. కాని లేబర్ కన్‌స్క్రిప్షన్ పద్ధతి పనికిరాదని నా హెచ్చరిక.

Sri G. Sivaiah :—Mr. Speaker, Sir, the object of this Bill seems to be very good, but the operational portion is a little bit defective for the following reasons :

The Government wants to discriminate between male and female. They only want 'any able-bodied male person'. Women also are ruling us; women are at the helm of affairs; so. if there are able-bodied women. they should also help us in the reconstruction of the country. Such type of discrimination may not be good. We must also give them equal respect, so as to help everybody to build up the nation. There is one more thing. The clause says 'call upon any person,' That means, the Government or the authority may call or may not call some. We are arming the Government to discriminate or to bring certain things against some persons whom they may not like. Something fishy is there. That is why, I suggest the word 'any' may be substituted by the word 'all', so that all persons could be called. I do not want the Government to have such power so as to discriminate. ప్రభుత్వబుద్ధి చూపిస్తున్నది. ఇది సరియైన పద్ధతి కాదు.

Then, how to serve notice? By beating of tom tem. We know what is this tom tom. Even in court sometimes beating of tom tom could not be established. There are many cases where it is claimed that publication has been made in the village or in front of a house by beating of tom tom, but in actual fact, it has not been done. Therefore, that should not be the way. There must be a specific advertisement or notice to villagers calling on families or something like that. Merely by these things, it may not actually happen and people will be penalised. Then, what is the interest of the poor man? The agriculturists and landowners are there and it is their burden. Now we are asking everybody to assist. For what purpose? You can look into the other side of the picture and see how the Government is partial in respect of people who own vehicles. When the Governmant takes away vehicles from rich people, they will be paid compensation and they will be paid some charges but here when poor agricultural labourers are called upon to support these measures they are not paid anything and we are not specifically bringing those things in this.

Therefore. this legislation is defective. The Government is trying to discriminate between persons who own vehicles, i.e., the haves, and the persons who do not have anything, i.e., the have-nots and the Government is saying
It is not good.

I now come to the penal sections. The clause says 'refuses or fails to comply with'. If a person refuses, he should be dealt with little bit harshly but not otherwise when there may be genuine reasons. A person may fail to comply with for many reasons. We must know for what reason he has failed to comply with. If I bluntly refuse to co-operate, then I must be called in for punishment. The clause provides for punishment whenever one fails to comply with. There may be many reasons for non-compliance. One may be healthy but something may happen to him. Is it possible to enquire what happened in the case of each individual. It cannot be that way. Then. what is the penalty : ' simple imprisonment which may extend to one month or fine which may extend to one hundred rupees or both.' This penalty is too much. By this, rich and influential people will escape and only poor people will be affected.

With these exceptions on which I except some modifications, I am absolutely one among others to support this Bill.

శ్రీ అక్కినేని భాస్కరరావు :— అధ్యక్షా, ఈ రోజులలో పైర్లకు తెగుళ్లు రావడం తరచుగా జరుగుతున్నది. ఒకసారి రావడం కాదు. ఒక క్రాప్ సీజన్‌లో రెండు, మూడు సార్లు కూడా తెగుళ్లు రావడం సంభవిస్తున్నది. ఇలాంటి సందర్భాలలో ఎప్పుడయినా, అవసరమైతే, జన సహాయం. వాహనాల సహాయం అవసరమైతే పిలిపించుకొనడానికి తగిన అధికారం యీ చట్టంలో తీసుకొనడం జరుగుతున్నది. ఇది నేరమేమీ కాదు. అందులోనూ దృఢమైనవారిని, దార్ఢ్యంగలిగినవారిని, మగవారిని తీసుకోవాలని వున్నది; అందువలన, యిది ఒకరికి వర్తిస్తుంది, ఇంకొకరికి వర్తించదు అని కాదు; సాధారణంగా, తెగుళ్లువస్తే వ్యవసాయదారులే తమంతట తాముగా వాటి నివారణకు ప్రయత్నం చేసుకుంటారు; ఒకవేళ ఎక్కడయినా, ఆ ప్రయత్నాలు సరిపోక పోయినట్లయితే, అవి యితర పైర్లకు ప్రాకకుండా వుండగలందులకు. నిర్దుష్టమైన అధికారాలు, అందుకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టడానికిగాను, తీసుకొనవలసిన అవసరమున్నది. ఆ అధికారాలను యీ బిల్లుద్వారా తీసుకొనడం జరుగుతున్నది, అందువలన, యిది వుపయోగించేటప్పుడు ఒకరిపైన ప్రతిఫలిస్తుంది, మరొకరిపైన ప్రతిఫలించదు అని అనుకొనవలసిన అవసరం లేదు. అయితే రెండవ భాగములో, వాహనాలను తీసుకొనేటప్పుడు నష్టపరిహారం యిచ్చేటట్లుగావే, మొదటి భాగములో వున్న. లేబర్స్‌ను పిలిపించుకొనేటప్పుడు కూడా, వారికి కూడా కొంత పరి

హారం పర్పస్ అయిపోయిన తరువాత, యివ్వడం అవసరం, వారు కూలి చేసుకుని తమ జీవనం సాగించుకొనవలసి వున్నది కాబట్టి, ప్రభుత్వం వారిని పిలిపించుకున్నప్పుడు, ఆ పని అయిపోయిన తరువాత, వారికి తప్పకుండా కొంత పరిహారం యివ్వడం అవసరమని నేను భావిస్తున్నాను. అది కూడా యిందులో పొందుపరచినట్లయితే యీ బిల్లులో ఆక్షేపించే అంశాలు ఏమీ వుండవని నేను భావిస్తున్నాను. ఇది ఎప్పుడూ అమలు జరుపుతారని కాదు, అవసరమైనప్పుడు, పంటలకు తెగుళ్లువచ్చి, ఉధృతంగా ప్రాకుతూ, ఉత్పత్తి అంతా సర్వనాశనం అయిపోతున్నప్పుడు, జన సహాయం తప్పనిసరిగా అవసరమైనప్పుడు ఆ సహాయాన్ని తీసుకోవడం ఆక్షేపణీయమైన విషయమేమీకాదు, తద్వారా జాతి అంతా బ్రతకడానికి, ఉత్పత్తి నాశనం కాకుండా వుండడానికి అవకాశముంటుంది కాబట్టి, యిది అవసరమైనదే, అయితే, మొదటి భాగానికి సంబంధించి, ఆ పరిహారం యిచ్చే విషయంలో ప్రభుత్వం కొంత వరకు భరించడానికి సిద్ధపడాలని నేను మనవి జేస్తున్నాను. ఎందుకంటే, తెగుళ్లు వస్తే, సబ్సిడీపైన కొన్ని మందులు సప్లయి చేస్తున్నాం; విమానాలు తీసుకువస్తే, వాటికి కూడా చాలా ఖర్చు అవుతుంది, కొంత రైతులు సహాయంచేస్తే, హాఫ్ సబ్సిడీపై యిట్లా చేస్తున్నారు; అట్లాగే జనసహాయాన్ని కోరినప్పుడు కూడా, వారు పనిచేసి వెళ్ళినందుకు, ఆ లేబరర్స్ బ్రతకడానికిగాను కొంత పరిహారం యివ్వడంకూడా మంచిదని నేను నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను. ఈ చట్టం ఎవరికీ వ్యతిరేకమైనటువంటిది కాదు. పైగా జాతికి అవసరమైనటువంటిది. తరచుగా వచ్చే యీ తెగుళ్ళనుండి మన పంటలను రక్షించుకోకపోతే, పూర్తిగా పంటలు నాశనమైపోయి, క్షామం వ్యాపించడం తప్ప మరేమీ వుండదు. రెండవది, ఇది కేవలం అగ్రికల్చర్ లేబర్ పైననే వుపయోగించి, బాధిస్తారనే భావం నిరాధారమైనదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, పంట వేసిన తరువాత రైతులకు ఆ మాత్రం వారికి అవసరమైన సహాయం పొందడానికి అవకాశం లేకపోతే, అది ఎవరికీ క్షేమకరం కాదు. పంట తెగుళ్ళకు సంబంధించి ఉధృతమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటినుండి పంటలను రక్షించడం, తద్వారా అధికోత్పత్తిని రక్షించుకొనడం యీ బాధ్యత ప్రభుత్వంపై యున్నది. ఇది ఆక్షేపణీయమైనదేమీ కాదు. కాబట్టి, ఈ బిల్లును నేను పరిపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ వై. వెంకటారావు :— అధ్యక్షా. ఈ రోజులలో పంటలకు తెగుళ్లు రావడం చాలా ఎక్కువై పోయింది. ఇటీవల, రెండునాళ్లు హిస్పా డిసీజ్ విపరీతంగా వ్యాపించింది. తాటాకుతెగుళ్లు వస్తున్నవి. సకాలంలో కొన్ని మందులు రాబట్టి, మంత్రిగారు కూడా తగు శ్రద్ధ తీసుకొనబట్టి పరిస్థితి కొంతవరకు అదుపులోకి రావడం జరిగింది. మంత్రిగారు మా ప్రాంతంలో రెండు మూడు సార్లు పర్యటించడం జరి

గింది. కొంతవరకు వాటిని నివారించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా పంట చాలా బాగా పండింది, కాని, యిటువంటి సందర్భాలలో పేరామన్ మందు చల్లినప్పుడు కొంతమంది ఆన్‌కాన్షస్‌గా పడిపోవడం జరుగుతున్నది. ఇటువంటి సందర్భాలలో లేబర్‌ను రిక్విజిషన్ చేస్తే. భాస్కరరావుగారు చెప్పినట్లుగా, వారికి కాంపెన్‌సేషన్ యిస్తే, వారు ముందుకు రావడానికి అవకాశముంటుంది, అధికోత్పత్తి దృష్ట్యా కూడా యిటువంటి వ్యాధుల నివారణ చాలా అవసరం. తరువాత, వాహనాల రిక్విజిషన్ కూర్చి కూడా చెప్పారు. ఇదికూడా మంచిదే- డిసీజెస్ చాలా వస్తున్న ఏ. హిస్పా, స్టెంబోరర్, గాల్‌ఫ్లైట్, బ్లయిట్ యీ విధంగా రకరకాలైన డిసీజెస్ వస్తున్నవి. పంటలు చాలా విపరీతంగా దెబ్బతింటున్నవి, అలాగే. వ్యవసాయానికి విత్తనాలు కూడా మంచివి దొరకడం లేదు. విత్తనాలు ఎక్కువ ధరపెట్టి కొనడం జరుగుతున్నది, పూర్ జెర్మనైజేషన్ వలన, ఎంతో కష్టపడి ఇన్‌పుట్స్ హెచ్చు ఇన్‌పుట్స్ పెట్టిన తరువాత కూడా, పంటలు తెగుళ్లతో పోతూవుండుటవలన చాలా యిబ్బంది అవుతున్నది, ఇటువంటి పరిస్థితులలో తగిన కాంపెన్‌సేషన్ గనుక యిచ్చినట్లయితే, లేబర్ రిక్విజిషన్ వలన బాధలేదని నేను భావిస్తా. ఆ విధంగా సవరణ చేయవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఈ బిల్లు సిద్ధాంతం ప్రకారం చూస్తే చాలా బాగున్నది. దీనిని షుగర్ కోటెడ్ బిల్లు అని చెప్పవచ్చు. ఇంకా చెప్పాలంటే మేకవన్నె పులి అని కూడా చెప్పవచ్చు. పంటలకు పెస్ట్స్ వస్తే రైతులకు ఎన్ని మైళ్లు వెళ్ళినా స్ప్రేయర్సుగానీ, డస్టర్సుగానీ దొరకక నాశనమైపోతున్న విషయం ప్రభుత్వం గమనించలేదు. పంచాయతీలకిచ్చి చేయించే పద్ధతి మానుకున్నారు. క్రొత్తగా యీ బిల్లు తెచ్చి పెద్ద పెద్ద వారికి ఏదో కట్టబెట్టాలన్నట్లుగా చేసి, అన్నమడిగితే సున్నం యిచ్చేటట్లుగా చేయడం, యిదెక్కడి న్యాయం ? రైతులకు నిత్య కృత్యంలో వచ్చే నష్టాన్ని పోగొట్టడానికి బదులు, జనాన్ని బలవంతంగా సమీకరించి నిర్బంధంచేసి ఏదో పెద్ద మేలు చేస్తామనడం కంటె చిన్న చిన్న విషయాలలో వారికి తగు సౌకర్యాలు కలుగజేస్తే బాగుంటుంది. వీరు చెప్పేవన్నీ చూస్తే హెలికాప్టర్సు రావలసినదే, పైనుంచి చల్లవలసినదే, ఈ బిల్లు చిన్న రైతులకు ఉపయోగపడేది కాదు. ఈ బిల్లులో మొట్టమొదట క్లాజు చాలా దారుణంగా వున్నది. వందలు, వేలు ఎకరాలున్నవారికి ఉపయోగించుకోడానికేగానీ చిన్న రైతులకు యివేమీ వుండవు. బలవంతంగా చేయాలనే ఉద్దేశంతో వున్నది కాబట్టి క్లాజు 4 (1) కూడా మార్చి చేయవలసి వుంటుంది. కూలి రేట్సు యింత యివ్వాలనేది లేదు. దండోరా అన్నారు. ఇప్పుడు ఒక రూపాయి యిస్తే మునసబో, కరణమో దండోరా యిచ్చి

నట్లు వ్రాసే పరిస్థితి వున్నది. శిక్ష, జుల్మానా అనడం శోచనీయం, మన దేశంలో కూలికి కరువువచ్చి సంవత్సరంలో ఆరు మాసాలు 70, 80 పర్సెంటు మంది యితర ప్రాంతాలకు పోయి పనులు చూచుకునే పరిస్థితి వుంటే, యీ కాన్‌స్క్రిప్షన్ రైతులకు ఉపయోగపడదు. పాకిస్తానులో 18 సంవత్సరాలు పైబడినవారంతా రావాలన్నట్లుగా యీ బలవంతం రైతులకు ఏమిటి ? మంత్రిగారు సభ్యులు చెప్పిన ఆయా క్లాజులలో మార్పులు తెస్తే సంతోషంగా అంగీకరించడానికి అవకాశమున్నది కాబట్టి మంత్రిగారు అందుకు తయారు కావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశాలతో అభిప్రాయ భేధం లేదు. కాని దీని ఆచరణలో మాత్రం చాలా యిబ్బందులు వస్తాయని చెప్పవలసిన అవసరమున్నధి. బలవంతం, యీ కాన్‌స్క్రిప్షన్ అనేది తీసేస్తే బాగుంటుంది. పెస్టిసైడ్సుకు యింతవరకూ సబ్సిడీ యిచ్చేదానిని ప్రభుత్వం తీసేసింది. పంచాయతీ సమితులలో స్ప్రేయర్సు, డస్టర్సు ఎన్ని పడివున్నాయో, తగు రిపేర్సు లేక ఉపయోగం లేకుండా, చూస్తే తెలుస్తుంది. చిన్న స్ప్రేయర్సునుకూడ రిపేర్సు చేయించడానికి ప్రయత్నం చేయడంలేదు. స్పేర్ పార్టుసు దొరకడం లేదని చెబుతున్నారు. బుల్ డోజర్సు వంటివాటికి స్పేరు పార్టుసు దొరకలేదంటే అర్థం వుంటుంది కానీ యిదేమిటి ? రైతులకు టైమ్లీ హెల్ప్ దొరకడంలేదు. రోడం వచ్చిన తరువాత మందు చల్లాలనే ప్రయత్నమేగానీ ప్రివెంటీవ్ యాక్షన్ ఏమీ తీసుకోవడం లేదు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా వరంగల్లు జిల్లాలో గాల్‌ఫ్లై, స్టెంబోరర్ ఎటాక్ వస్తే ప్రభుత్వం ఏ మాత్రం కూడా చేయి కదిలించలేదని చెబుతున్నాను. కొన్ని జిల్లాలలో సహాయ కార్యక్రమాలు చేశారు. వరంగల్లు విషయంలో కూడా కలెక్టరు వ్రాశారు. కొంత సబ్సిడీ యిచ్చి లార్జ్ స్కేలులో స్ప్రే చేయించాలనే ప్రయత్నం మాత్రం చేయలేదు. స్ప్రేయర్సు ఏ విధంగా బాగు చేయించాలి, సబ్సిడీ యిచ్చి, ప్రివెంటీవ్ మెజర్సు ఏ విధంగా తీసుకోవాలి అనేది ఆలోచించాలి. కేవలం పెస్టుసుకేనా లోకస్ కోసం కూడా చేశారా అనేది వున్నది. లోకస్ అనేది రాజస్థాన్ ప్రాంతములో ఎక్కువగా వస్తుంది కానీ యిక్కడ ఒకటి, రెండు సార్లు తప్ప ఎక్కువగా లోకస్ ఎటాక్ రాలేదు. స్టెం బోరర్, గాల్‌ఫ్లై వచ్చినప్పుడు, కొన్నిచోట్ల రిసెర్చి స్టేషన్సు పెట్టారు. వరంగల్లు జిల్లాలో గాల్‌ఫ్లై రిసెర్చి స్టేషను పెట్టి మళ్ళా ఎత్తేశారు. ఈ రిసెర్చి స్టేషనులు ఎక్కడెక్కడ పెట్టాలో, అక్కడ హెచ్చుగా యీ పెస్టుసు వస్తున్నాయోకూడా పరిశీలన చేసినట్లు కనబడటంలేదు. రీసెర్చి స్టేషన్సు పెట్టి, ప్రివెంటీవ్ మెజర్సు తీసుకొని, సబ్సిడైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. క్రాప్ ఇన్సూరెన్సుకూ దీనికి లింకప్ కూడా చేయవచ్చు. క్రానిక్ డ్రౌట్ ఏరియాస్, రాయలసీమ వంటివి వున్నప్పుడు ప్రభుత్వం పైన హెచ్చు భారం వుంటుంది కానీ

ప్రభుత్వం క్రాప్ ఇనస్సూరెన్సు స్కీము అమలులోకి తేలేదు. దీనికి కేంద్ర ప్రభుత్వ సహాయం సక్రమంగా లేదని నెట్టేయడం జరుగుతున్నది. క్రాప్ ఇన్సూరెన్సు, కాటిల్ ఇన్సూరెన్సు కూడా ఆ విధంగానే జరుగుతోంది. వీటి విషయంలో కొన్ని సెలక్టు ఏరియాస్ తీసుకొని ఎక్స్‌పెరిమెంటు అయినా చేయవచ్చు. గోదావరి డెల్టా ఏరియాస్‌లో డ్రెయినేజి సర్చార్జి వంటివేవో వేస్తున్నారు. క్రాప్ ఇన్సూరెన్సుకు కూడా కొంత నామినల్‌గా కలెక్టుచేసి యీ కార్యక్రమం చేయవచ్చు. లాండు రెవిన్యూ ఎబాలిష్ చేయమన్నారు, అది ఎబాలిష్ చేసి క్రాప్ ఇన్సూరెన్సుకు నామ మాత్రంగా పన్ను వసూలు చేసినా అంత భారం కాదు. స్మాల్ హోల్డింగ్స్ పైన హెచ్చుగా చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇప్పుడు చేసేది అంతగా కనిపించడం లేదు. స్మాల్ హోల్డింగ్సు పైన ఎగ్జంప్షన్ యిచ్చామని చెప్పవచ్చు కానీ చిన్న రైతులకు ఆ రిలీఫ్ రావడం లేదు. అసలు రికార్డ్సులో స్మాల్ హోల్డింగ్స్ రిఫ్లెక్టు కావడం లేదు. ఆంధ్ర ప్రాంతంలో రికార్డ్సు ఆఫ్ రైట్సు లేవు. రికార్డ్సు ఆఫ్ రైట్స్ లేకుండా యీ వ్యవహారం ఎట్లా జరుగుతుందో ఆలోచించవలసి వుంటుంది. ఇప్పుడు ముఖ్యంగా కాన్‌స్క్రిప్షన్ తీసేసి ప్రివెంటీవ్ మెజర్సు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. లోకస్ వస్తే తరిమేయడానికి ఏదైనా స్ప్రే చేయవచ్చు. కాని రోగం ఎక్కడ వస్తుందో ఊహించవలసి వుంటుంది. ప్రివెన్షనుకు ప్రాధాన్యత నివ్వాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :— అధ్యక్షా, మౌలికంగా ఈ బిల్లు లోని అభిప్రాయాన్ని నేను బలపరుస్తున్నాను. ఐతే ఈ బిల్లును గురించి మాట్లాడే టప్పుడు దీనితో ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా చాలా సన్నిహితంగా సంబం ధం ఉండేటటువంటి అనేక విషయాలను మనస్సులో పెట్టుకోడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఒకటి ఇప్పుడే ప్రతిపక్ష నాయకులైన శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గారు మనవి చేసారు. మన వ్యవసాయం గాలిలో దీపం మాదిరి ఉంది, 340 లక్షల ఎకరాలు రాష్ట్రంలో ఉంటే నూటికి 25 వంతులు, అంటే నాలుగవ వంతు—రూపా యికి పావలా వంతు—మాత్రమే నీటి సదుపాయం ఉండే వ్యవసాయం క్రిందకు తేగలిగాము. తక్కిన 3/4 భాగం గాలిలో దీపం మాదిరిగాను చెట్టుమీదనుంచి పడిన వాని గాయాల మాదిరిగాను ఈ వ్యవసాయం ఉంటున్నది. మన వ్యవసాయం ఎప్పుడో ఏ దుర్ముహూర్తానో ఒక మహానుభావుడు It is a gamble with the monsoon అని అన్నాడు. అదే స్థితిలో ఈ నాటికి వ్యవసాయం ఉంది. దీనిని తొలగించలేని పరి స్థితి ఉన్నంతవరకు రైతు సంక్షేమం, పల్లెటూరి సంక్షేమం కాంక్షించే వారికి నిరుత్సా హంగా ఉంటుందనే మాట మరచిపోలేం. వ్యవసాయ శాఖామాత్యులు కొంచెం శాస్త్రీయ దృక్పథంతో ఈ సమస్యలను ఆలోచించడం ప్రారంభించారేమో అనుకుని సంతోష

పడుతున్నాను, వ్యవసాయ పంటలకు రైతులకు ఇబ్బంది లేకుండా ఉండడానికి ఒక భీమా పథకం రూపొందించే ఆలోచన చేస్తే చాలా మంచిది. ఆ ఆలోచనలోనికి ఎంత తొందరగా వెడితే దేశానికి అంత మంచిది. చీడలను నివారించడానికి అవసరమైనప్పుడు అసాధారణమైన పరిస్థితులలో ప్రతివానిని మన ఇష్టాన్ని అనుసరించి ఆదేశించే అధికారం చేజిక్కించుకోడానికి ఈ బిల్లు సభ వారి ఎదుట పెట్టారు. నేను ఒకందుకు విచారిస్తున్నాను. కాకాని వెంకటరత్నంగారు భారత దేశంలో పుట్టారు. పల్లెటూరిలో పుట్టారు. పల్లెటూరి సంస్కృతి వారికి తెలుసును. ఇంగ్లండులోను ఇతర దేశాలలోను సాహిత్యంలో ఒక మాట ఉంది. Paying guests are invited అని. పేయింగ్ ఏమిటో, గెస్ట్స్ ఏమిటో మనకు తెలియదు. భారత దేశం సంస్కృతి తెలిసిన వారికి ఆతిధ్యం ఏమిటో, అభ్యాగతి ఏమిటో తెలుసు. ఎవరైనా ఇంటికి వస్తే మంచినీళ్ళు కావాలా, మజ్జిగ కావాలా అని అడగడమే తప్ప యుటిలిటేరియన్ యాస్పెక్ట్‌తో బ్రతికే తత్వం భారత దేశ సంస్కృతిలోలేదు. పల్లెటూరులో అగ్ని ప్రమాదం వస్తే వారు, వీరనే సంబంధం లేకుండా, ఇరుగు పొరుగే కాకుండా ఆ ఊరు, ఈ ఊరని కాక అందరూ అగ్ని చల్లార్చాలనే ప్రయత్నంలో అందరూ వెడతారు తప్ప ఎక్కడా టాంటాం చేయనక్కరలేదు. ఉద్యోగరీత్యా అధికారాన్ని చలాయించవలసిన పనిలేదు. ఈ వేళ పెద్ద కాలువకు కట్టలు తెగి గండి పడింది అంటే ఆబాలగోపాలం వెంటనే వెళ్ళి ఇసుక బస్తాలు కావాలా, చెట్లు నరకాలా, గండి ఎట్లా పూడ్చాలి అని ప్రయత్నం చేస్తారు తప్ప ఆ ప్రయత్నానికి వారిని ప్రోత్సహించడానికి ముందుకు నడిపించడానికి ఎవరైనా పవరు తీసుకుంటున్నారా అని అడుగుతున్నాను. ఈ సంస్కృతి మనకు ఉన్నప్పుడు, ఇటువంటి సాంప్రదాయం ఉన్నప్పుడు, మంత్రిగారికి ఈభయము ఎందుకు? ఇంగ్లండులో కారు ఆగిపోతే చెంబుడు నీళ్ళుపోస్తే దానికి ఛార్జిచేస్తారు. ఈ విషయం రవీంద్రనాధ్ టాగూరుగారు చెప్పారు. వారు కమర్షియల్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఉంటారు. మన దేశం అటువంటిదికాదు. మన సంస్కృతిలో ఇటువంటి దౌర్భాగ్యం ఇంకా రాలేదు. మిడతల దండు వస్తోంది, మీరందరూ రండి. మగవారిని పిలవండి అన్నారు. ఆడకూతురైనా ధైర్యం ఉంటే ఎందుకు రాకూడదు? రాజ్యాంగంలో ఏ విధమైన విచక్షణ చూపమని చెబుతున్నాం కదా.

శ్రీ సి. వి. కె. రావు:— మన సంస్కృతి గురించి మాట్లాడుతున్నారా, పెస్ట్స్ గురించి మాట్లాడుతున్నారా?

శ్రీ టి. వి. రాఘవులు :— పెస్ట్స్ గురించే.

శ్రీ సి. వి. కె. రావు :— పెస్ట్స్, సంస్కృతి కలుపుతున్నారన్న మాట.

శ్రీ టి. వి. రాఘవులు :— ఔను, ఇటువంటి చీడలు నివారించాలన్నప్పుడు ప్రజానీకం సహకారం అధికార పూర్వకంగా ఏదైనా ఎనేబ్లింగ్ యాక్ట్ ఉంటే తప్ప

కాదనే భయంతో ఈ బిల్లును తెచ్చామంటే అది వేరే విషయం. కాని మన దేశంలో ఇటువంటి సాంప్రదాయం లేదని కాని సంస్కృతి లేదని కాని ప్రజానీకం నుంచి సహకారం రాదనే బెంగ కాకాని వెంకటరత్నంగారికి ఎందుకు వచ్చిందో అర్థం కాదు. మరొక విషయం. దురదృష్టాన అనేకం పుడుతున్నాయి. మనం త్రాగేనీరు, పీల్చేగాలి, మనం ఉండే పరిసర ప్రాంతాలు అనేక రకాలైన కారణాల చేత కలుషితం ఐపోతున్నాయి. జీవకోటిమీద ఉపద్రవం కలిగించే పరిస్థితులను అన్నింటిని ఇతర దేశాలు ఆలోచించడం ప్రారంభించాయి. మనకు తెలుసు. వ్యవసాయం ఆపద్ధర్మంగా అధికాహారోత్పత్తి చేయాలనే ఆదుర్దా కొద్ది రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడడంవల్ల మైక్రోబ్స్‌ను చంపివేయడం, లక్షలాది ఎకరాలు అమెరికాలో బీడు పడిపోయాయనే సంగతి రికార్డు మూలంగా తెలుసు. ఒకవైపు క్రిమి కీటకాలను చంపాలనే కృషి జరుగుతూనే ఉంది. పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడి ఉత్పత్తి ఎక్కువచేయాలనే ప్రోద్బలం ఒక ప్రక్క ఉంటూంటే రెండవ ప్రక్క ప్రకృతితో మనం చెలగాటం ఆడితే మన జీవమే ఉంటుందా లేదా అనే శాస్త్రం గురించికూడా భారతదేశంలో కాకపోయినా ఇతర దేశాలలో ఆలోచనలు జరుగుతున్నాయి. మిడతల దండు గురించి ఐనా మరొక దానన్ని గురించి ఐనా శాస్త్రీయపద్ధతిలో పొండి. ఇప్పటివరకు వరదలువస్తే దైవికమైన కారణాలతో వచ్చింది, ఏమిచేయగలము అని చేతులు ముడుచుకుని చెబుతుండే వారం. ఇప్పుడుకాదు. అవన్నీ చేయగలమనే ధైర్యంతో శాస్త్ర విజ్ఞానం పట్టుకుని సడిపించుకో పలసించేతప్ప గడ్డిపోచలు వందవేసే పద్ధతి వ్యవసాయానికి తోడ్పడదు. ప్రజల సహకారం రాదనే బెంగ మాత్రం అక్కరలేదు. మీకు ఏమైనా భయం ఉంటే, న్యాయరీత్యా ఇబ్బంది ఉందని ఎవరైనా బెంగ పడేట్లు చెబితే ఈ ఎనేబ్లింగ్ యాక్ట్ పాస్‌చేసుకోవచ్చును. ఇది లేనందువల్ల ప్రమాదంలేదు. ఉన్నందువల్ల లాభం అధికంగాలేదు. ఐనప్పటికి చిన్న అమాయకంగా చేసే పనిగా భావిస్తున్నాను. దీనికి అభ్యంతరం పెట్టవలసిన పనిలేదని మనవిచేస్తూ ఈ విధమైన సపోర్టు ఇస్తున్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. ఎస్. మూర్తి :— అధ్యక్షా, రాఘవులుగారి సుదీర్ఘమైన గంభీర ఉపన్యాసం తరువాత నేను మాట్లాడేది కొంచెం వేలవంగా ఉన్నప్పటికి ఈప్రభుత్వం చెబుతున్న సోషలిజం ప్రిన్సిపల్స్‌కు ఈ లేబరు కాన్‌స్క్రిప్షన్ అనేది వ్యతిరేకంగా ఉందని చెబుతున్నాను, ఈ బిల్లులో వెహికల్సు రిక్విజిషను చేసినప్పుడు వాటికి డబ్బు ఇచ్చి తీసుకోవాలని అన్నారు. వెహికల్సుకు ఇచ్చినంత మర్యాదకూడా లేబరుకు ఇవ్వకుండా వారిని కాన్‌స్క్రిప్ట్ చేయాలని ఒప్పుకోకపోతే జైలులో పెట్టాలని అన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :— చెప్పాను కదా.

శ్రీ టి. ఎస్. మూర్తి :— బిల్లులోలేదు. కోర్టుకుపోతే చట్టంలో ఉన్నదే కాని ఈ రికార్డు అంతా రాదు, బిల్లులోని అక్షరాలనే చూస్తారు. రాజ్యాంగంలో అనేకం

చెప్పారు. ఐనా సుప్రీం కోర్టులో కొట్టివేస్తున్నారు. లేబరుకు ఏమి ఇస్తారు? మినిమం వేజ్ ఎంత ఏర్పాటు చేస్తారనేది ఆలోచించకుండా వెహికల్స్‌కు ఇస్తాము, వారికి ఇవ్వమంటే వెహికల్సు డబ్బున్నవారికే ఉంటాయి. దీనికి అక్కడ అందరూ కాకాని తెగులు అంటున్నారట. వేరే ఉద్దేశంతో నేను చెప్పడంలేదు. వారు పెద్దలు, పూజ్యులు. అట్లా అనడం పరిపాటి ఐపోయిందట. ఇటువంటి కాన్‌స్క్రిప్షన్ పెట్టి కాంపెన్సేషను పెట్టకపోతే—

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— కాకాని తెగులు అన్నారు. అది ఏ రకం తెగులో చెబుతారా ?

శ్రీ టి. ఎస్. మూర్తి :— వారు వ్యవసాయ మంత్రిగా ఐన తరువాత వచ్చాయట. ప్లేగు ఏ 15, 20 సంవత్సరాలకో వస్తుంది. ఆ విధంగా వచ్చిన సంవత్సరంలో ఎవరో హెల్తు మినిస్టరుగా ఉంటే ఫలానా ప్లేగు అంటే ఆయన ఏమి చేస్తారు పాపం. వారు వచ్చినప్పుడే రావడం, రెంటిని జోడించడం,

శ్రీమతి విమలాదేవి :యీ మూర్తిగారు కాకాని తెగులు అనడం బాగా లేదు.

శ్రీ టి. ఎస్. మూర్తి :— నేను అనడం లేదు. అక్కడ అంటున్నారట. నేను చాలా బాధపడుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— చాలా బాధతో చెబుతున్నారు ఆ మాట.

శ్రీ టి. యస్. మూర్తి :— కలరా ఫలానా సీజనులో వస్తుంది. టైఫాయిడ్ ఫలానా సీజనులో వస్తుంది అనేది తెలుసుకొని కావలసిన ముందు చర్యలు తీసుకొనవలసి వుంటుంది. పెస్ట్సు అండ్ డిసీజెస్ ప్రతి చిన్నదానికి బాధ లేదు కాని పెద్దగా వచ్చినపుడు ముందు జాగ్రత్తలు ఏమి తీసుకొంటున్నారు ? రామచంద్రారెడ్డి గారితో నేను ఏకీభవిస్తున్నాను. స్ప్రేయర్స్ పాడై పోయివుంటే బాగుచేసే పరిస్థితి లేదు. ఫెర్టిలైజర్స్ అమ్మేదానిలో చూపిన శ్రద్ధ దీనిలో చూపిస్తే ఇంతకంటే ఎక్కువ బాగుపడుతుంది. ఆఫీసులో కూర్చొని డైరీలు వ్రాసుకొంటారు. ఫీల్డ్ మీదకు వెళ్ళి చూసే పరిస్థితిని అలవాటు చేసుకోవాలి. ఈ మధ్య కొంత తగ్గి వుండవచ్చును. ఫెర్టిలైజర్స్ విషయములో వుండే శ్రద్ధ ఇంకొకదానిమీద లేదు. కనుక ఈ విషయములో శ్రద్ధచేసి వారి క్రింద వున్న ఆఫీసర్లను ప్రోత్సహించి పని చేసే విధంగా చేస్తే బాగుంటుంది. ఈ కాన్‌స్క్రిప్షన్ క్లాజు తీసివేస్తే బాగుంటుంది. అన్ ఎంప్లాయిమెంటు ఎక్కువగా ఉందని తెలుసు. పిలిచి ఉద్యోగము యిస్తే చాలు అనుకొంటున్నారు. మందికి ఏమీ లోటులేదు. అందువల్ల ఈ కాన్‌స్క్రిప్షన్ క్లాజును తీసివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా; లాండ్ నేషనలైజేషను జరిగినప్పుడే కంపల్సరీగా కూలీలను పిలిచి చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాని ఇప్పుడు లాండ్ ప్రైవేటు వ్యక్తుల చేతులలో వుంది. వారికి వదిలిపెడితేనే బాగుంటుంది.

కావలసిన పరపతి సౌకర్యాలను ప్రభుత్వము కలుగచేస్తున్నది. వారి ద్వారా చేస్తే బాగుంటుంది. అసిస్టెన్స్‌కి రాని పక్షములో జైలుశిక్ష, జరిమానా విధించబడుతుంద నేది లాండ్ నేషనలైజేషను జరిగినప్పుడే అది వస్తుంది. అటువంటి పరిస్థితి రాలేదు కనుక ప్రభుత్వము దీనిని వెంటనే విత్‌డ్రా చేసుకొనడమువల్ల ప్రభుత్వము యొక్క ప్రతిష్ట పెరుగుతుంది. యంత్ర యుగములో వున్నాము. పని కావాలని ఎంతో మంది అంటున్నారు. ఎన్నో స్కాలర్‌షిప్స్ తీసుకొని ట్రయినింగ్ అయిన వారికి ఉద్యోగాలు లేవు, నారు నాటుటకు జపానులో ఒక యంత్రము కని పెట్టారట. ఒక్క రోజులో 6 వేల ఎకరాలలో నాటవచ్చునట. బెజవాడ వెళ్లి చూడండి. నిల బడడానికి చోటు లేదు. కోతల జనము విపరీతముగా వున్నారు. ఏ కలెక్టరో, అగ్రి కల్చరల్ డిమాన్‌స్ట్రేటరో కూలీలు దొరకడము లేదు. ఈ పంటను వెంటనే కోయక పోతే ఈ పెస్టు ఎక్కువ అయిపోతుంది అంటే దీనిని దుర్వినియోగము చేసే పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ఈ బిల్లును విత్‌డ్రా చేసుకొనడమువల్ల ప్రభుత్వానికి ప్రతిష్ట పెరుగుతుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :— అధ్యక్షా, దీనికి యింత సిద్ధాంత రాద్ధాంతాలు అవ సరములేదు. దీనిని కొన్ని సవరణలతో జులైలో రీజినల్ కమిటీకి పంపించాము. కేంద్ర ప్రభుత్వము ఈ రెండు ముఖ్య సవరణలు వుండాలని కోరినందువల్ల దీనిని ఈ విధంగా తీసుకొని రావడం జరిగింది. 1-18 సం॥లు మించిన పురుషుల కాన్‌స్క్రి ప్షన్. ఏదైనా మిడదల దండు వంటివివస్తే ఆనాడు కావలసిన వెహికిల్స్‌ని రెక్విజి షన్ చేయడము. ఈ రెండు ముఖ్య సవరణలు దీనిలో వున్నవి. అవసరమైతే పరిహా రము యిస్తామని కూడ చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ బిల్లును సెంట్రల్ గవర్నమెంటువారు సజెస్ట్ చేశారా?

శ్రీ కె. వెంకటరత్నం ;— ఇది కూడా పెట్టాలని సజెస్ట్ చేశారు.

శ్రీ సి. వి. కె. రావు ;— ఒరిజినల్ బిల్లులో కాన్‌స్క్రిప్షన్ లేదన్నమాట.

శ్రీ కె. వెంకటర్నం :— 1962 లో తెలంగాణాకు కూడ వర్తింపచేసిన పెస్ట్స్ అండ్ డిసీజెస్ ఆక్టు వుంది. కేంద్ర ప్రభుత్వమువారు కొన్ని సవరణలు సూచించి వీటిని కూడ చేర్చాలని అడిగారు. అది మొన్న జులైలో అంగీకరించడం జరిగింది. ఇప్పుడు దీనిని రీజినల్ కమిటీకి పంపించాలి.

శ్రీ సి. వి. కె. రావు :— ఇతర స్టేట్సులో కాన్‌స్క్రిప్షన్ వున్నదా?

శ్రీ కె. వెకకటరత్నం :— కేంద్ర ప్రభుత్వము చేసిన బిల్లుకు రాష్ట్రాలు కూడ చేయవలసినదని కోరినమీదట ఈ రెండు సవరణలు దీనిలో పెట్టాము. కూలి వ్యవహా రము, పరిహారము విషయము రీజినల్ కమిటీలో సవరణలు యిచ్చి సరిచేస్తాము. తరు-

వాత మరల మన అసెంబ్లీకి వస్తుంది. ఏమైనా లోట్లు వుంటే ఈ సభకూడ చెప్పడానికి అవకాశము వుంటుంది.

శ్రీ కాజ రామనాధం . . . ఆ అమెండ్‌మెంటుతో కలిపి రీజినల్ కమిటీకి పంపితే బిల్లు పూర్తి అవుతుందికదా. మంత్రిగారు నోటితో చెప్పేది సవరణ మూవ్ చెస్తే సరిపోతుంది కదా. తరువాతనే రీజినల్ కమిటీ కన్సిడరేషన్‌కి పంపిస్తే బాగుంటుంది కదా.

శ్రీ కె. వెంకటరత్నం . . . రీజినల్ కమిటీ ముందు సరిచేసి మరల ఇక్కడ మన సభ ముందుకు తీసుకువస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అబ్సర్డ్‌గా వున్న క్లాజును అక్కడ కరెక్టు చేసుకొనే దానికి బదులు అక్కడకు పంపకుండానే యిక్కడ సవరించుకొని పంపితే బాగుంటుంది కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇది ఫస్టు రీడింగు కనుక సవరణలు రావు. రీజినల్ కమిటీకి పోయిన తరువాత మీ అభిప్రాయము ప్రకారము సవరణలు మూవ్ చేయవచ్చును. అట్లా కాదు, అక్కడ కాకుండా అసెంబ్లీలోనే సవరణలు యివ్వాలని మీరు చెప్పవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— బిల్లు లోపభూయిష్టముగా వుందని అనుకొంటూ రీజినల్ కమిటీకి పంపించేదానికంటే ఇక్కడే సరిదిద్ది వారికి పంపిస్తే బాగుంటుంధి కదా.

శ్రీ కాకాని వెంకటరత్నం :— గౌరవ సభ్యులు కొన్ని అభ్యంతరాలు చెప్పారు. ఎవరిని బలవంతంగా తీసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశము కాదు. కొంత మంది డిసీస్ వచ్చిన తరువాత చల్లవలసి వుంటే అల్లడం లేరు. కొంత మంది ఆపు చేస్తున్నారు. చెప్పిన చల్లడం లేదు. దీనివల్ల మిగతా పైరులకు నష్టము వస్తుంది. ఒక చోట చల్లి యింకొక చోట చల్లకపోతే, ఈగలలాగ వెళ్లి చల్లినటువంటి పైరులపై వ్రాలుతున్నాయి. ఆ చేనుకు చల్లాలనుకున్నప్పుడు ఎమర్‌జెన్సీగా పిలిపించె అధికారం తీసుకొనడం జరిగింది. రైతు దగ్గిఱ, చల్లిన తరువాత వసూలు చేసి పని చేసినవాడికి పరిహారం యివ్వవచ్చు, ఇవ్వకుండా చేయుంచే విధానం కాదు, తరువాత తప్పని సరిగా మీ ముందుకు వస్తుంది. రీజనల్ కమిటీకి పోతుంది. దీనిలో ఏమి అభ్యంతరం లేదు. ఒకరు చల్లి, యింకొకరు చల్లకపోతే యీ పురుగులు యిటునుండి వెళ్ళి అటు వ్రాలుతాయి. ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు నలుగు రైదుగురిని పిలిచి వారితో చేయించడం జరుగుతుంది. అసలు రైతే చేస్తాడు. రైతు చెయనప్పుడు యీ అధికారం చేతుల్లో ఉండడం అవసరం. ఏదో నిరంకుశంగా చేస్తారనే సమస్యలెదు. సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయలను దృష్టిలో పెట్టుకునే, రీజనల్ కమిటీకి వెళ్ళిన తరువాత సవరణలతో మీ ముందు పెడుతాము. అప్పుడు ఆలోచించవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— డిఫెక్టివ్ బిల్లును మేము యాక్సెప్టు చేసి తరువాత కరెక్టు చేయించడానికి అని గవర్నమెంటును అడుగాలా. బేసిక్ పాయింట్ ఏమంటే కాన్‌స్క్రిప్షన్ వితౌట్ మనీ అనే బిల్లు ఏదైతే హౌస్ ముందు వుందో దానికి మేము ఓటు చేయాలంటున్నారు. ఫస్టు రీడింగులో. సెకండు రీడింగులో ఏమో ఆడుగబోయేది ఏమంటే, రీజనల్ కమిటీకి పంపిస్తామన్నారు. మేము, డబ్బు యివ్వకుండా వసూలుచేసే పద్ధతికి ఎట్లా ఒప్పుకునేది.

శ్రీ కాకాని వెంకటరత్నం :— మీరు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టు కొని రీజినల్ కమిటీ ముందు పెట్టిన తరువాత మీ ముందుకు వస్తూంది.

Sri Vavilala Gopalakrishnaiah:— It is a very serious Bill.

శ్రీ కాకాని వెంకటరత్నం :— ఎవరికి నష్టము కలుగకుండా యీ తెగుళ్ళ నివారణకు చేసినటువంటి వ్యవహారం తప్ప మరేమిలేదు. దీనిని రీజినల్ కమిటీకి పంపించడానికి అంగీకరించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1970 be read a first time".

The Motion was adopted.

Sri Vavilala Gopalakrishnaiah pressed for division and the House then divided.

(At this stage when the Agriculture Minister went to the Deputy Speaker for clarification all the Members from the Opposition Benches demanded voting)

Sri G. Raja Ram :—When once the division has been called, there cannot be any amendment or anything. Voting must be taken.

Sri Kakani Venkataratnam :—(Interruption)
(Cries of No, No)

Sri G. Venkata Keddy :—Point of order.

Mr. Deputy Speaker :—Now at the time of division, there cannot be any point of order. After all, motion has been moved. Division has been called. I am helpless for that.

Those who are for the Bill. say 'Aye' and those who are not for the Bill say 'No'.

Noes have it, Noes have it, the Motion is lost. The House then adjourned till Half Past-Eight of the clock on Monday the 30th November, 1970.